WWW.nindam.co.in
Andhrapradesh
తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, జనవరి 12, 2024 | సంపుటి - 20 | సంచిక 124 | వెల - 6 | పేజీలు - 12

16 నుంచి ప్రతిష్టాపన కార్యక్రమాలు

12వ తేదీ నుంచి అతిథులకు కానుకలు

అయోధ్యను దర్శించుకునేలా చర్యలు

ప్రత్యేక రైళ్లను నడపనున్న రైల్వేశాఖ

అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయి. 22వ తేదీన ప్రధాని మోదీ ప్రాణప్రతిష్ట చేస్తారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన భక్తులు రైలు మార్గంలో అయోధ్యకు చేరేందుకు వీలుగా రైల్వే సర్వీసులను భారీగా పెంచాలని భారతీయ రైల్వే నిర్ణయించింది.

నినాదం, అయోధ్య :

అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయి. 11 వేల మంది అతిథులకు రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ స్వయంగా ఆహ్వానించింది.రామ మందిరాన్ని నిర్మించిన కూలీలు కుటుంబ సభ్యులతో హాజరవుతారని ట్రస్ట్ ప్రకటనలో తెలిపింది. అతిథులకు 12వ తేదీ శుక్రవారం నుంచి సనాతన్ సేవా న్యాస్ కాను కలను అందజేయనుంది. రెండు బాక్సుల్లో గిఫ్ట్ ఉంటాయి. ఒకదానిలో ప్రసాదం, బేసన్ లడ్డు, తులసీ ఆకులు ఉంటాయి. మరో బాక్స్‌లో రామాలయ నిర్మాణ సమయంలో తీసిన మట్టి, సరయు నదీ నీరు, మెమోంటో ఉంచారు. ఇత్తడి ప్లేట్, వెండి నాణెం కూడా ఉన్నాయి. రెండు గిఫ్ట్ బాక్సులను ఒక బ్యాగులో ఉంచారు. శ్రీరాముడిని దర్శించుకున్న తర్వాత అతిథులకు కానుకలను అందజేస్తారు. అయోధ్యకు భారీగా భక్తుల రావడంతో ఆధ్మాత్మిక శోభ సంతరించుకుంది.అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవానికి శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.జనవరి 14న మకర సంక్రాంతి తర్వాత రామ్ లల్లా ప్రతిష్ఠాపన పక్రియను ప్రారంభించి, 10 రోజుల పాటు 'ప్రాణ ప్రతిష్ఠ' కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆలయ ట్రస్టు నిర్ణయించింది. మిగతా 2లో

మా కుటుంబంలో దశాబ్దాలుగా విభేదాలు

ఇంతకాలం నేను సర్దుకుంటూ వచ్చా

విజయవాడలో ఎవరిని నిలబెట్టినా గెలుస్తారు

కేశినేని చిన్ని సంచలన వ్యాఖ్యలు

టీడీపీకి రాజీనామా చేసిన ఎంపీ కేశినేని నాని వైసీపీలో చేతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆ పార్టీ తనకు సీటు ఇస్తే విజయవాడ ఎంపీగా గెలచితీరుతానని అంటున్నారని, అలాగే టీడీపీ తరఫున కేశినేని చిన్నికి సీటు వస్తే అన్నాదమ్ములు ఇద్దరూ పోటీ పడతారా అన్న ప్రశ్నకు సమాధానంగా చిన్ని మాట్లాడారు.

నినాదం, విజయవాడ :

తెలుగుదేశం తరఫున చంద్రబాబు నాయుడు ఒక కార్యకర్తను నిలబెట్టినా లక్షన్నర ఓట్ల మెజారిటీతో గెలుస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేశినేని నాని, జగన్.. ఎవరన్నా కానీ.. ఇక్కడ ఏడు నియోజకవర్గాలను టీడీపీ కైవశం చేసుకుంటుందన్నారు. కేశినేని నాని అహంకారంతో గొడవపడి అందరినీ దూరం చేసుకున్నారని చిన్ని అన్నారు. తాను మాత్రం పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని చెప్పారు. తన సోదరుడు చాలాసార్లు విమర్శలు చేశారని, అయినా తాను ఎప్పుడూ విమర్శించలేదని అన్నారు. తన భార్యపై ఒక స్టిక్కర్ చేసి పెట్టారని, ఒక ఎంపీగా ఆయన చేయవచ్చా? అని ప్రశ్నించారు. చాలా సార్లు మీడియాతో రకరకాలుగా తనపై, తన కుటుంబంపై అవమానం చేస్తూ మాట్లాడారని.. అయినా తాను ఏ రోజూ మాట్లాడలేదని కేశినేని చిన్ని పేర్కొన్నారు. ఎంపీ కేశినేని నాని ఎన్ని అంటున్నా 1999 నుంచి తానే సర్దుకుపోతూ వచ్చానని ఆయన సోదరుడు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. తమ కుటుంబంలో అప్పటి నుంచి కలహాలు ఉన్నాయని.. వాటితో తెదేపాకు, అధినేత చంద్రబాబుకు సంబంధ ేమేంటని ప్రశ్నించారు. 2లో..

రాష్ట్ర విభజనకు ప్రధాన కారకుడు చంద్రబాబే

2008లోనే తెలంగాణకు అనుకూలంగా లేఖ

హోదా వద్దు ప్యాకేజీ ముద్దు అన్న వ్యక్తి

ఆర్థిక పరిస్థితి అప్పటికన్నా ఇప్పుడే మెరుగు

మండిపడ్డ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

2లో..

14నుంచి రాహుల్ న్యాయ్‌యాత్ర

మణిపూర్‌లో మొదలు..ముంబైలో ముగింపు

నినాదం, న్యూఢిల్లీ :

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర జనవరి 14న మణిపూర్ నుంచి ప్రారంభం కానుందని ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి శమా అహ్మద్ పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఈ మేరకు తెలిపారు. మణిపూర్‌లో ప్రారంభమయ్యే ఈ యాత్ర దేశంలోని 15 రాష్ట్రాల గుండా కొనసాగి ముంబయిలో ముగుస్తుందన్నారు. ఈ క్రమంలో యాత్రలో భాగంగా 110 జిల్లాలు, 100 లోక్‌సభ స్థానాలు, 337 అసెంబ్లీ స్థానాలను కవర్ చేయనున్నట్లు చెప్పారు. 2లో..

సంక్రాంతికిసై అంటున్న జాతి పుంజులు

గ్రామాల్లో అప్పుడే పందాల హడావిడి

పలు గ్రామాల్లో బరులతో పాటు, పుంజులు రెడీ

నినాదం, విజయవాడ :

సంక్రాంతి పండగ సమీపించడంతో జిల్లాలో పలువురు పందెంరాయుళ్లు పుంజులను పోటీలకు సిద్ధం చేసి సై అంటున్నారు. గడచిన ఆరు నెలలుగా ఫాంహౌస్‌ల్లో పెంచుతున్న పుంజులకు గడచిన కొన్ని రోజులుగా శిక్షణ ఇచ్చి ఇప్పుడు వీటిని లక్షలకు విక్రయిస్తూ భారీగా అర్జిస్తున్నారు.

టీచర్లకే ఎన్నికల నిర్వహణ బాధ్యత

కలక్టర్లను ఆదేశించిన కేంద్ర ఎన్నికల సంఘం

అధికార వైసిపికి మింగుడుపడని వ్యవహారం

అమరావతి :

సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లలో వైసీపీకి కేంద్ర ఎన్నికల కమిషన్ భారీ షాక్ ఇచ్చింది. నిన్నటి వరకు టీచర్లను ఎన్నికల విధులకు దూరంగా పెట్టాలని ఏపీ ప్రభుత్వం భావించింది. సచివాలయ సిబ్బందితోనే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. టీచర్లు బోధనేతర పనులను అప్పగించకూడదని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఓటర్ల జాబితాలో 2లో..

'జగనన్న తోడు' పథకం దేశానికే ఆదర్శం

ఏటా రూ.10 వేల రుణం సున్నా వడ్డీకే అందచేత

దేశానికి దిక్సూచిగా నిలిచిందన్న సీఎం జగన్

నినాదం, అమరావతి :

'జగనన్న తోడు' పథకం దేశానికే ఆదర్శమని.. నిరుపేద చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సంప్రదాయ చేతి వృత్తుల వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తుందని సీఎం జగన్ చెప్పారు. ఒక్కొక్కరికి ఏటా రూ.10 వేల రుణం సున్నా వడ్డీకే అందిస్తున్నామని, రుణాలను సకాలంలో చెల్లించిన వారికి ఏడాదికి మరో రూ.1,000 చొప్పున జోడిస్తూ రూ.13,000 వరకు వడ్డీలేని రుణం అందిస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో జీవిస్తూ, మరో ఒకరిద్దరికి సైతం ఉపాధి కల్పిస్తున్న చిరు వ్యాపారులు అధిక వడ్డీల బారిన పడకుండా అండగా నిలుస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు 16,73,580 చిరువ్యాపారులకు వడ్డీ చెల్లించామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 87.13 శాతం అక్కచెల్లెమ్మలు లబ్ది పొందారని, ఇది మహిళా సాధికారతలో మరో విప్లవమని పేర్కొన్నారు. 'దేశానికే ఈ కార్యక్రమం దిక్సూచిగా నిలిచింది. దేశం మొత్తం మీద పీఎం స్వనిధి పథకం కింద 58.63 లక్షల మందికి రుణాలు ఇస్తే..రాష్ట్రంలోనే 16.74 లక్షల మంది ఉన్నారు. కేంద్రం రూ.10,220 కోట్లు మిగతా 2లో

షర్మిల తెలంగాణ వాసి.. ఎపిలో పదవి ఎలా కట్టబెడతారు

కాంగ్రెస్ అధిష్ఠానానికి హర్షకుమార్ ప్రశ్న

నినాదం, రాజమండ్రి :

ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ పదవీని ఇటీవల పార్టీలో చేరిన వైఎస్ షర్మిలకు ఇచ్చే అవకాశం ఉండడంతో అప్పులే పెదవి విరుపులు మొద లయ్యాయి. పార్టీలో చేరే సమయంలో హైకమాండ్ పెద్దలు మాట ఇచ్చారని ప్రచారం జరిగింది. అయితే షర్మిలకు పార్టీ అధ్యక్ష పదవీ ఇవ్వొద్దని కొందరు నేతలు అంటున్నారు. ఏపీ కాంగ్రెస్‌లో రెబల్, మాజీ ఎంపీ హర్షకుమార్ ఈ నిర్ణయాన్ని బహిరం గంగా వ్యతిరేకించారు. మిగతా 2లో

ఎపిలో ఫలించని బిజెపి ఎత్తులు

పార్టీని నమ్ముకున్నా లాభం లేదన్న రీతిలో నేతలు

నినాదం, అమరావతి :

ఎన్నికలకు మరెంతో కాలం లేకపోవడంతో ఎపిలో ఎలాగైనా పట్టు సాధించాలన్న యోచనలో బిజెపి ఉంది. ఇటీవల బిజెపి తన ప్రచారం ముమ్మరం చేయడంతో పాటు, ఎక్కువ సీట్లు సాధించడం లక్ష్యంగా రాజకీయ ఎత్తులు వేస్తోది. అయితే ఇదంతా ఒక ఎత్తయితే బిజెపికి చెందిన నేతలే మెల్లగా జారుకుంటున్న తీరు పార్టీని కలవరానికి గురి చేస్తోంది. పార్టీని నమ్ముకున్నా పెద్దగా లాభపడ్డదేమీ లేదన్న భావనలో పలువురు నేతలు ఉన్నారు. ఇప్పటికే బీజేపీలో ముఖ్యమైన నాయకులు కమలం పార్టీ నుంచి తప్పుకోవాలని చూస్తున్నట్లుగా సమాచారం. ఐదేళ్లు పార్టీలో ఉన్నా పెద్దగా లాభం లేదన్న భావనలో ఉన్నారు. దీంతో ఎపిలో ఎన్నికల్లో పాగా వేద్దామనుకుంటున్న మిగతా 6లో

నినాదం
నిఖార్సైన జర్నలిజం

మా కుటుంబంలో దశాబ్దాలుగా విభేదాలు

బుధవారం సీఎం జగన్‌ను కలిసిన అనంతరం కేశినేని నాని విమర్శలు చేసిన నేపథ్యంలో చిన్ని స్పందించారు. మా కుటుంబంలో దశాబ్దాలుగా సమస్యలు ఉన్నాయి. ఎంపీ టికెట్ ఇచ్చి రెండుసార్లు ఆదరించిన నందమూరి, నారా కుటుంబాలను విమర్శించే స్థాయి కేశినేని నానికి లేదు. అమరావతిని సర్వనాశనం చేసిన జగన్ చెంతకు ఆయన చేరడాన్ని విజయవాడ ప్రజలు హర్షించరు. చంద్రబాబు పెట్టిన రాజకీయ భిక్షను మరచి మాట్లాడటం తగదు. స్టిక్కర్ గురించి నా భార్యపై మీరు దొంగ కేసు పెట్టారు. కుటుంబం, పార్టీ విషయాలు కలపకూడదని ఏరోజూ నేను మాట్లాడలేదు. 'యువగళం' పాదయాత్రలో నారా లోకేశ్ వెంట లక్షలాది మంది ప్రజలు, కార్యకర్తలు నడిచారు. విజయవాడకు హెచ్‌సీఎల్ సహా ఎన్నో సంస్థలు వచ్చాయంటే దానికి ఆయనే కారణం. ఎంతోమంది మహామహులు వీడినా తెదేపాకు ఏమీ కాలేదు. వచ్చేవాళ్లు వస్తుంటారు.. పోయేవాళ్లు పోతుంటారని కేశినేని చిన్ని వ్యాఖ్యానించారు.

16 నుంచి ప్రతిష్టాపన కార్యక్రమాలు

ఈ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ప్రధాని మోదీతో పాటు నాలుగు వేల మంది సాధువులు, 2,500 మంది ప్రముఖులు హాజరుకానున్నారు. జనవరి 22న పవిత్ర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరుగనుంది. 23 నుంచి సాధారణ ప్రజలకు శ్రీరాముడి దర్శన భాగ్యం కల్పించనున్నారు. దేశ విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు అయోధ్య పట్టణానికి పోటెత్తనున్నారు. యూపీ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలకూ సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన భక్తులు రైలు మార్గంలో అయోధ్యకు చేరేందుకు వీలుగా రైల్వే సర్వీసులను భారీగా పెంచాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. రామ మందిరం తెరుచున్న తరవాత 100 రోజుల పాటు దేశంలోని పలు చోట్ల నుంచి 1000 రైళ్లు ప్రత్యేకంగా నడపనున్నట్టు వెల్లడించింది. జనవరి 19వ తేదీ నుంచి ఆ ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి మూడు రోజుల ముందు నుంచే ఈ రైళ్లను అందుబాటులోకి తీసుకురావడం వల్ల భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అయోధ్యకు చేరుకునే అవకాశముంటుందని అధికారులు భావిస్తున్నారు.మరోవైపు, భక్తుల రద్దీ దృష్టిలో పెట్టుకుని అయోధ్యలోని రైల్వే స్టేషన్‌లో ఆధునికీకరణ పనులు చేపడుతున్నారు. రోజుకు 50 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేలా సదుపాయాలను అందుబాటులోకి తెస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 15 నాటికి అయోధ్య స్టేషన్ పనులు పూర్తి కానున్నాయి. జనవరి 23వ తేదీ నుంచి రామ మందిరాన్ని భక్తులు దర్శించుకోవచ్చు. తెలుగు రాష్ట్రాలప్రజలు సైతం అయోధ్య రాముడిని దర్శించుకునేలా రైలు సౌకర్యం ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా రెండు రైళ్లు అయోధ్యకు చేరుకుంటాయి. యశ్వంతపుర నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే రైలు (15024) కాచిగూడ మీదుగా అయోధ్యకు వెళ్తుంది. ప్రతి శుక్రవారం ఉదయం 10.50 నిమిషాలకు గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ (15024) కాచిగూడలో బయల్దేరుతుంది. అలాగే తెలుగు రాష్ట్రాల్లో ధర్మవరం, అనంతపురం, కర్నూలు సిటీ, మహబూబ్ నగర్, కాచికూడా, భాజీపేట, సిర్పూర్ కాగజ్ నగర్ స్టేషన్లలో ఆగుంది. 1690 కిలోమీటర్లు ప్రయాణించి శనివారం సాయంత్రం 4.30కు అయోధ్య చేరుకుంటుంది. అలాగే తమిళనాడు లోని రామేశ్వరం నుంచి విజయవాడ మీదుగా శ్రద్ధ సేతు ఎక్స్‌ప్రెస్ (22613) అయోధ్యకు వెళ్తుంది. ఈ రైలు విజయవాడలో ప్రతి సోమవారం రాత్రి 8.10 గంటలకు బయల్దేరి 1813 కిలోమీటర్లు ప్రయాణించి బుధవారం తెల్లవారుజామున 4.00 అయోధ్య జంక్షన్‌కు చేరుకుంటుంది. గూడూరు, విజయవాడ, వరంగల్ స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. ఢిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరు, పుణెళి, కోల్‌కత్తా, నాగ్‌పూర్, లక్నో, జమ్ము నుంచి ఈ రైళ్లను అందుబాటులోకి తీసుకురానుంది రైల్వే. దీంతోపాటు, కొన్ని రైళ్లను ప్రత్యేకంగా భక్తుల కోసం రిజర్వ్ చేసి ఛార్టెర్డ్ సర్వీసులు అందించనున్నట్లు సమాచారం. ఇక, ఈ రైళ్లలో ప్రయాణించే భక్తులకు ఆహారం అందించేందుకు ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

షర్మిల తెలంగాణ వాసి..ఎపిలో పదవి ఎలా కట్టబెడతారు

'షర్మిల తెలంగాణకు చెందిన వారు. ఆంధ్రప్రదేశ్‌తో సంబంధం లేదు. ఇక్కడ పార్టీ పగ్గాలు అప్పగించడం సరికాదు. తెలంగాణ కోడలు అయినందున ఏపీ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను ఇవ్వొద్దని హర్షకుమార్ స్పష్టంచేశారు. అతని వ్యాఖ్యలపై ఇతర నేతలు, కాంగ్రెస్ హైకమాండ్ స్పందించాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌ను గద్దె దింపేందుకు దళితులు సిద్ధంగా ఉన్నారని హర్షకుమార్ అంటున్నారు. ఫిబ్రవరి 8వ తేదీన రాజమండ్రిలో 'దళిత సింహగర్జన' నిర్వహిస్తున్నామని వివరించారు. వైసీపీ హయాంలో దళితులపై దాడులు ఎక్కువ అయ్యాయని గుర్తుచేశారు. కేసులు నమోదు చేశారని ఒక్కరికి కూడా న్యాయం జరగలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో తాను అమలాపురం లోక్ సభ నుంచి పోటీ చేస్తానని చెబుతున్నారు. ప్రస్తుతం ఏపీ పీసీసీ చీఫ్‌గా గిడుగు రుద్రరాజు ఉన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏపీలో కాంగ్రెస్ ప్రభావం పూర్తిగా తగ్గింది. ఒక్క అసెంబ్లీ, లోక్ సభ సీటును గెలవలేదు. వచ్చే ఎన్నికల్లో పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ హైకమాండ్ షర్మిలను రంగంలోకి దింపింది. పదవీపై ఇప్పటివరకు ప్రకటన చేయలేదు. పీసీసీ చీఫ్‌గా చేయొద్దని హర్షకుమార్ అంటున్నారు. దీనిపై హైకమాండ్ ఏం ఆలోచన చేయనుందో చూడాలి.

యువతకు బోదశక్తిగా స్వామి వివేకానంద

స్వామితో ప్రేరణ పొందిన సిస్టర్ నివేదిత

కోల్‌కతా,జనవరి11 : బలహీనతల్ని తొలగించుకో. పౌరుషాన్ని ప్రసాదించుకో. మనిషిగా మసలుకో. లే..... లెమ్ము అంటూ యువతను జాగృతం చేసిన వేదాంతభేరి స్వామి వివేకానంద. భారతదేశాన్ని ప్రేమించడమెలాగో, ఉద్ధరించడమెలాగో నేర్పిన మహనీయుడు స్వామి వివేకానంద! దేశ ప్రజలందరికి ఆత్మవిశ్వాసం క్రియా శూరత్వం కావాలి. ఈ అవసరం నాకు స్పష్టంగా కనిపిస్తుంది అని నొక్కి చెప్పారు. భగవంతుడి పట్ల నమ్మకం లేనివాడు నాస్తికుడు అనేది ఒకప్పటి మాట. వివేకానందుడు గొప్ప తాత్వికుడు. అతని ముఖ్య బోధనల ప్రకారం అద్వైత వేదాంతం తత్త్వ శాస్త్రములోనే కాకుండా, సామాజికంగా రాజకీయంగా కూడా ఉపయోగ పడుతుంది. అందుకే ఆయన చికాగో సర్వమత సమ్మేళనంలో చేసిన ప్రసంగం నేటికీ చిరస్మరణీయంగా నిలిచిపోయింది. మహోన్నతమైన ఆదర్శం ఎన్నుకుని నీ జీవితాన్ని మలుచుకోవాలని అంటాడు. భారతదేశ ఘనతను వర్ణిస్తూ ఆయన ఒక్కడే తన ప్రసంగం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పాడు. విశాలమై అనంత విస్తృతిని పొంది తోటి మానవ జాతినే కాక పశు పక్ష్యాదులతో సహా సమస్త ప్రాణికోటి చేత సర్వజగత్తు ఉచ్చనీచం లేకుండా తనతోనే ఉన్నట్లు భావించాలని అంటారు. సరిగ్గా గీతోపదేశంలో శ్రీకృష్ణ పరమాత్ముడు బోధనలను ఆయన తన వాక్యాల్లో సూటిగా చెప్పారు. మనిషిలో అహం తగ్గి, ఇతరులను ప్రేమించాలన్న భారతీయ ఐతిహ్యాలకు ప్రతీకగా వివేకానందుడి ఉపన్యాసాలు ప్రేరణగా నిలిచాయి. అందరు తనవారనుకుంటేనే నిజమైన స్వేచ్ఛ లభిస్తుందనే వేదాంత తత్వానికి చెందిన వ్యక్తి వివేకానందుడు. ఒక దెబ్బతింటే రెట్టింపు ఆవేశంతో పది దెబ్బలు కొట్టాలి, అప్పుడే మనిషినని అనిపించుకొంటావు. పోరాడుతూ చనిపోయినా ఫర్వాలేదు. కాని పోరాటం అవసరం అంటాడు. ఆత్మవిస్వాసం లేకపోవడం అనేది క్షమించరాని నేరం. గొప్ప వ్యక్తుల జీవతాలన నిశితంగా పరిశీలిస్తే వారిని నడిపించింది ఆత్మవిశ్వసమేనని తెలుస్తుంది. ప్రేమ... డబ్బు... జ్ఞానం.. చదువు... దేనికోసమైనా తపనపడుతూ పిచ్చివాడై పోయేవాడికి అది తప్పకుండా దొరుకుతుందంటాడు. అందుకోసం మనం ఉడుంపట్టు లాంటి పట్టుదల, సంకల్పబలం, శ్రమించే తత్వం కనబర్చాలని ఉద్బోధించాడు. అతడి జీవితంపై రామకృష్ణ పరమహంస ప్రభావం ఎంతగానో ఉంది. సామాన్యుడిగా ఉన్న నరేంద్రుడు వివేకానందుడిగా మారడానికి గురువుగా రామకృష్ణ పరమహంస ఎంతగానో ప్రభావితం చేస్తాడు. జీవితంలో గురువు అవసరం ఎంతగా ఉంటుందో పరమహంస వల్ల తెలుస్తుంది. పేదవారి సేవతో భగవంతుని సేవ అనే పదాన్ని ప్రతిపాదించి అది వివేకానందుడికి బోధించడం వల్లనే ఇవాళ రామకృష్ణ ఆశ్రమాలు సేవలో తరిస్తున్నాయి. వ్యక్తిగత మోక్షం పై వ్యామోహం కూడా వదిలివేసి, ఇతరులను బంధవిముక్తులను చెయ్యడమే మనిషికి జ్ఞానోదయము అని నమ్మిన మనిషి రామకృష్ణ పరమహంస. అదే వేదవాక్కుగా జీవించి దరిద్ర నారాయణులకు సేవచేయడమే పరమౌషధమని నమ్మిన వ్యక్తి వివేకానందుడు. వేదాంత సారాన్ని ఒక్కముక్కలో రామకృష్ణుడు చేసిన బోధనలు వివేకానందుడి గతిని మార్చాయి. అందుకే స్వామి వివేకానందను కలుసుకొని, ఆయన సాంగత్య భాగ్యం పొందిన విషయాలను ఘనంగా చాటారు సిస్టర్ నివేదిత. ఆయన ప్రభావం పాశ్చాత్యదేశాల వైఖరినే ఆమూలాగ్రం మార్చివేసి ఉంటుందని సోదరి నివేదిత వ్రాసింది. పాశ్చాత్య దేశాలకు మాత్రమే కాదు, భారతదేశానికి మాత్రమే కాదు, ప్రపంచానికే అన్వయించే భావన స్వామిది. స్వామి వివేకానంద అమృత వాక్కులు నిత్యసత్యాలు.

రాష్ట్ర విభజనకు ప్రధాన కారకుడు చంద్రబాబే

అమరావతి,జనవరి11 : రాష్ట్రంలో వైసీపీ మినహా అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్న వ్యక్తి చంద్రబాబు అని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ విమర్శించారు. రాష్ట్ర విభజనకు ప్రధాన కారకుడు చంద్రబాబేనని ఫైర్ అయ్యారు. 2008లో తెలంగాణ ఏర్పాటుకు లేఖ రాశాడు చంద్రబాబు.. ఏపీకి స్పెషల్ క్యాటగిరీ స్టేటస్ పోవటానికి చంద్రబాబు కారణం కాదా అని అన్నారు. హోదా వద్దు ప్యాకేజీ చాలు అని ఎందుకు అన్నారని నిలదీసిన ఆయన.. ప్రత్యేక ప్యాకేజీ కూడా సాధించుకోలేక పోయారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పు జనాభా ప్రకారం, ఆస్తులు లొకేషన్ బట్టి విభజన చేస్తే చంద్రబాబు ఎందుకు మాట్లాడ లేదని ప్రశ్నించారు. పోలవరం ఆలస్యానికి గత ప్రభుత్వమే కారణం. పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. కేంద్రం నుండి మన వాటా నిధులు మేము సాధిస్తున్నాం. రాష్ట్రానికి ఇబ్బంది కలిగించే నిర్ణయాలు చంద్రబాబు తీసుకున్నారన్నారు. అందుకే ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని బుగ్గన మండిపడ్డారు. ఇకపోతే ఏపీ ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఆధారంగా ఏపీ ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని ప్రశ్నించారు. ఐదేళ్ల టీడీపీ ప్రభుత్వ పాలనలో అప్పు 22 శాతం పెరిగింది. టీడీపీ హాయంలో రూ,2,71,797 కోట్ల అప్పులు చేశారు. అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నాలుగున్నరేళ్లలో 12 శాతం మాత్రమే అప్పులు జరిగాయి. ఏపీ ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా అసత్య ప్రచారం చేస్తున్నాయి. రూ.13 లక్షల కోట్లు అప్పు చేశామని చంద్రబాబు చెబుతున్నారు. అప్పులపై నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారు. ఏ ఆధారంగా ఏపీ ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో రెవెన్యూ ఆరు శాతం కాగా, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 16.7 శాతం రెవెన్యూ రాబడి వచ్చిందని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందనే ఓపీఎస్ కేంద్రం వెనక్కి వెళ్లిందని బుగ్గన తెలిపారు. కోవిడ్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇబ్బంది అయ్యిందన్నది వాస్తవం అన్నారు బుగ్గన.. కానీ, పెండింగ్ బిల్స్ 1,90 వేల కోట్లు ఉన్నాయని ఎవరు చెప్పారు మీకు? అని ప్రశ్నించారు. ఆర్బీఐ విడుదల చేసిన డాక్యుమెంట్ లో 15 ఏళ్ల డేటా ఉంటుంది.. టీడీపీ హయాంలో వార్షిక అప్పు 22 శాతం ఉంటే.. మా ప్రభుత్వంలో 12 శాతమే అన్నారు. ఆర్బీఐ, ఆర్థిక శాఖ, బ్యాంకులకు తెలియకుండా అప్పులు చేయటం సాధ్యం అవుతుందా? అని ప్రశ్నించారు. స్థూల ఉత్పత్తిపై టీడీపీ హయాంలో అప్పు 2,59,000 కోట్లు.. అంటే 7 శాతం నిష్పత్తి.. మా ప్రభుత్వంలో స్థూల ఉత్పత్తిలో 2,26,000 కోట్ల అప్పు.. నిష్పత్తిలో 5.6 శాతమే అన్నారు. మా ప్రభుత్వ హయాంలో స్థూల ఉత్పత్తి 10,84,000 కోట్లు.. టీడీపీ హయాంలో స్థూల ఉత్పత్తి 6,98,000 కోట్లు.. ఉద్యోగుల పీఎఫ్ ఖాతాలు 2018-19లో రూ.44,86,000.. 2022-23లో పీఎఫ్ ఖాతాలు రూ.60,78,000.. మరి ఉద్యోగాలు పెరిగినట్లా కాదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలకు పేర్లు పెడుతున్నారని.. ఆయన వయసుకు ఇలా పేర్లు పెట్టడం పద్ధతిగా ఉంటుందా? అని ప్రశ్నించారు. మా ఎమ్మెల్యేలు చంద్రబాబు కు పేర్లు పెట్టలేరా అని ప్రశ్నించారు. మాకు సంస్కారం ఉంది కనుకే ఇటువంటి వ్యాఖ్యలు చేయటం లేదన్నారు. కర్నూలుకు చంద్రబాబు చేసిందేమీ లేదు. చంద్రబాబు ప్రతీ ఊరికి వెళ్లి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలకు పేర్లు పెడుతున్నారు. లోకేశ్‌కు మేము పేరు పెట్టలేమా?. రాష్ట్రంలో అన్ని పార్టీలతో చంద్రబాబు దోస్తీ చేస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్, కమ్యూనిస్టులు, జనసేన పార్టీలతో బాబు దోస్తీ. రాష్ట్ర విభజనపై చంద్రబాబు అనేకసార్లు మాట మార్చారు. రాష్ట్ర అప్పులకు చంద్రబాబు కారణం కాదా అని అన్నారు. ప్రత్యేక హోదా రాకపోవడానికి కారణం చంద్రబాబు కాదా అన్నారు. ప్రత్యేక హోదా వదిలేసి ప్యాకేజీకి చంద్రబాబు ఎందుకు ఒప్పుకున్నారు. టీడీపీ, కాంగ్రెస్ కలిసి రాష్ట్ర విభజన చేశాయి. ప్రత్యేక హోదా వదిలేశారు, ప్యాకేజీ రాబట్టలేకపోయారు. పోలవరం ఆలస్యానికి గత ప్రభుత్వమే కారణం. పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. కేంద్రం నుండి మన వాటా నిధులు మేము సాధిస్తున్నాం. రాష్ట్రానికి ఇబ్బంది కలిగించే నిర్ణయాలు చంద్రబాబు తీసుకున్నారని వ్యాఖ్యలు చేశారు.

'జగనన్న తోడు' పథకం దేశానికే ఆదర్శం

ఇస్తే మన రాష్ట్రంలో రూ.3,337 కోట్లు ఇచ్చాం.' అని సీఎం పేర్కొన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఎనిమిదో విడత 'జగనన్న తోడు' పథకం కింద నిధులను బటన్ నొక్కి విడుదల చేశారు. మొత్తం 16,73,576 మంది లబ్దిదారుల్లో ఈ విడతలో వడ్డీ రీయింబర్స్ మెంట్ కింద 5.81 లక్షల మంది లబ్దిదారులకు రూ.13.64 కోట్లు చెల్లించనున్నారు. పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ.. 3.95 లక్షల మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు, అంతకుపైన కలిపి రూ.417.94 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తోంది. మొత్తంగా రూ.431.58 కోట్లను లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. అన్ని రాష్ట్రాలు కలిపి కేంద్రం ఇచ్చే 7 శాతం రుణాలు ఇస్తుంటే.. ఒక్క మన రాష్ట్రంలోనే వడ్డీ రూపంలో రూ.88 కోట్లు చెల్లించినట్లు జగన్ తెలిపారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ వల్లే ఇది సాధ్యమైందని ఉద్ఘాటించారు. పారదర్శకంగా రుణాలు ఇప్పించగలుగుతున్నామని, అదే విధంగా వాళ్లు రుణాలు చెల్లించేలా ఈ వ్యవస్థ ఉపయోగపడిందని అన్నారు. రుణాల రికవరీ 90 శాతం పైగానే ఉందని తెలిపారు. నాలుగున్నరేళ్లలో గొప్ప అడుగులు పడ్డాయని పేర్కొన్నారు. ఇంకా ప్రజలకు మంచి చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో నిరుపేదలైన చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సంప్రదాయ చేతి వృత్తుల వారు, హస్త కళాకారులు, సంప్రదాయ చేతి వృత్తుల వారు వారి కాళ్ల మీద నిలదొక్కుకునేలా ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది. ఒక్కొక్కరికి ఏటా రూ.10 వేల రుణాన్ని సున్నా వడ్డీకే ఇస్తుంది. రుణాలను సకాలంలో చెల్లించిన వారికి ఏడాదికి మరో రూ.1000 చొప్పున జోడిస్తూ రూ.13 వేల వరకూ వడ్డీ లేని రుణాన్ని అందిస్తున్నారు. 8వ విడతగా రూ.417.94 కోట్ల రుణంతో కలిపి ఇప్పటి వరకూ వడ్డీ లేని రుణాలు రూ.3,373.73 కోట్లు అందించారు. 10 అడుగుల పొడవు, 10 అడుగుల వెడల్పు స్థలంలో శాశ్వత లేక తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకున్న వారు, తోపుడు బండ్లపై కూరగాయలు, పండ్లు, టిఫిన్స్ అమ్ముకుని జీవించే వారు, రోడ్ల పక్కన టిఫిన్ సెంటర్లు నిర్వహించే వారు, సైకిల్, మోటార్ సైకిళ్లు, ఆటోలపై వ్యాపారాలు చేసుకునే వారు, చేనేత, సంప్రదాయ చేతి వృత్తుల కళాకారులకు ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తున్నారు.

తెలంగాణలో ఎంపి ఎలక్షన్స్‌పై కాంగ్రెస్ ఫోకస్

సమన్వయంతో ముందుకు సాగాలని ఆదేశం

న్యూఢిల్లీ,జనవరి11 : తెలంగాణలో విజయంతో ఊపుమీదున్న కాంగ్రెస్.. లోక్‌సభ ఎన్నికలపై కూడా దృష్టి సారించింది. రానున్న ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో విజయమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణ లోక్‌సభ సమన్వయ కర్తలతో ఢిల్లీలో అధిష్ఠానంకీలక భేటీ నిర్వహించింది. రానున్న ఎన్నికల్లో అమలు చేయాల్సిన వ్యూహాలు, ప్రణాళికలపై సమావేశంలో చర్చించారు నేతలు. కాంగ్రెస్ పార్టీ ఇటీవలే తెలంగాణలోని 17 స్థానాలకు..14 మంది కోఆర్డినేటర్లను నియమించింది. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటికి శ్రీనివాసరెడ్డికి రెండేసి లోక్‌సభ నియోజకవర్గాల బాధ్యతలు అప్పగించారు. ఇందులో భాగంగా నేటి సమావేశంలో.. మిత్రపక్షాలతో సమన్వయం చేసుకోవడంపై నేతలకు దిశానిర్దేశం చేసినట్టు తెలుస్తోంది. మొత్తం మీద టార్గెట్ 14 గా పెట్టినట్లు తెలుస్తోంది.. ఇదే వ్యూహంతో ముందుకు సాగాలని అధిష్ఠానం సూచించినట్లు సమాచారం.. మరోవైపు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ నుండి 13 నుంచి 14 సీట్లు గెలవబోతున్నామని సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.. . విజయమే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నట్టు చెప్పారు. ఇక రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలోని నేతలంతా పనిచేస్తామని మరో మంత్రి సీతక్క అన్నారు... త్వరలో అభ్యర్థుల పేర్లు అధిష్ఠానానికి నివేదిస్తామని.. ఫిబ్రవరి లోపు ఎంపీ అభ్యర్థుల ఎంపిక పూర్తవుతుందని చెప్పారు. దేశ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించాలని భావిస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 17 కి 17 ఎంపీ స్థానాలు గెలవడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే రాష్ట్రానికి మరిన్ని నిధులు వస్తాయని తెలిపారు. రెండు, మూడు స్థానాల కోసం బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య పోటీ ఉందని అన్నారు. గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసిందని చెప్పారు. 17 కి 17 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఆరు గ్యారెంటీలతోపాటు మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు అవకాశం ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణలో 70 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని మొదట చెప్పింది తానేనని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లా పార్లమెంటు సీటును 3 లక్షల ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ గెలుస్తుందని తెలిపారు. 14 లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ గెలుచు కుంటుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన అంశాలపై చర్చించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించేందుకు పార్టీ హైకమాండ్ సీఎం రేవంత్ రెడ్డితో పాటు సమన్వయకర్తలను సమీక్షల కోసం ఢిల్లీకి ఆహ్వానించింది. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు ఇతర మంత్రులు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. అయితే పలు కారణాల వలన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ రద్దు అయింది.దీంతో మొట్టమొదటి పార్లమెంట్ సమీక్షా సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి దూరం అయ్యారు. పార్లమెంటు ఎన్నికలపై తన అభిప్రాయాన్ని అధిష్ఠానానికి ఇప్పటికే తెలిపినందున రేవంత్ ఢిల్లీ పర్యటన రద్దు అయినట్లుగా తెలుస్తోంది. సీఎం షెడ్యూల్ లో సైతం ఢిల్లీ టూర్ లేదంటున్న సీఎంఓ వర్గాలు ప్రకటించాయి.

టీచర్లకే ఎన్నికల నిర్వహణ బాధ్యత

చేర్పులు, మార్పులను సచివాలయ సిబ్బందితోనే ప్రభుత్వం సరి పెట్టింది. ఈ విషయంపై తెలుగుదేశం - జనసేన అధినేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం ఛీఫ్ ఎలక్షన్ కమిషనర్‌ను కలిసి ఎన్నికల నిర్వహణను టీచర్లకే అప్పగించాలని టీడీపీ - జనసేన నేతలు కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కోరారు. కాగా..ఏపీలో కేంద్ర ఎన్నికల కమిషన్ సమావేశం ముగిసింది. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు ఎన్నికల విధులకు టీచర్లను తీసుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్ గురువారం ఆదేశించింది. ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇతర పోలింగ్ అధికారుల నియామకానికి టీచర్ల వివరాలు ఇవ్వాలని ఆదేశించింది. విద్యాశాఖ పరిధిలోని టీచర్లు, బోధనేతర సిబ్బంది వివరాలను 34కాలమ్స్ ప్రొఫార్మాలో ఫిల్ చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారులు ఈనెల 12వ తేదీ లోపు ప్రొఫార్మా, సాఫ్ట్, హార్ట్ కాపీలను డీఈఓ కార్యాలయాలకు అందజేయాలని తక్షణ ఆదేశాలను జారీ చేసింది. ఈ ఉత్తర్వులను అడ్డుకునేందుకు ఢిల్లీ స్థాయిలో వైసీపీ అగ్ర నేతలు ప్రయత్నాలు ప్రారంభించడంతో ససేమిరా అని కేంద్ర ఎన్నికల కమిషన్ తెలిపింది. దేశంలో ఎక్కడా లేని నిబంధనలు ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకున్నాయని అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ నిలదీసింది.

14నుంచి రాహుల్ న్యాయ్‌యాత్ర

ఈ యాత్ర కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధం కావాలని సూచించారు. అంతేకాదు ఈ యాత్రలో భాగంగా దేశంలోని సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలను ప్రస్తావించనున్నట్లు చెప్పారు. దీంతోపాటు దేశంలో యువత ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తు చేశారు. బీజేపీ(ఃఏఖ) ప్రభుత్వం ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందని శమా అహ్మద్ ఆరోపించారు. మరోవైపు నిత్యావసరాల ధరలతోపాటు ఇంధన ధరలు కూడా భారీగా పెరిగిపోయాయని అన్నారు. ప్రధాని మోదీ అబద్దాలు చెబుతూ సామాన్య ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి విమర్శించారు. దీంతోపాటు పలు చోట్ల ఆదివాసీ, అల్ప వర్గాల మీద దాడులు జరుగుతున్నాయని అన్నారు. బీజేపీ ప్రభుత్వ హాయాంలో మహిళలపై జరిగిన దాడులకు న్యాయం జరగడం లేదని ఎద్దేవా చేశారు. అంతేకాదు ప్రశ్నించిన వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇక బ్రిజ్ భూషణ్ విషయంలో ఆధారాలతో సహా తప్పిదాలు జరిగినట్లు ఫిర్యాదులు అందినా కూడా ఇప్పటివరకు అతనిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని శమా అహ్మద్ ప్రశ్నించారు.

జమిలి ఎన్నికలకు మేం వ్యతిరేకం

ఇది రాజ్యాంగ విరుద్ధమన్న మమత

కోల్‌కతా,జనవరి11 : ఒకే దేశం ఒకే ఎన్నికపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేసింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై ఏర్పాటు చేసిన కమిటీకి టీఎంసీ తన అభిప్రాయాన్ని తెలిపింది. అసెంబ్లీ, లోక్ సభకు ఓకేసారి ఎన్నిక నిర్వహించడం అనేది భారత రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణానికి విరుద్ధమని అభిప్రాయపడింది. దేశంలో తొలిసారి 1952లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓకేసారి ఎన

ఎన్నికల ఏడాదిలో కోడిపందాలకు భరోసా

పరోక్షంగా హామీ ఇస్తున్న నేతలు
పోలీస్ హెచ్చరికలు బేఖాతరు

ఏలూరు,జనవరి11 : ఎన్నికల సంవత్సరం కావడంతో కోడిపందాలకు జోరు పెరగనుంది. అలాగే చూసీచూడనట్లుగా ఉండాలని నేతలు కూడా చెబుతున్నారు. పందాలకు ఢోకా లేదన్న భరోసా ఇస్తున్నారు. ఇది ఎన్నికల ఏడాది. ఏమాత్రం పందేలు వద్దన్నా ఆ పార్టీపై ప్రభావం తప్పకుండా పడుతుంది. దీంతో చూసీచూడనట్లుగా పందేలాను కానిచ్చేలా నేతలు కూడా ప్రోత్సహిస్తున్నారు. ఈ ధైర్యంతో జిల్లాలో ఇప్పటికే పలు ప్రాంతాల్లో బరుల ఏర్పాట్లలో నిర్వాహకులు నిమగ్నమయ్యారు. పోలీసుల హెచ్చరికలను బేఖాతరు చేస్తున్నారు. జిల్లాలో పందాల నిర్వహణకు ఎకరాకు ఇంతని రైతులుకు ముట్టచెబుతున్నారు. సంక్రాంతి పండుగ వస్తున్న నేపథ్యంలో బరులు ఏర్పాటులో నిర్వాహకులు మునిగిపోయారు. ఎన్నికల సంవత్సరం కావడంతో మనజోలికి ఎవరూ రారన్న ప్రచారం సాగుతోంది. లీడర్లే పరోక్షంగా భరోసా ఇస్తున్నారని సమాచారం. ఇందుకు సంబంధిత రైతులను ఒప్పించి వారికి ఎకరాకు రూ.10 వేలు నుంచి రూ.15 వేలు ఇస్తున్నారు. ఈ ఏడాది మరింత ఎక్కువైంది. పుష్కలంగా నీరుండే డెల్టాలో పందేలకు నిలయంగా మారిన ప్రాంతాల్లో కొన్ని భూముల్లో వరిసాగు చేయకుండా వదిలేస్తున్నారు. జిల్లాలో గతేడాది 500కు పైగా బరులు సిద్ధం చేశారు. ఒకప్పుడు ఉండి మండలం మహాదేవపట్నం, ఆకివీడులలో మాత్రమే బరులు ఉండేవి. నేడు బరులు లేని ప్రాంతాలు లేవంటే అతిశయోక్తి కాదు. గతేడాది సంక్రాంతికి ఖాళీ కనిపిస్తే చాలు బరి తయారు చేశారు. దాని చుట్టూ జూదాలే. కోడి పందేల మాటున రూ.కోట్లు చేతులు మారితే జూద క్రీడల్లో అందుకు మూడు రెట్లు చేతులు మారాయి. కోడి పందేలు కంటే కోతాట, గుండాట వంటి జూదాలను నిర్వహించుకునేందుకు వాటి నిర్వాహకులతో బరులు సిద్ధం చేస్తున్న వారు ఇప్పట్నుంచే బేరసారాలు మొదలు పెట్టారు. ఇప్పటికే గ్రామాలు, శివారు ప్రాంతాల్లో కోడిపందేలు కొనసాగుతున్నాయి. ఇవి సంక్రాంతికి నిర్వహించే ప్రధాన పోటీలకు సన్నాహకంగా జూదరులు వ్యాఖ్యానిస్తున్నారు. గతేడాది కొన్ని బరుల్లో పందేలను ప్రోత్సహిం చేలా ద్విచక్ర వాహనాలను బహుమతిగా ఇచ్చారు. జోడు పందేల్లో విజేతలకు, జూదాల్లో కొందరు బరుల నిర్వాహకులకు ద్విచక్రవాహనాలు అందజేసి సన్మానించారు. ఈ ఏడాది కారును బహుమతిగా ఇవ్వాలని డెల్టా ప్రాంతానికి చెందిన ప్రముఖులు నిర్ణయించారు. గత రెండుమూడేళ్లుగా సంక్రాంతికి భీమవరం పరిసర గ్రామాల్లో కోడిపందేల నిర్వహణ పేరుతో చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరిగినా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఈసారి జిల్లాలో ఎక్కడా జరగకుండా అవసరమైన అన్ని చర్యలు చట్టపరంగా తీసుకుంటామని నివేదికలు ఇచ్చారు. దీంతో కోడిపందేలు, జూదాలు నిర్వహించకూడదని పోలీసు యంత్రాంగం పదేపదే హెచ్చరికలు జారీచేసింది. కోడిపందేల నిర్వాహకులు, కోడికత్తి కట్టే వ్యక్తులపై బైండోవర్ కేసులను ముందస్తుగా నమోదు చేసింది. తహశీల్దార్లు ఏ ప్రాంతంలో కోడిపందేల ఏర్పాట్లు జరగకుండా ప్రత్యేక నిఘా పెట్టింది. 144 సెక్షన్‌ను అమలులోకి తీసుకొచ్చారు. గత సంక్రాంతి పండుగ రోజుల్లో కోడిపందేలు, ఇతర జూదాలు విచ్చలవిడిగా జరిగాయని అందుకు కొందరు తహశీల్దార్లను బాధ్యులను చేస్తూ ప్రభుత్వపరంగా భూ పరిపాలన కమిషనర్ ఛార్జిమెమోలు ఇచ్చారు. విస్తృత ప్రచారం చేశామని.. బైండోవరు కేసులు నమోదు చేశామని తహశీల్దార్లు వివరణ ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన మెమోలతో తహశీల్దార్లు మదనపడుతున్నారు. ఆటలను అడ్డుకోవాల్సిన పోలీసులకు శాఖాపరంగా పదోన్నతులు లభిస్తుంటే తమకు మాత్రం సమస్యలు ఎదురవుతున్నాయని చెబుతున్నారు.

సీతారామతో ఖమ్మం జిల్లా సస్యశ్యామలం

పది లక్షల ఎకరాలకు గోదావరి జలాలు
యతాలకుంట టన్నెల్ పనులను పరిశీలించిన తుమ్మల

ఖమ్మం,జనవరి11 : సీతారామ ప్రాజెక్టుతో ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా మారుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. సత్తుపల్లి మండలం యతాలకుంట వద్ద టన్నెల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తుమ్మల మీడియాతో మాట్లాడారు. పది లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందిస్తామని, సీతారామ ప్రాజెక్టులో ప్రధానమైందని యతాలకుంట టన్నెల్ అని తుమ్మల ప్రశంసించారు. టన్నెల్ పనులు రెండు వైపుల నుంచి చేసుకుంటూ రావాలని సూచించారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయటమే తన రాజకీయ లక్ష్యమన్నారు. సీతారామ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న టన్నెల్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టుతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామల మవుతుందన్నారు. వీలైనంత తొందరగా ప్రాజెక్టును పూర్తిచేసి ఉమ్మడి జిల్లాలో పది లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందిస్తామని చెప్పారు. ప్రాజెక్టులో యాతాలకుంట టన్నెల్ ప్రధానమైనదని, పనులు రెండు వైపుల నుంచి చేసుకుంటూ రావాలన్నారు. సీతారామ ప్రాజెక్ట్ పనుల పురోగతిపై ఈ నెల 8న హైదరాబాద్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి నీటి పారుదలశాఖ అధికారులతో మంత్రి తుమ్మల ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మే నెలాఖరు కల్లా సీతారామ ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని కాలువల పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పనుల్లో వేగం పెంచితే ఈ ఏడాదిలోనే వైరా రిజర్వాయర్, లంకాసాగర్ చెరువు, ఎన్నెస్పీ ఆయకట్టులోని సుమారు 1.60 లక్షల ఎకరాలకు సాగునీరు అందించవచ్చన్నారు. ఏనూరు వద్ద లింకు కెనాల్ పనులకు టెండర్లు పూర్తి చేసి, పనులు మొదలుపెట్టాలన్నారు. యాతాలకుంటలో భూసేకరణ పూర్తయితే సత్తుపల్లి టన్నెల్ ద్వారా లంకసాగర్, బేతుపల్లి కెనాల్‌కు ఈ సీజన్‌లో సాగునీరు ఇవ్వొచ్చన్నారు. సత్తుపల్లి కెనాల్‌కు సంబంధించి భూసేకరణకు రూ.12 కోట్లు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పాలేరు టన్నెల్ పనులనూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు పూర్తయితే పాలేరు రిజర్వాయర్‌కూ జలాలు తీసుకురావొచ్చన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అవార్డులు

న్యూఢిల్లీ,జనవరి11 : స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అవార్డుల పంట పండింది. అఖిలభారత స్థాయిలో నాలుగు ర్యాంకులను రాష్ట్రం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ.. స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో ఏపీ నాలుగు జాతీయ అవార్డులు, ఒక రాష్ట్ర స్థాయి అవార్డు గెలుచుకుందన్నారు. దక్షిణ భారత దేశంలో క్లీన్ సిటీలలో ఏపీ నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. జాతీయ స్థాయిలో గుంటూరుకు ఆలిండియా 2వ ర్యాంకు, గ్రేటర్ విశాఖపట్నంకు ఆలిండియా 4వ ర్యాంక్, విజయవాడకు ఆలిండియా 6వ ర్యాంక్, తిరుపతికి ఆలిండియా 8వ ర్యాంకు వచ్చిందని తెలిపారు. పులివెందుల మున్సిపాలిటీకి క్లీన్ సిటీ ఆఫ్ ఏపీ అవార్డు వచ్చిందని చెప్పారు. వైఎస్ జగన్ ప్రభుత్వం పట్టణాల అభివృద్ధికి చేస్తున్న కృషికి ఈ అవార్డులు చిహ్నమన్నారు. సీఎం వైఎస్ జగన్ క్లీన్ ఏపీ (క్లాప్) ప్రోగ్రాం సక్సెస్ అయ్యిందన్నారు. తడి, పొడి చెత్తను సమర్ధంగా నిర్వహణ జరుగుతోందని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.

కర్నాటక నుంచి అయోధ్యకు 11 ప్రత్యేక రైళ్లు

అయోధ్యకు సైకిల్‌పై బీదర్ యువకుల బృందం

బెంగళూరు,జనవరి11 : అయోధ్యలో నిర్మించిన చారిత్రాత్మక రామాలయాన్ని దర్శించుకునే భక్తుల కోసం రాష్ట్రం నుంచి 11 ప్రత్యేక రైళ్లు ఫిబ్రవరి నుంచి ప్రారంభం కానున్నాయి. శ్రీరామమందిరంలో విగ్రహ ప్రతిష్ఠ ఈనెల 22న జరగనుంది. బాలరామ (రామలల్లా) విగ్రహాలకు పూజలు చేసి రామమందిరాన్ని దర్శించుకునేందుకు కోట్లాది మంది భక్తులు ఎదురు చూస్తున్నారు. రాష్ట్రం నుంచి 11 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేస్తున్నారు. కర్ణాటక – గోవా నుంచి రెండు రైళ్లు బయల్దేరనుండగా, కర్ణాటక నుంచి అయోధ్యకు నేరుగా మిగిలిన 9 రైళ్లు సంచరించనున్నాయి. ఈనెల 31 తర్వాత ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) ఆన్‌లైన్ ద్వారా టికెట్లను బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించింది. ఆన్‌లైన్ మినహా నేరుగా టికెట్లు విక్రయించే వెసులుబాటు ఉండదు. అయోధ్యలో రైళ్లు నిలిపేందుకు అనుగుణంగా ఏ రాష్ట్రం నుంచి ఎన్ని రైళ్లు సంచరించాలో నిర్ణయించారు. ఈ మేరకు కర్ణాటక నుంచి 11 రైళ్లకు అవకాశం లభించనుంది. రామమందిర ప్రారంభాన్ని తిలకించేందుకు వినూత్నంగా ప్రయాణించాలని భావించిన బీదర్ జిల్లా యువకుల బృందం సైకిళ్లపై బయల్దేరింది. డిసెంబరు 25న బయల్దేరిన ఈ బృందం జనవరి 22 నాటికి అయోధ్యకు చేరనుంది. రాముడిపై భక్తితో బీదర్‌లోని చిద్రి రోడ్డుకు చెందిన హనుమాన్ సేవా యువబృందం ఈ యాత్రకు బయలుదేరింది. వీరు 1300 కిలోమీటర్ల దూరాన్ని సైకిళ్లపై ప్రయాణించనున్నారు. బయల్దేరినవారిలో అజయ్‌శర్మ, విజయ్‌శర్మ, ఉదయ్‌శర్మ, భవనేశ్, అంబరీశ్, జగదీశ్, విష్ణు, అభిషేక్, సాయినాథ్ ఉన్నారు. వారణాసికి వెళ్లి కాశీ విశ్వనాథుడుని దర్శించుకుని అయోధ్యకు వెళతారు. ప్రస్తుతం వీరు మధ్యప్రదేశ్ రాష్ట్రం అమర్‌పఠాన్ ప్రాంతంలో వెళుతున్నారు. ఇప్పటికే 850 కిలోమీటర్ల మేరకు సైకిల్ సవారీ చేశారు. ఈ మేరకు అజయ్‌శర్మ, విజయ్‌శర్మ బుధవారం బీదర్‌కు చెందిన మీడియాతో ఫోన్‌లో మాట్లాడుతూ ప్రయాణం సజావుగా సాగుతోందని, అయితే చలి, మంచు ఎక్కువగా ఉన్నందున కొంత ఇబ్బందికరంగా ఉందని, అయినా ప్రయాణం సాగుతోందని తెలిపారు.

అయోధ్యకు ఉగ్ర బెదిరింపులు

యూపి ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసిన నిఘావర్గాలు

అయోధ్య,జనవరి11 : అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఈ నెల 22వ తేదీన జరగనుండగా అప్పుడే ఉగ్ర బెదిరింపులు మొదలయ్యాయి. దీంతో యూపి ప్రబుత్వం అప్రమత్తం అయ్యింది. వేలాది మంది అతిథులు హాజరు కానున్న నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని నిఘా వర్గాలు అప్రమత్తం చేశాయి. అయోధ్లో ఓ ఉగ్రవాది దాగి ఉన్నారని సమాచారం ఇచ్చాయి. రాజకీయ నేతలు, అధికారులపై దాడి చేసి అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తారని తెలిపాయి. ఇజ్రాయెల్– హమాస్ ఘర్షణలో భారత్ ఇజ్రాయెల్ వైపు నిలబడిన సంగతి తెలిసిందే. భారత ప్రభుత్వ వైఖరి ఉగ్రవాదులు దాడి చేసేందుకు ఉసిగొల్పి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. ఐబీ హెచ్చరికలతో ఉత్తరప్రదేశ్ అధికారులు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రామ జన్మభూమి ప్రారంభ వేడుకల కోసం విధుల్లో ఉన్న భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. అయోధ్యతోపాటు ఉత్తరప్రదేశ్‌లోని మిగిలిన చోట్ల కూడా దాడులు చేయాలని ఉగ్రవాదులు వ్యూహారచన రచించాయని ఐబీ అధికారులు సమాచారం ఇచ్చారు. అంతర్జాతీయ సమాజంలో భారత్‌ను తక్కువ చేసే ప్రయత్నాల్లో ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటికే సోషల్ మీడియాలో పలు పోస్టులు సిద్ధం చేశారని వెల్లడించారు. ఐబీ హెచ్చరికలతో అయోధ్యలో 1500 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అయోధ్యలో యెల్లో జోన్‌లో ఫేస్ రిగక్నిషన్ టెక్నాలజీతో కూడిన 10,715 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలు అమర్చారు. వీటిని ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టమ్‌తో అనుసంధా నించారు. సెంట్రల్ కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షిస్తారు. వైమానిక దాడుల నుంచి రక్షణ కోసం యాంటీ డ్రోన్ సిస్టమ్ ఉపయోగిస్తున్నారు. దీనిని ఉత్తరప్రదేశ్ ప్రత్యేక భద్రతా దళం (ఎస్ఎస్ఎఫ్) పర్యవేక్షిస్తుంది.

జాతీయ స్థాయిలో జిహెచ్ఎంసికి క్లీన్ సిటీ అవార్డు

మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం

న్యూఢిల్లీ,జనవరి11 : లక్ష జనాభా పైబడిన నగరాల్లో ఆల్ ఇండియా క్లీన్ సిటీ 9వ ర్యాంకును సాధించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫైవ్ స్టార్ రేటింగ్‌లో స్వచ్ఛ సర్వేక్షణ అవార్డును 2023 సంవత్సరానికి గాను అందుకుంది. ఢిల్లీలో భారత మండపం వేదికగా జరిగిన అవార్డుల ప్రదానోత్సవం లో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హరీదీప్ సింగ్ పూరి చేతుల మీదుగా అవార్డును జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ శానిటేషన్ అడిషనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ప్రాజెక్టు మేనేజర్ సోమ భారత్ సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల అందుకున్నారు. జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాస్ తో పాటు ఆడిషనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, సిబ్బందిని రవాణా , బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. ఈ సందర్భంగా నగరానికి క్లీన్ సిటీ అవార్డు రావడం పట్ల హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్ లో మరిన్ని అవార్డ్ లు అందుకోవాలని ఆకాంక్షించారు.

పటిష్ట సంస్థగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్

నిబద్ధత కలిగిన అధికారిని ఛైర్మన్‌గా నియమించే ఛాన్స్

రాజకీయాలకు దూరంగా సబ్యుల నియామకం

కసరత్తు చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జనవరి11 : ఉద్యోగాల భర్తీకి ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. ప్రధానంగా టిపిపిఎస్సీన ప్రక్షాళన చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. దీనిని పకడ్బందీ సంస్థగా తయారు చేసి, సమర్థులైన అధికారులను నియమించి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వడం ద్వారా నిరుద్యోగులకు భరోసా కల్పించే ప్రయత్నంలో సిఎం రేవంత్ రెడ్డి ఉన్నారు. ఇప్పటికే యూపిఎస్సీ ఛైర్మన్‌ను కలసి అక్కడ అనుసరిస్తున్న విధానాలను సిఎం తెలుసుకున్నారు. అదే తరహాలో సర్వీస్ కమిషన్‌ను పునరుద్దరించాలని చూస్తున్నారు. రిటైర్ట్ లేదా సర్వీసులో ఉన్న నిబద్ధత కలిగిన ఐఎఎస్ లేదా ఐపిఎస్‌ను ఛైర్మన్‌గా వేసి పరీక్షలు నిర్వహించాలని యోచిస్తున్నారు. సభ్యులను కూడ రాజకీయాలతో సంబంధం లేని వారిని, నిష్ణాతులను, అకడమిక్ అనుభవం ఉన్నవారిని వేసే ఆలోచనలో సిఎం ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో పరీక్ష పేపర్లు లీక్ కావడంతో కమిషన్ అభాసుపాలయ్యింది. ఐఎఎస్ అధికారి ఛైర్మన్‌గా ఉన్నా లాభం లేకుండా పోయింది. పేపర్ల లీకేజీల వ్యవహారంలో నాటి కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. దీంతో నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కలేదు. ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం పోరాడుతున్నా పట్టించుకోలేదు. సరికాదా లక్షా 40వేల ఉద్యోగాలను భర్తీ చేశామని బుకాయిస్తూ వచ్చారు. ఎక్కడ, ఎప్పుడు, ఎలా భర్తీ చేశారన్నదానికి సమాధానం లేదు. అందుకే నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రదర్శిస్తోంది. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి ఓకే చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆ తర్వాత ఐదు గ్యారంటీల అమలుకు ముందడుగు వేసింది. ప్రజాపాలన – అభయహస్తం పేరుతో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ఇప్పుడు తాజాగా తెలంగాణలో ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొంది. ఫిబ్రవరి లోనే ఉద్యోగాల నియామకాలు మొదలు పెడుతామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. దీంతో ఉద్యోగ నోటిఫికేషన్ కోసం లక్షలాది విద్యార్థులు ఎదురుచూస్తున్న పరిస్థితి. టీఎస్పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల రాజీనామా ఆమోదంతో ఉద్యోగాల నియామకాలకు అడ్డంకులు తొలగిపోయాయి. అతి త్వరలో టీఎస్పీఎస్సీ బోర్డు ఛైర్మన్, సభ్యులను సర్కార్ నియమించనుంది. ఛైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ లేదా ఐపీఎస్ ఆఫీసర్‌ను నియమించే అవకాశం ఉంది. ఇటీవలే యూపీఎస్సీ ఛైర్మన్‌ను సీఎం రేవంత్ కలిసిన విషయం తెలిసిందే. పారదర్శకంగా బోర్డు ఉండేలా కసరత్తు చేపట్టారు. ప్రతీ సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. టీఎస్పీఎస్సీ బోర్డులో ఛైర్మన్‌తో పాటు 10 మంది సభ్యులు ఉండనున్నారు. బోర్డులో ఉండాల్సిన నిపుణుల కోసం ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. సీఎం విదేశీ పర్యటన తర్వాత కొత్త బోర్డు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడానికి ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. ఈ క్రమంలో తెలంగాణ సర్వీస్ కమిషన్‌పై సిఎం రేవంత్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

ఆధారాల్లేకుండానే బాబుపై కేసులు

కోర్టుల్లోనూ రుజువయ్యింది
టీడీపీ సీనియర్ నేత ఆలపాటి రాజా

అమరావతి,జనవరి11 : ఎలాంటి ఆధారాల్లే కుండానే చంద్రబాబుపై కేసులు పెట్టారని టీడీపీ సీనియర్ నేత ఆలపాటి రాజా అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... చంద్రబాబుపై పెట్టిన కేసుల్లో ఏ ఒక్కదాంట్లోనూ ఆధారాల్లేవని కోర్టులే స్పష్టం చేశా యన్నారు. వనరులెక్కడ ఉంటే అక్కడ వైసీపీ నేతలున్నారన్నారు. గాంధారి పుత్రుల్లాగా వైసీపీలో 150 మంది ఉన్నారని వ్యాఖ్యలు చేశారు. న్యాయశాస్త్రంలోని లోసుగులను అడ్డం పెట్టుకుని చంద్రబాబుపై కేసులు పెట్టారన్నారు. లేని ఇన్నర్ రింగ్ రోడ్డులో ఏదో అవినీతి జరిగిందని వేసిన కేసు చూసి న్యాయ నిపుణులు ఆశ్చర్యపోతున్నారని తెలిపారు. మద్యం అమ్మకాల్లో కిక్ బ్యాగ్స్ తీసుకుంటున్న చరిత్ర జగన్‌ది కాదా..? అని ప్రశ్నించారు. న్యాయస్థానాలు, న్యాయమూర్తుల మీద ఆరోపణలు గుప్పించింది సీఎం జగన్ కాదా అని నిలదీశారు. సీఎం జగన్ దోచుకుంటూ.. దాచు కుంటున్నారన్నారు. ఓ పక్క దోపిడీ చేస్తూ చంద్రబాబుపై కేసులు వేస్తున్నారన్నారు. బాబాయ్ హత్య కేసులో అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి సీబీఐ వస్తే అడ్డుకోలేదా అని అడిగారు. చంద్రబాబు తప్పు చేశాడని నిరూపించడం సీఎం జగన్ నాయన వల్లే కాలేదని.. 16 నెలలు జైల్లో ఉన్న సీఎం జగన్ వల్ల ఏమవుతుందని విమర్శించారు. జగన్ మనిషి పుట్టుక పుడితే తనపై ఉన్న కేసుల విచారణకు సహకరించి తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలన్నారు. పెద్ద ఎత్తున కేసులున్నా.. కోర్టులకు వెళ్లకుండా జగన్ కాలయాపన చేస్తున్నారని అన్నారు. కోర్టుకెళ్లేందుకు సీఎం జగన్‌కు సమయమే లేదంట అంటూ మండిపడ్డారు. 16 నెలలు జైల్లో ఉన్న దొంగ జగన్ అని.. అక్రమ కేసులు వేస్తే దొర దొంగవడు.. దొంగ దొరవడని వ్యాఖ్యలు చేశారు. టీడీపీ నేతలపై పెట్టిన కేసుల్లో ఒక్క చోటైనా నిరూపించగలిగారా అని ఆలపాటి రాజా ప్రశ్నల వర్షం కురిపించారు.

జగనన్నతోడు 8వ విడత నిధులు విడుదల

అమరావతి,జనవరి11 : జగనన్న తోడు పథకం 8 వ విడత నిధులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గురువారం విడుదల చేశారు. నిరుపేద చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారికి వడ్డీ లేని రుణం ఇస్తున్నట్టు సీఎం వెల్లడించారు. ఏటా 10 వేల చొప్పున సున్నా వడ్డీకి రుణాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రుణాలు చెల్లించిన 15.87 లక్షల లబ్దిదారులకు ఇప్పటి వరకు ప్రభుత్వం రూ.88.33 కోట్ల వడ్డీ చెల్లించిందని తెలిపారు. 16,73,576 మంది లబ్దిదారులకు రూ.3,373.73 కోట్లు వడ్డీ లేని రుణాలు అందించామని చెప్పారు. ఇవాళ కొత్తగా 86 వేల మందికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. రుణాలు తీసుకున్న వారిలో 95 శాతం మంది తిరిగి చెల్లింపులు చేస్తున్నారని సీఎం జగన్ వెల్లడించారు.

సిఎం రేవంత్‌తో గూగుల్ వైస్ భేటీ

హైదరాబాద్,జనవరి11 : గూగుల్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ తోట గురువారం సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులపై రేవంత్‌తో చంద్రశేఖర్ చర్చించి ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు.. తెలంగాణ పౌరుల అవసరాలను తీర్చడానికి నాణ్యమైన సేవలను అందించడానికి విస్తృత సాంకేతికత, నైపుణ్యం తమ వద్ద ఉందని చంద్రశేఖర్ వివరించినట్టుగా తెలుస్తోంది. గూగుల్ మ్యాప్స్, గూగుల్ ఎర్త్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించి సాధ్యమయ్యే రహదారి భద్రతపై కూడా ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అజ్మీర్ దర్గాకు చాదర్ పంపిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్ పంపించారు. గురువారం నాడు ఢిల్లీలో ముస్లిం మత ప్రముఖులు మోదీని అతని నివాసంలో కలిశారు. అజ్మీర్ షరీఫ్ దర్గాలో సూఫీ మత గురువు మొయినుద్దీన్ చిస్తీపై కప్పేందుకు చాదర్‌ను అందజేశారు. ప్రధాని మోదీ ఏటా అజ్మీర్ దర్గాకు చాదర్ పంపిస్తారు. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివెరియాలని ప్రధాని మోదీ సందేశం ఇచ్చారు. మొయినుద్దీన్ చిస్తీ సమాధిపై చాదర్ కప్పే సమయంలో ఆ సందేశం చదువుతారు.

అయోధ్య అందరి కార్యక్రమం

కాంగ్రెస్ రాజకీయం చేయడం సరికాదు: బండి

కరీంనగర్,జనవరి11 : అయోధ్య రామయ్య అందరికీ దేవుడని.. రామ మందిర నిర్మాణం బీజేపీ కార్యక్రమం కాదని ఆ పార్టీ ఎంపీ బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇది కోట్ఆది భారీతీయులకు సంబంధించిన కార్యక్రమమని అన్నారు. ఇదేదో రాజకీయ కార్యక్రమంగా కొందరు వ్యాఖ్యానించడం దురదృష్టకరమని అన్నారు. గురువారం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ అగ్రనేతలు బహిష్కరించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. రాముడి చెంతకు రావడానికి అందరూ అర్హులేనని అన్నారు. రాజకీయంగా ముడపెట్టి కాంగ్రెస్ తన సంకుచిత ధోరణిని చాటుకుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ చెప్పిందని.. మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై విచారణ ఎందుకు జరిపించడం లేదని ప్రశ్నించారు.కేవలం మేడిగడ్డ బ్యారేజీపైనే ఎందుకు జ్యూడిషియల్ విచారణ అడుగుతున్నారని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం కోరితే సీబీఐ విచారణ జరిపించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ తీరు బీఆర్ఎస్ నేతల అవినీతిని కప్పిపుచ్చేలా ఉందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ కోరాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

సంపాదకీయం

యువత చైతన్యదీప్తిగా సాగాలి !

చాలామంది యువతలో ఆత్మస్థయిర్యం ఉండడం లేదు. ఉద్యోగం రాలేదనో..ప్రేమించిన అమ్మాయి కాదన్నదనో..చదవుకు డబ్బులు లేవనో..ఇలా ఆత్మన్యూనతతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. చిన్నిచిన్న కారణాలతో పెద్దదైన జీవితాన్ని కోల్పోతున్నారు. ఈ ప్రపంచం విశాలమైనది. చిన్నచిన్న విషయాలకు కుంగిపోతే పెద్ద లక్ష్యాలను సాధించలేం. అలాంటి వారు వివేకానందను స్ఫూర్తిగా తీసుకో వాలి. చిన్న వయసులోనే ఎన్నో విజయాలు సాధించిన ఉదాత్తమూర్తి స్వామి వివేకానంద. ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు ఆయన. నేటి యువతకు స్వామి వివేకానంద బోధనలు అనుసరణీయం. నిర్వీర్యమై, నిరాశా నిస్పృహలో కొట్టుమిట్టా డుతున్న యువత మేల్కోవాలి. భారత దేశం లోఎందరో మహానుభావులు అప్పుడప్పుడూ తలుక్కున మెరిసి జాతిని మేల్కొలిపారు. సమాజాన్ని రుజువర్తనలో పెట్టే ప్రయత్నాలు చేశారు. ఆ తరవాత వారి అడుగు జాడల్లో నడిచి దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్లిన వారూ ఉన్నారు. అలాంటి మహానుభావుల్లో స్వామి వివేకానందుడు అగ్రగణ్యుడు అని చెప్పక తప్పదు. వివేకానందుడు హిందూ సమాజ పునరుజ్జీవ నానికి, సాంస్కృతిక జాతీయవాదాన్ని శక్తిమంతం చేయటానికి చేసిన కృషి అనన్య సామాన్యం. ఆయన బోధనలు ఇప్పుడు ప్రపంచ మానవాళి అనుసరిస్తూ ముందుకు సాగుతోంది. నిరాశలో కూరుకుపోయిన నేటియువత మేల్కో వాలి. జాతిని జాగృతం చేసే బాధ్యతను తీసుకోవాల్సి ఉంది. వివేకానందుడు ఒక ఆధ్యాత్మిక వేత్త, దార్శనికుడు, సామాజిక పరివర్తకుడు. విచ్ఛిన్న కర శక్తుల ప్రాబల్యం పెరుగుతున్న క్రమంలో దేశాన్ని జాగృతం చేయాల్సిన అవసరం ఇప్పుడే ఉంది. తమకోసం..తమవారి కోసం ..ఈ దేశంకోసం వారు నడుం బిగించాల్సి ఉంటుంది. దేశాన్ని రక్షించుకో వాల్సిన అవసరం మేరకు అడుగులు వేయాలి. స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి. జాతిని జాగృతం చేసి దేశ ఐక్యతకు నడుంబిగిస్తేనే ..నవశకం ఆరంభం కాగలదని గుర్తించాలి. మహాత్ముల జీవితాలను చదవి ఉత్తేజితం కావాలి. ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు.. అంటాడు స్వామి వివేకానంద.. ఆయన మాటలన్నీ ప్రేరణకు స్ఫూర్తిగా నిలిచేవే. భారతదేశాన్ని చదవాలంటే వివేకానందుణ్ని చదివితే చాలు. రామకృష్ణ పరమహంస వద్ద నాలుగేళ్ల శుశ్రూషలో నరేంద్రుడు నేర్చుకున్న ఆదర్శాలే తరవాత అతడిని మహనీయుడిగా తీర్చిదిద్దాయి. సంపద సృష్టికర్తలైన శ్రామికులే ఈ దేశ ఆశాకిరణాలని స్వామి వివేకానంద ఆనాడే చెప్పారు. 18, 19 శతాబ్దాల్లో స్తబ్ధమైన భారతీయ సమాజాన్ని మేల్కొల్పడానికి రాజారామ్ మోహన్‌రాయ్, కేశవచంద్రసేన్, దయానంద సరస్వతి సారథ్యంలో కొనసాగిన సంస్కరణోద్యమాన్ని వివేకానందుడు గొప్ప ముందడుగు వేయించాడు. అనేక ప్రాచీన చింతనా ధోరణు లను స్ఫూర్తిగా తీసుకొని స్పష్టమైన దృక్పథంతో కార్యాచరణతో జ్ఞాన విప్లవాన్ని వివేకానందుడు ఆరంభించాడు. వ్యవస్థీకృతమైన రుగ్మతలను ఎదిరించడం, సంస్కరించడం వంటి వివేకానందుడి విప్లవా త్మక భావాలు ఇప్పటికీ అనుసరణీయంగా ఉన్నాయి. మృత ప్రాయంగా ఉన్న వ్యవస్థకు కొత్త ఊపిరిపోసి, కొత్త నెత్తురు ఎక్కించిన పునరుజ్జీవన, జాతీయోద్యమ, విప్లవోద్యమ కేంద్ర స్థానమైన బెంగాల్ మాగాణంలో ఉద్భవించిన మేధావి వివేకానందుడు. మనషిలో నిగూఢమై ఉన్న పరిపూర్ణత్వాన్ని వ్యక్తం చేయించేది విద్య అని వివేకానందుడు నిర్వచించాడు. జీవితాన్ని నిర్మించడమూ, సద్గుణ సంపన్నులైన మనుషులను రూపొందించడమూ విద్య ఆశయాలుగా ఆయన పేర్కొన్నాడు. విద్యలో సమాన అవకాశాలను కల్పించిన ప్రాచీన నలంద, తక్షశిల, విక్రమశిల, వల్లభి విద్యలయాల సుసంపన్న సంప్రదాయాన్ని పునఃప్రతిష్ఠింప చేయాలని, ప్రభుత్వము, పౌరసమాజం విద్యను అందించడమే ప్రథమ కర్తవ్యంగా చేపట్టాలని ప్రజలను చైతన్యవంతం చేశాడు. ఆ నాటి సమాజంలో వ్యవస్థీకృతమైన రుగ్మతలను ఎదిరించడం సంస్కరించడం వంటి వివేకానందుడి విప్లవాత్మక భావాలు ఇప్పటికీ ప్రాసంగికతను కలిగివున్నాయి. పునరుద్ధరణవాద, తిరోగమన, విచ్ఛిన్నకర శక్తుల, సామాజిక బాధ్యత లేని పెట్టుబడి దారీ శక్తుల ప్రాబల్యంతో పేదరికం, అశాంతి, అసహనం నెలకొన్న ప్రస్తుత సమాజాన్ని మానవత్వం వైపు మళ్ళించడానికి వివేకానందుని కృషిని కొనసాగించడమే మార్గం. దేశం పరాయిపాలన నుంచి విముక్తం అయ్యాక స్వార్థ రాజకీయ శక్తుల చేతుల్లో ఓడిపోతోంది. ఈ క్రమంలో యువత బాగా ఆలోచించాలి. పేదరికం, అశాంతి, అసహనం నెలకొన్న ప్రస్తుత సమాజాన్ని మానవత్వం వైపు మళ్ళించడానికి వివేకా నందుని కృషిని కొనసాగించడమే మార్గంగా ఎంచుకోవాలి. పేదవాని కష్టంతో పైకి వచ్చిన పాలకులు.. వారి బాగోగులను పట్టించుకోవడం లేదు. ఎప్పుడో వివేకానందుడు ఇలాంటి వన్నీ తన ప్రసంగాలతో ప్రపంచాన్ని ఉర్రూతలూగించారు. ఎంతో తత్వజ్ఞానం పొందిన స్వామి వివేకానంద మనలో ఉన్న జాడ్యాన్ని తొలగించి... ఉత్తేజితం చేసి ప్రేరణ కల్పించడానికి పుట్టిన ఓ మహాయుగకర్తగా భావించాలి. ప్రతి మతంలోను,ప్రతి సిద్ధాంతంలోను, ఎంతో కొంత మంచి వుంటుంది. సోదరప్రేమ గురించి ప్రసంగాలు మాని, ఆ ప్రేమను కార్యరూపంలో ప్రదర్శించండని పిలుపును ఇవ్వడమే కాదు.... ఆచరించి చూపాడు. వివేకానందుడు ప్రవచించిన మార్గం ఎప్పటికీ అనుసరణీయమే. దరిద్ర నారాయణసేవే పరమధర్మమని వివేకానందుడు అంటారు. మానవాళికి చైతన్య దీప్తిగా స్వామి వివేకానంద విశ్వవిఖ్యాతి పొందినాడు. కర్మ, భక్తి, రాజ, జ్ఞాన యోగాలపై ఆయన చేసిన రచనలు ఆత్మశక్తిని వెలికితీసే ఆయుధాలు. గాంధీలాంటి అహింసా మూర్తులకూ, సుభాష్ చంద్రబోస్, అరవింద్ ఘోష్, జతిన్‌దాస్ లాంటి అతివాదులకూ వివేకానందుడు స్ఫూర్తిగా నిలిచారు. అలాంటి బాటలో మనమెందుకు నడవకూడదన్న ఆలోచన చేయాలి. ప్రాచీన కాలపు గ్రీసులో సోక్రటీసు గొప్ప గురువు. ప్లేటో గొప్ప శిష్యుడు. గురువంటే రామకృష్ణుడు. శిష్యుడంటే వివేకానందుడు అలా ఉద్భవించారు. ప్రజలు విద్యకు, విజ్ఞానానికి దూరంగా మూఢవిశ్వాసాలకు ,దారుణ సాంఘిక దురాచార కబంధహస్తాల్లో నలిగి పోవడం చూడలేక చైతన్యదీప్తి రగిలించాడు.భారతీయ మూలాల నుండి నిజమైన వేదాంత దృక్పథాన్ని రూపొందించి, జాతిమత పరమైన అన్ని రకాల అధిపత్యాలను, రూపుమాపే ప్రజాస్వామిక సిద్ధాంతంగా మార్చాడు. 1893లో చికాగో నగరంలో ప్రపంచ మత సదస్సుకు హాజరై భారతీయ తత్వసారాన్ని అద్భుత రీతిలో తెలియజేసి, ప్రపంచాన్ని ఆకట్టుకున్నాడు.

యువతకు చోదశక్తిగా స్వామి వివేకానంద

చికాగో ప్రసంగంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు

స్వామితో ప్రేరణ పొందిన సిస్టర్ నివేదిత

కోల్‌కతా,జనవరి11(నినాదం న్యూస్): బలహీనతల్ని తొలగించుకో. పౌరుషాన్ని ప్రసాదించుకో. మనిషిగా మసలుకో. లే..... లెమ్ము అంటూ యువతను జాగృతం చేసిన వేదాంత భేరి స్వామి వివేకానంద. భారతదేశాన్ని ప్రేమించడమెలాగో, ఉద్ధరించడమెలాగో నేర్పిన మహనీయుడు స్వామి వివేకానంద! దేశ ప్రజలందరికి ఆత్మవిశ్వాసం క్రియా శూరత్వం కావాలి. ఈ అవసరం నాకు స్పష్టంగా కనిపిస్తుంది అని నొక్కి చెప్పారు. భగవంతుడి పట్ల నమ్మకం లేనివాడు నాస్తికుడు అనేది ఒకప్పటి మాట. వివేకానందుడు గొప్ప తాత్వికుడు. అతని ముఖ్య బోధనల ప్రకారం అద్వైత వేదాంతం తత్త్వ శాస్త్రములోనే కాకుండా, సామాజికంగా రాజకీయంగా కూడా ఉపయోగపడుతుంది. అందుకే ఆయన చికాగో సర్వమత సమ్మేళనంలో చేసిన ప్రసంగం నేటికీ చిరస్మరణీయంగా నిలిచిపోయింది. మహోన్నతమైన ఆదర్శం ఎన్నుకుని నీ జీవితాన్ని మలుచుకోవాలని అంటాడు. భారతదేశ ఘనతను వర్ణిస్తూ ఆయన ఒక్కడే తన ప్రసంగం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పాడు. విశాలమై అనంత విస్తృతిని పొంది తోటి మానవ జాతినే కాక పశుపక్ష్యాదులతో సహా సమస్త ప్రాణికోటి చేత సర్వజగత్తు ఉచ్చనీచం లేకుండా తనతోనే ఉన్నట్లు భావించాలని అంటారు. సరిగ్గా గీతోపదేశంలో శ్రీకృష్ణ పరమాత్ముడు బోధనలను ఆయన తన వాక్యాల్లో సూటిగా చెప్పారు. మనిషిలో అహం తగ్గి, ఇతరులను ప్రేమించాలన్న భారతీయ ఐతిహ్యాలకు ప్రతీకగా వివేకానందుడి ఉపన్యాసాలు ప్రేరణగా నిలిచాయి. అందరు తనవారనుకుంటేనే నిజమైన స్వేచ్ఛ లభిస్తుందనే వేదాంత తత్వానికి చెందిన వ్యక్తి వివేకానందుడు. ఆయన బోధనలు, అనుసరించిన మార్గాలు నేటికీ యువతకు ప్రేరణగా నిలుస్తాయి. పిరికితనానికి మించిన మహాపాపం ఇంకోటి లేదు. ఒక దెబ్బతింటే రెట్టింపు ఆవేశంతో పది దెబ్బలు కొట్టాలి, అప్పుడే మనిషినని అనిపించుకొంటావు. పోరాడుతూ చనిపోయినా ఫర్వాలేదు. కాని పోరాటం అవసరం అంటాడు. ఆత్మవిశ్వాసం లేకపోవడం అనేది క్షమించరాని నేరం. గొప్ప వ్యక్తుల జీవతాలన నిశితంగా పరిశీలిస్తే వారిని నడిపించింది ఆత్మవిశ్వసమేనని తెలుస్తుంది. ప్రేమ... డబ్బు... జ్ఞానం.. చదువు... దేనికోసమైనా తపనపడుతూ పిచ్చివాడై పోయేవాడికి అది తప్పకుండా దొరుకుతుందంటాడు. అందుకోసం మనం ఉడుంపట్టు లాంటి పట్టుదల, సంకల్ప బలం, శ్రమించే తత్వం కనబర్చాలని ఉద్బోధించాడు. అతడి జీవితంపై రామకృష్ణ పరమహంస ప్రభావం ఎంతగానో ఉంది. సామాన్యుడిగా ఉన్న నరేంద్రుడు వివేకానందుడిగా మారడానికి గురువుగా రామకృష్ణ పరమహంస ఎంతగానో ప్రభావితం చేస్తాడు. జీవితంలో గురువు అవసరం ఎంతగా ఉంటుందో పరమహంస వల్ల తెలుస్తుంది. పేదవారి సేవతో భగవంతుని సేవ అనే పదాన్ని ప్రతిపాదించి అది వివేకానందుడికి బోధించడం వల్లనే ఇవాళ రామకృష్ణ ఆశ్రమాలు సేవలో తరిస్తున్నాయి. వ్యక్తిగత మోక్షం పై వ్యామోహం కూడా వదిలివేసి, ఇతరులను బంధవిముక్తులను చెయ్యడమే మనిషికి జ్ఞానోదయము అని నమ్మిన మనిషి రామకృష్ణ పరమహంస. అదే వేద వాక్కుగా జీవించి దరిద్ర నారాయణులకు సేవచేయడమే పరమౌషధమని నమ్మిన వ్యక్తి వివేకానందుడు. వేదాంత సారాన్ని ఒక్కముక్కలో రామకృష్ణుడు చేసిన బోధనలు వివేకానందుడి గతిని మార్చాయి. అందుకే స్వామి వివేకానందను కలుసుకొని, ఆయన సాంగత్య భాగ్యం పొందిన విషయాలను ఘనంగా చాటారు సిస్టర్ నివేదిత. ఆయన ప్రభావం పాశ్చాత్యదేశాల వైఖరినే ఆమూలాగ్రం మార్చివేసి ఉంటుందని సోదరి నివేదిత వ్రాసింది. పాశ్చాత్య దేశాలకు మాత్రమే కాదు, భారతదేశానికి మాత్రమే కాదు, ప్రపంచానికే అన్వయించే భావన స్వామిది. స్వామి వివేకానంద అమృత వాక్కులు నిత్యసత్యాలు.

వైసీపీకి షాకుల మీద షాకులు

విజయవాడజనవరి11 (నినాదం న్యూస్): వైసీపీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఒకరి తర్వాత ఒకరు జగన్ కు బై బై చెప్పేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తమకు టికెట్ దక్కదని నిర్ధారణకు వచ్చిన నేతలు వైసీపీని వీడేందుకే మొగ్గు చూపుతున్నారు. తమకు ఏ పార్టీ టికెట్ ఇస్తామంటే ఆ పార్టీ వైపే ఆసక్తి చూపిస్తున్నారు. తెలుగుదేశం, జనసేన, కాంగ్రెస్ పార్టీల నేతలకు టచ్ లోకి వెళ్తున్నారు. కృష్ణా జిల్లాలో అధికార పార్టీకి ఊహించని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఒకరి తర్వాత ఒకరు జగన్ కు జలక్ ఇస్తున్నారు. మొన్న పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి, నేడు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి. టీడీపీ, జనసేన, కాంగ్రెస్ నేతలతో టచ్ లోకి వెళ్లారు. తిరువూరు నుంచి వైసీపీ తరపున గెలుపొందిన రక్షణనిధికి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చేది లేదని సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పేసినట్లు తెలుస్తోంది. తిరువూరు నుంచి రెండు సార్లు గెలుపొందిన తనకు టికెట్ నిరాకరించడంపై ఎమ్మెల్యే రక్షణనిధి ఆగ్రహంతో రగిలిపోతున్నట్లు సమాచారం. తన స్థానంలో మరొకరికి సీటు ఇస్తానని చెప్పడంతో...రక్షణనిధి పక్కచూపులు చూస్తున్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ, జనసేన, కాంగ్రెస్ నేతలకు టచ్ లోకి వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. తిరువూరు అసెంబ్లీ టికెట్ ఇస్తే పార్టీలోకి వచ్చేందుకు సిద్ధమని...పక్క పార్టీ నేతలకు సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వైసీపీ నుంచి రక్షణనిధికి దారుమూసుకుపోయాయని, అందుకే ఆయన పక్క పార్టీ నేతలకు టచ్ లోకి వెళ్లారని జోరుగా చర్చ నడుస్తోంది. పార్టీలోనే ఉండాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దూతలను..రక్షణనిధి వద్దకు రాయబారం పంపారు. పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ అయోధ్య రామిరెడ్డి, మర్రి రాజశేఖర్ చర్చలు జరిపినప్పటికీ...రక్షణనిధి మాత్రం పార్టీలో కొనసాగేందుకు నిరాకరించినట్లు తెలుస్తోంది. పార్టీలో కొనసాగాలంటే తిరువూరు అసెంబ్లీ టికెట్ ఇవ్వాల్సిందేనని, లేదంటే మరోపార్టీ చూసుకుంటానంటూ తెగేసి చెప్పినట్లు సమాచారం. వైసీపీ మూడో జబితా విడుదల చేసిన తర్వాత మరింత మంది నేతలు రాం రాం చెప్పేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సర్వేల పేరుతో సిట్టింగ్ ఎమ్మెల్యేలను పక్కన పెట్టేస్తున్నారు. వ్యతిరేకత ఉందని, గెలిచే అభ్యర్థులకే టికెటు ఇస్తున్నామని చెబుతున్నారు. దీన్ని జీర్ణించుకోలేని సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీలు... వైసీపీ గుడ్ బై చెప్పేస్తున్నారు. నలుగురు వైసీపీ ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు ఇప్పటికే జగన్ కు దూరమయ్యారు. నలుగురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ సీ రామచంద్రయ్య తెలుగుదేశం పార్టీలో చేరితే... ఎమ్మెల్సీ వంశీకిష్ణ యాదవ్ జనసేన తీర్థం పుచ్చుకున్నారు. అదే దారిలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు కూడా ఉన్నారు. కొందరు ఇప్పటికే పక్క పార్టీ నేతలతో సంప్రదింపులు జరిపారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి...కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి రఘువీరారెడ్డిని కలిశారు. వచ్చే ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు రెడీ అవుతున్నారు. జగన్ సోదరి షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో...హస్తం పార్టీకి ఊపు వచ్చింది. పాతకాపులంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు.

భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు రూపం స్వామి వివేకానంద

ఓ ధీర హృధయుడా,పట్టు సడలనివ్వకు,చిరుమబ్బు మరుగులో సూర్యుడే ధాగినా,కారు చీకటిలో స్వర్గమే మునిగినా,ఓ ధీర హృదయు డా సడలనివ్వకు పట్టు ,వరియించుగా నిన్ను విజయమే తప్పక...ఈ మాటలు అన్నది ఎవరో కాదు మన దేశం లో పుట్టి మనసంస్కృతి,సాంప్రదాయమ మూలను విదేశాలలో ప్రచారం చేసి గొప్ప వ్యక్తిగా చరిత్ర కెక్కిన మన భారతీయులు,స్వామి వివేకానంద.స్వామీ వివేకానంద జనవరి 12, 1863 న జన్మించాడు. ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి. ఇతని పూర్వ నామం నరేంద్ర నాథ్ దత్తా. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు. హిందూ తత్వ చరిత్ర, భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి. రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు.

స్వామి వివేకానంద ముక్యమయిన సూక్తులుబీ

1.రోజుకు ఒక్కసారైన మీతో మీరు మాట్లాడుకొండి లేకపోతే ఒక అద్భుతమైన వ్యక్తితో మాట్లాడే అవకాశాన్ని కోల్పోతారు.

2. నీ వెనుక ఏముంది%్రా%ముందే ముంది%్రా% అనేది నీకనవసరం నీలో ఏముంది అనేది ముఖ్యం.

3. మిమ్మల్ని బలవంతులుగా చేసే ప్రతి ఆశయాన్ని స్వీకరించండి, బలహీనపరిచే ప్రతి ఆలోచననూ తిరస్కరించండి.

4. ఒక్క క్షణం సహనం కొండంత ప్రమాదాన్ని దూరం చేస్తే ఒక్క క్షణం అసహనం మొత్తం జీవితాన్ని నాశనం చేస్తుంది.

5. జీవితంలో ధనం కోల్పోతే కొంత కోల్పోయినట్టు కానీ వ్యక్తిత్వం కోల్పోతే సర్వస్వం కోల్పోయినట్టే.

6. ఏ పరిస్థితులలో ఉన్నా నీ కర్తవ్యం నీకు గుర్తుంటే జరగవలసిన పనులు అవే జరుగుతాయి.

7. ఉత్సాహంతో శ్రమించడం, అలసటను ఆనందంగా అనుభవించడం, ఇది విజయాన్ని కాంక్షించే వారి ప్రాథమిక లక్షణాలు.

8. విజయం కలిగిందని విర్రవీగకు, అపజయం కలిగిందని నిరాశపడకు. విజయమే అంతం కాదు, అపజయం తుది మెట్టు కాదు!!!

9. తనను తాను చిన్నబుచ్చుకోవడం అన్ని ఇతర బలహీనలకంటే పెద్ద బలహీనత, తనను తాను ద్వేషించుకోవడం మొదలుపెట్టిన వ్యక్తికి పతనం తప్పదు.

10. లేవండి ! మేల్కొండి ! గమ్యం చేరే వరకు విశ్రమించకండి.

11.పట్టు వదలకుండా చేసే ప్రయత్నం చివరకు విజయం ని చేకూరుస్తూ వుంది.ఒక్క రోజులో దేనినీ సాధించలేము . 12.మతం లోను,మిగతా విశయాలలాగ ,మిమ్మల్ని బలహీనులుగ చేసే సమాస్థ విశయాలను పరిత్యజించండి.వాని జోలికి వెల్లకండి.

13.సత్యం ని త్రికరణ శుద్ధి గా నమ్మితే విజయం ఖాయం.నెమ్మది గా అయిన సరే,మనం జయించి తీరుతాము.

14. పవిత్రులు,మంచి వారు అయిన వ్యక్తుల చెంతకు దు క్క%శీ% ఎన్నటికి చేరధు. 15.అధికార వాంఛ ..అసూయ ఈ రెండు విషయాల గూర్చి జాగ్రత్త పడండి. వారు ఎన్నో సూక్తులు చెప్పి అందరిలో మార్పు కోసం ప్రయత్నం చేసారు.వారి జన్మ ధినమును జాతీయ యువజన దినోత్సవం గా జరుపుంటారు.వారి జయంతిని జరుపుకుంధాం.స్వామీ వివేకానంద స్ఫూర్తి తో ముందుకు వెలుధాం.

కామిడి సతీష్ రెడ్డి
జయశంకర్ భూపాలపల్లి జిల్లా
9848445134
తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

యువతకు మార్గదర్శి స్వామి వివేకానంద

భారతదేశ ఖ్యాతిని భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పి భారతదేశంలోనూ ప్రాచీన ప్రాచీన సంస్కృతి కలిగిన దేశాల్లోనూ తన గురువు మీదుగా రామకృష్ణ మిషన్ రామకృష్ణ మఠాలను స్థాపించి సమాజ సేవకు అంకితం చేసి యువత స్ఫూర్తిగా మార్గదర్శకుడిగా మహోన్నత వ్యక్తిగా నిలిచిన భారతదేశ మహా పురుషులు స్వామి వివేకానంద .భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించే సామర్థ్యం యువశక్తికే ఉందని, ఈ దేశాన్ని నిరంతరం అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలిపే బాధ్యత యువతదేనని ప్రగాఢంగా విశ్వసించిన వివేకానందుడు కేవలం ఉపదేశాలకే పరిమితం కాలేదు. నమ్మిన సిద్ధాంతం కోసం తన జీవితాన్ని అంకితం చేసి అందరికీ స్ఫూర్తిదాతగా నిలిచారు. సంస్కృతి, సాంస్కృతిక వారసత్వమే భారతదేశానికి ఘనమైన ఆస్తులని భావించిన ఆయన ఎక్కడికి వెళ్లినా యువత బాధ్యతను గుర్తుచేసేవారు. దేశాన్ని ప్రగతిదారిలో నడిపించడం యువత వల్లే సాధ్యపడుతుందని ఆయన తన ఉపన్యాసాల్లో ప్రముఖంగా పేర్కొనేవారు. స్వశక్తితో, సొంత ఆలోచనలతో ముందుకు సాగితే యువతకు అసాధ్యమంటూ ఏదీ ఉండదని ఆయన హితబోధ చేసేవారు. యువశక్తికి ఉన్న ప్రాముఖ్యతను భారత్ మాత్రమే కాదు, ప్రపంచం యావత్తూ గుర్తించాలని వివేకానంద ఎలుగెత్తి చాటేవారు. తరాలు గడిచినా ఆయన మాటలు అనుసరణీయం, ఆచరణీయం గనుకనే యువశక్తి ప్రాధాన్యతను గుర్తిస్తూ మన దేశంలో ఏటా వివేకానందుడి జయంతిని (జనవరి 12) 'జాతీయ యువజన దినం'గా పాటిస్తున్నారు. యువత కోసం ఆయన ప్రవచించిన సూక్తులు, చేసిన బోధలు వివిధ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విశేష ప్రాచుర్యం పొందాయి. 'ఆధునిక భారత్'ను ఆకాంక్షించిన వివేకానందుడు చూపిన మార్గంలో యువత పయనించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం 'జాతీయ యువజన దినం' సందర్భంగా అనేక కార్యక్రమాలను చేపడుతోంది. 'స్వామి వివేకానంద'గా ప్రఖ్యాతి పొందిన నరేంద్రనాథ్ దత్తా 1863 జనవరి 12న కలకత్తాలో జన్మించారు. ఆధ్యాత్మికత వైపు ఆకర్షితుడైనప్పటికీ ఆయన సనాతనుడు కాదు, ఆధునిక భావాలనూ తనలో రంగరించుకున్నారు. మతం కంటే మానవత్వం గొప్పదని నమ్మారు. ఆయనను కేవలం 'హిందూ సన్యాసి'గానే చూడనక్కర్లేదు.. ఏ జాతి అయినా సంస్కృతి, సాంస్కృతిక పునాదులపైనే నిలుస్తుందని, ఆధునికతను సంతరించుకుంటేనే అభివృద్ధి సాధ్యమని వివేకానందుడు చెప్పేవారు. భవిష్యత్ నిర్దేశకులైన యువత సన్మార్గంలో పయనించాలని పరితపించేవాడు. అందుకే వివేకానందుడి జయంతిని 'జాతీయ యువజన దినం'గా నిర్వహించాలని 1984లో అప్పటి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఫలితంగా 1985 నుంచి ఏటా జనవరి 12న 'జాతీయ యువజన దినం' పాటిస్తున్నారు. వివేకానందుడి జీవితం, ఆయన ఆలోచనలు యువతకు స్ఫూర్తి కావాలన్న లక్ష్యంతోనే యువజన దినోత్సవాన్ని దేశం నలుచెరగులా నిర్వహిస్తున్నారు. యువత తమ శక్తిసామర్థ్యాలపై అవగాహన పెంచుకోవడం, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని దేశాన్ని ముందుకు నడిపించడంలో భాగస్వామ్యం కావడం యువజన దినోత్సవం లక్ష్యం. దేశవ్యాప్తంగా రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్‌తో పాటు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో జాతీయ యువజన దినాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు, దేశభక్తి గీతాలాపనలు, వ్యాసరచన, వక్తృత్వ, సంగీతం పోటీలు, క్రీడలు, సదస్సులు, చర్చాగోష్ఠులను ఏర్పాటు చేయడం ఆనవాయితీగా మారింది. మన సంస్కృతి, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడతామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞలు చేయిస్తారు. ఉత్తరప్రదేశ్‌లో తొలిసారిగా ఈ ఏడాది 'మిషన్ భారతీయం' పేరుతో వివిధ వర్గాల వారికోసం రెండు రోజుల ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. 'బస్తీ యువ మహోత్సవ్' పేరిట వాడవాడలా జరిగే వేడుకల్లో ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు వివిధ కార్యక్రమాలను జరుపుతున్నాయి. కోల్‌కతలోని రామకృష్ణ మఠంలో శారదాదేవి, రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, స్వామి రామకృష్ణానంద విగ్రహాల వద్ద మంగళవారం తెల్లవారుజామున జరిగే పూజలతో ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. వివేకానంద విగ్రహం వద్ద ప్రముఖులు పుష్పాంజలి సమర్పిస్తారు. యువత సన్మార్గంలో నడుస్తూ, తమ నైపుణ్యాలను గుర్తిస్తూ దేశాన్ని ముందుకు నడిపించేందుకు సన్నద్ధం కావాలని గుర్తుచేయడమే 'జాతీయ యువజన దినం' లక్ష్యం.

నరేష్ నాయక్ జాటోత్
లెక్చరర్ ఇన్ పొలిటికల్ సైన్స్
నల్గొండ(8247887267)

వివేకానంద స్ఫూర్తితో రామకృష్ణ మఠం

విద్యారంగంలో ఎందరికో ఆదర్శం స్వామి బోధమయానంద వెల్లడి

హైదరాబాద్ : మానవుని నైతిక, ధార్మిక ప్రవర్తనే కీలకమని వివేకానందుడు చెప్పారు. యువతను జాగృతం చేసి, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి ముందుకు నడిపిన వారిలో స్వామి వివేకానంద అగ్రగణ్యుడు. యువత రాన్ని ప్రేరేపించిన మహాశక్తి, గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని హైదరాబాద్ రామకృష్ణమఠం స్వామి బోధమయానంద అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ రామకృష్ణ మఠం ఇప్పుడు విద్యార్థులకు ఆలంబనగా నిలిచింది. ఎన్నో రంగాల్లో శిక్షణ ఇస్తున్నారు. ఇంగ్లీష్‌తో పాటు ప్రపంచ భాషల్లో ఇక్కడ ఉచిత శిఓణ పొందే వీలుంది. అనేక రంగాల్లో కోర్సులను ప్రవేశ పెట్టి యువతను సన్మార్గంలో నడిచేలా చేస్తున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు ఇప్పుడు విదేశాల్లో స్థిరపడ్డారు. పతనం నుంచి ఈ ప్రపంచాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి వివేకానందుడు ప్రపంచాన్ని చైతన్యవంతం చేయటానికి ప్రయత్నించారు. విలువల దార్శనికతతో సమాజాన్ని ఉన్నతస్థితికి తీసుకానిపోలేకపోతే భౌతిక సంపద తెచ్చిపెట్టే ప్రగతి పతనం వైపు దారితీస్తుంది. అందుకే భౌతికవాదానికి కొనసాగింపుగా ఆధ్యాత్మికత అవసరమని వివేకానంద భావించారని వివరించారు. మన మత వ్యవస్థలను హేతుబద్ధమైన, చైతన్యశీలమైన వేదాంతపు తర్కంతో విప్లవీకరించారు.అందుకే వివేకానందుడు చోదక శక్తిగా నిరంతరం యువతకు మేలుకొలుపుగా ఉంటాడు. గొప్ప అవకాశాలే వస్తే ఏమి చేతకాని వారు కూడా ఏదో గొప్ప సాధించవచ్చు. కానీ ఏ అవకాశాలూ లేనప్పుడు కూడా ఏదైనా సాధించాలనే పట్టుదల ఉన్నవారే గొప్పవారు కాగలుగుతారు. ఇలాంటి కోవలోకి వివేకానంద వస్తారు.

కాంగ్రెస్‌లో అప్పుడే కుమ్ములాట

హామీలు నెరవేర్చే పరిస్థితి లేదు: కడియం

బిఆర్ఎస్‌ను టిఆర్ఎస్‌గా మార్చాల్సిందేనా?

హైదరాబాద్,జనవరి11 : కాంగ్రెస్ పార్టీలో అప్పుడే కుమ్ములాటలు మొదలయ్యాయని మాజీమంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తానే రెండో స్థానం అంటున్నాడు. 2028లో బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సీఎం పదవి రాలేదని ఆయన భార్య వాపోతున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా మారిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ 420 హామీలు నెరవేర్చే పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్‌లో కేటీఆర్, హరీశ్ రావు కృష్ణార్జునులని స్పష్టం చేశారు. కార్యకర్తలకు అగ్ర నాయకత్వం అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. దళితబంధు పథకాన్ని ఆపటం సరికాదని హితవు పలికారు. ఇప్పటికైనా లబ్దిదారులకు పథకాన్ని వర్తింపజేయాలని ఆయన సూచించారు. హామీలు నెరవేర్చే పరిస్థితి ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదిలావుంటే తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పాటైన టిఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి) పార్టీ పేరును మార్చడంపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారిన తెలుస్తోంది. బిఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) పార్టీ పేరును తిరిగి టిఆర్ఎస్ మార్చాలని సూచించారని అంటున్నారు. పార్టీ అంతర్గత సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. కార్యకర్తలంతా అందుబాటులో ఉండి పార్టీని బలోపేతం చేసి పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ఎన్నికలకు ముందు, కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి అడుగు పెట్టాలనే నేపథ్యంలో జాతీయ ఫ్రంట్‌లో మరింత ఆకర్షణను కలిగి ఉండటానికి టిఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి) పార్టీకి బిఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) అని పేరు పెట్టారు. కానీ యాదృచ్ఛికంగా, జాతీయ రాజకీయాలు కలలు కన్న పార్టీ తెలంగాణలోనే అధికారాన్ని కోల్పోయింది. ఇప్పుడు ఆ పార్టీని టీఆర్ఎస్‌గా మార్చాలని బీఆర్ఎస్ నుంచి అంతర్గతంగా కలకలం రేగుతోంది. వచ్చే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిఆర్ఎస్ క్యాడర్ స్థానిక నాయకత్వాలతో వరస సమావేశాలు నిర్వహిస్తోంది. సమావేశానికి అధ్యక్షత వహించిన బిఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభిప్రాయాన్ని సేకరించి పార్టీ ఉన్నతాధికారులకు తెలియజేశారు. బిఆర్ఎస్‌ను తిరిగి టిఆర్ఎస్‌లోకి మార్చాలనే డిమాండ్ పెరుగుతోందని కడియం హైకమాండ్‌కు తెలిపినట్లు సమాచారం. ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని కూడా చెప్పాడు. తెలంగాణ రాష్ట్ర సమితి స్థానికంగా పాతుకుపోయిందని కడియం మీడియాతో పేర్కొన్నారు.

దళితబంధు కోసం కొందరి ఆందోళన

నిజామాబాద్,జనవరి11 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెలరోజుల్లోనే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నదిని బిఆర్ఎస్ విమర్శిస్తోంది. ఈ క్రమంలో కొందరు దళితబంధు కోసం అంటూ దర్నాకు దిగారు. గత ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. అ దళితుల అభ్యున్నతి కోసం తీసుకొచ్చిన పథకాన్ని రద్దు చేయొద్దని డిమాండ్ చేశారు. గతంలో మంజూరైన యూనిట్లకు పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ పథకం ద్వారా ఎంతోమంది దళితులు ఆర్థికంగా బాగుపడ్డారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దళితబంధు పథకం అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో దళిత సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నాయని అంటున్నారు. అయితే ఇదంతా బిఆర్ఎస్ ప్రోద్బలంతో జరిగిందని స్థానికులు విమర్శిస్తున్నారు.

రెండు ఎమ్మెల్సీలకు నోటిఫికేషన్ జారీ

హైదరాబాద్,జనవరి11 : తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. గురువారం ఉదయం అసెంబ్లీ కార్యాలయం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీలకు విడివిడిగా నోటిఫికేషన్ జారీ అయ్యింది. నేటి నుంచి ఈనెల 18 వరకు నామినేషన్‌లకు గడువు. ఈనెల 22న నామినేషన్‌ల ఉపసంహరణకు చివరి తేదీగా నిర్ణయించారు. జనవరి 29న ఎన్నికలు జరుగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నిక జరుగనుంది. పోలింగ్ ముగిసిన తర్వాత అదే రోజు సాయంత్రం కౌంటింగ్.. ఫలితం వెలువడనుంది. కాగా.. స్టేషన్ ఘన్‌పూర్ నుంచి కడియం శ్రీహరి, హుజూరాబాద్ నుంచి పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. దీంతో ఇద్దరు ఎమ్మెల్సీ స్థానాలకు రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్ ఈ రెండు స్థానాలను గెల్చుకునే అవకాశం ఉంది. అయితే ఎవరిని పోటీలోకి దింపుతారన్నది చూడాలి. పలువురు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. జగ్గారెడ్డి, షబ్బీర్ అలీ తదితరులు ప్రయత్నంలో ఉన్నారు.

తెలంగాణ బిజెపికి మరో షాక్

పార్టీని వీడిన యువనేత విక్రమ్ గౌడ్

హైదరాబాద్,జనవరి11 : పార్లమెంట్ ఎన్నికల ముందు తెలంగాణ బీజేపీకి పెద్ద షాక్ తగిలింది. బీజేపీకి మాజీమంత్రి ముకేష్ గౌడ్ కుమారుడు, యువనేత విక్రమ్ గౌడ్ రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను.. పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి లేఖ రాశారు. పార్టీలో కొత్త వారిని అంటరాని వారుగా చూస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. క్రమశిక్షణకు మారు పేరంటూ పెద్ద నాయకులు కొట్టుకుంటుంటే చోద్యం చూస్తున్నారని విమర్శలు గుప్పించారు. పార్టీ కోసం ఏమీ ఆశించకుండా పని చేసినా గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. ఏదో ఒక గ్రూప్ రాజకీయాలలో ఉంటేనే పార్టీలో మనుగడ అని చెప్పుకొచ్చారు. ప్రజాబలం లేని వారికి పెద్దపీట వేసి వారి కింద పనిచేయాలని చెబుతున్నారన్నారు. ఎన్నికల్లో ఓటమికి ఎవరు బాధ్యత తీసుకోలేదని లేఖలో విక్రమ్‌గౌడ్ పేర్కొన్నారు.

నగర శివారులో భారీగా గంజాయి పట్టివేత

హైదరాబాద్,జనవరి11 : హైదరాబాద్ శివారులో భారీగా గంజాయి పట్టుబడింది. గురువారం ఉదయం అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు ట్రావెల్స్ బస్సుల్లో తరలించేందుకు ప్రయత్నించిన 30 కేజీల గంజాయిని గుర్తించిన అదికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎనిమిది మంది గంజాయి గ్యాంగ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో అందరూ యువకులే ఉన్నారు.ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు తీసుకొస్తున్నారని, హైదరాబాద్ లో గంజాయిని డోర్ డెలివరీ చేసేందుకు ఎ÷-లాన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులపై కేసు నమోదుచేసి దర్యాప్తు విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు

కోమటిరెడ్డి, హరీష్‌లకు షర్మిల ఆహ్వానం

కొడుకు పెళ్లికి రావాలని పత్రికలు అందచేత

హైదరాబాద్,జనవరి11 : కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిలా రెడ్డి తనయుడు వైఎస్ రాజారెడ్డి నిశ్చితార్థం ఈనెల18న, ఫిబ్రవరి 17న వివాహం జరగనున్న విషయం తెలిసిందే. దీనికి షర్మిల కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. అలాగే ప్రముఖులకు స్వయంగా ఆహ్వాన పత్రాలు అందచేస్తున్నారు. ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ తమిళసైకి ఆహ్వానాలు అందించారు. అలాగే షర్మిల తెలుగు రాష్ట్రాల్లోని పలువురు రాజకీయ ప్రముఖులను పెళ్లికి ఆహ్వానిస్తున్నారు. ఈ క్రమంలోనే షర్మిల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహానికి కుటుంబ సమేతంగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ వివాహ ఆహ్వాన పత్రిక అందించారు. అలాగే మాజీ మంత్రి,సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుని సైతం షర్మిల ఆయన నివాసంలో కలిశారు. తన కుమారుడి వివాహానికి కుటుంబ సమేతంగా వచ్చి ఆశీర్వదించాలని కోరారు.

వైసీపీకి షాకుల మీద షాకులు

తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి తిరుగుబాటు

విజయవాడ,జనవరి11 : వైసీపీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఒకరి తర్వాత ఒకరు జగన్ కు బై బై చెప్పేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తమకు టికెట్ దక్కదని నిర్ధారణకు వచ్చిన నేతలు వైసీపీని వీడేందుకే మొగ్గు చూపుతున్నారు. తమకు ఏ పార్టీ టికెట్ ఇస్తామంటే ఆ పార్టీ వైపే ఆసక్తి చూపిస్తున్నారు. తెలుగుదేశం, జనసేన, కాంగ్రెస్ పార్టీల నేతలకు టచ్ లోకి వెళ్తున్నారు. ముఖ్యంగా కృష్ణా జిల్లాలో అధికార పార్టీకి ఊహించని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఒకరి తర్వాత ఒకరు జగన్ కు ఝలక్ ఇస్తున్నారు. మొన్న పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి, నేడు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి. టీడీపీ, జనసేన, కాంగ్రెస్ నేతలతో టచ్ లోకి వెళ్లారు. తిరువూరు నుంచి వైసీపీ తరపున గెలుపొందిన రక్షణనిధికి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చేది లేదని సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పేసినట్లు తెలుస్తోంది. తిరువూరు నుంచి రెండు సార్లు గెలుపొందిన తనకు టికెట్ నిరాకరించడంపై ఎమ్మెల్యే రక్షణనిధి ఆగ్రహంతో రగిలిపోతున్నట్లు సమాచారం. తన స్థానంలో మరొకరికి సీటు ఇస్తానని చెప్పడంతో...రక్షణనిధి పక్కచూపులు చూస్తున్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ, జనసేన, కాంగ్రెస్ నేతలకు టచ్ లోకి వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. తిరువూరు అసెంబ్లీ టికెట్ ఇస్తే పార్టీలోకి వచ్చేందుకు సిద్ధమని...పక్క పార్టీ నేతలకు సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వైసీపీ నుంచి రక్షణనిధికి దారుమూసుకుపోయాయని, అందుకే ఆయన పక్క పార్టీ నేతలకు టచ్ లోకి వెళ్లారని జోరుగా చర్చ నడుస్తోంది. పార్టీలోనే ఉండాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దూతలను..రక్షణనిధి వద్దకు రాయబారం పంపారు. పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ అయోధ్య రామిరెడ్డి, మర్రి రాజశేఖర్ చర్చలు జరిపినప్పటికీ...రక్షణనిధి మాత్రం పార్టీలో కొనసాగేందుకు నిరాకరించినట్లు తెలుస్తోంది. పార్టీలో కొనసాగాలంటే తిరువూరు అసెంబ్లీ టికెట్ ఇవ్వాల్సిందేనని, లేదంటే మరోపార్టీ చూసుకుంటానంటూ తెగేసి చెప్పినట్లు సమాచారం. వైసీపీ మూడో జబితా విడుదల చేసిన తర్వాత మరింత మంది నేతలు రాం రాం చెప్పేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సర్వేల పేరుతో సిట్టింగ్ ఎమ్మెల్యేలను పక్కన పెట్టేస్తున్నారు. వ్యతిరేకత ఉందని, గెలిచే అభ్యర్థులకే టికెటు ఇస్తున్నామని చెబుతున్నారు. దీన్ని జీర్ణించుకోలేని సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీలు... వైసీపీ గుడ్ బై చెప్పేస్తున్నారు. నలుగురు వైసీపీ ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు ఇప్పటికే జగన్ కు దూరమయ్యారు. నలుగురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ సీ రామచంద్రయ్య తెలుగుదేశం పార్టీలో చేరితే... ఎమ్మెల్సీ వంశీక్రిష్ణ యాదవ్ జనసేన తీర్థం పుచ్చుకున్నారు. అదే దారిలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు కూడా ఉన్నారు. కొందరు ఇప్పటికే పక్క పార్టీ నేతలతో సంప్రదింపులు జరిపారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి...కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి రఘువీరారెడ్డిని కలిశారు. వచ్చే ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు రెడీ అవుతున్నారు. జగన్ సోదరి షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో...హస్తం పార్టీకి ఊపు వచ్చింది. పాతకాపులంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు.

సరిహద్దు జిల్లాల్లో పందాల జోరు

అటువైపు నుంచి వచ్చి ఇక్కడ ఏర్పాట్లు

ఖమ్మం,జనవరి11 : ఏటాజిల్లాలో కోడిపందాల నిర్వహణ ఏటా చాటుమాటుగా సాగుతూనే ఉన్నాయి. పండుగ వాతావరణంలో కోడిపందాలు, పేకాట నిర్వహిస్తుంటారు. ఆంధ్రాలో సంప్రదాయం పేర సాగే ఈ సంస్కృతి తెలంగాణకు పాకగా రానురాను రెండు జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో దీనికి పెట్టింది పేరుగా నిలుస్తున్నాయి. ఖమ్మం,భద్రాద్రి జిల్లాల్లో ఆంధ్రాను ఆనుకుని ఉన్న కొన్ని ప్రాంతాల్లో పక్షం రోజుల నుంచి పండుగ ప్రారంభమైతే ఇక్కడ మాత్రం నెలరోజుల ముందు నుంచే ఆరంభమవుతుంది. పోలీసులు వీటిని నిలువరించినా ఉమ్మడి ఖమ్మం జిల్లాను ఆనుకొని ఉన్న ఆంధ్రా సరిహద్దు గ్రామాల్లో నిర్వహించు కోవడానికి రెండు రాష్ట్రాలకు చెందిన కొందరు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు జిల్లాల్లో కోడిపందాలను నిలువరించినా పందెంరాయుళ్లు సరిహద్దున ఉన్న ఏపీ గ్రామాల్లో వీటి నిర్వహణకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రత్యేకంగా స్థావరాలు ఏర్పాటు చేసుకుని పోలీసులు వచ్చే సమాచారాన్ని ముందుగానే అందుకునేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటున్నారు. పందాల మాటున జరిగే పేకాటలో ఇళ్లు, ఒళ్లు గుల్ల చేసుకొంటున్నారు. కోడిపందాల నిర్వహణలో ఏటా కోట్ల రూపాయాలు చేతులు మారుతుంటాయి. కేవలం అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లోని సరిహద్దు ప్రాంతాల్లో జరిగే పందాల్లో పెద్ద ఎత్తున పందాలు కాస్తుంటారు. కోడిపందాల నిర్వహణకు జిల్లాలో ఏర్పాట్లు ముమ్మరం అయ్యాయి. పోలీసుల అనుమతులు లేకున్నా పందాలు జరిపేందుకు సిద్ధమయ్యారు. ఎవరికి వారు చాటుమాటు ఏర్పాట్లు చేసుకుంటూనే ఉన్నారు. ఏటా పోలీసులు దాడులు చేస్తున్నా పందెం రాయుళ్లు మాత్రం ఆగడం లేదు. ఇప్పటికే పల్లెల్లో అడపాదడపా చిన్న పందాలు చాటుమాటుగా వేస్తుంటే పండుగ మూడు రోజులపాటు భారీస్థాయిలో వీటిని నిర్వహించేందుకు సమాయత్తం అవుతున్నారు. జిల్లా దాటగానే కనీసం 100 మీటర్ల దూరంలోపులోనే పందాలు వేస్తుంటారు. ఇలాంటివి అశ్వారావుపేట మండలానికి సరిహద్దున ఉన్న రాచన్నగూడెం, తాటాకులగూడెం, మేడేపల్లి, కుక్కునూరు, దమ్మపేట సరిహద్దున సీతానగరం, రాఘవాపురం, సత్తుపల్లి సరిహద్దు చింతపల్లి, భద్రాచలం సమీపంలోని తూర్పుగోదావరి జిల్లాలోని వీఆర్‌పురం మండలంలోని పలు గ్రామాల్లో కోడి పందాలు జోరుగా సాగుతాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఎక్కువగా కోడిపందాల ఆట సాగుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వారావుపేట మండలంలోని గాండ్లగూడెం, కొండతోగు, జమ్మిగూడెం, గుమ్మడివల్లి, మల్లాయిగూడెం, ఆసుపాక, తిరుమలకుంట, దురదపాడు, సున్నంబట్టి, మామిళ్లవారిగూడెంలలో ఏటా ఇవన్నీ షరా మామూలే. దమ్మపేట మండలంలోని నాగుపల్లి, వడ్లగూడెం, మల్కారం, మొండివర్రె, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో అన్నపుపురెడ్డి, రాజాపురం, ఎర్రగుంట, గుంపెన. ములకలపల్లి మండంలంలో తిమ్మంపేట, వెంకటాపురం, జగన్నాథపురం, పూసుగూడెం. దుమ్ముగూడెం మండలంలోని ఉప్పుసాక, నర్సాపురం, పాల్వంచ ప్రాంతంలోని మామిళ్లగూడెం, దంతెలబోరు, నగరం, ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి మండలంలోని మేడిశెట్టివారిపాలెం, పెనుబల్లి సరిహద్దులోని తిరువూరు, ఖమ్మం సమీపంలో పలు గ్రామాల్లో కోడిపందాలు ముమ్మరంగా సాగుతాయి. ఇవన్నీ అటవీ గ్రామాలు కావడంతో గుట్టుగా సాగుతూనే ఉంటాయి. దీంతో ఈయేడు కూడా పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు.

వైఎస్ మరణంపై సిబిఐ విచారణ ఎందుకు కోరలే

జగన్‌కు గిడుగు సూటి ప్రశ్న

ఒంఓగలు,జనవరి11 : దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మృతిపై సీఎం జగన్ చట్టసభల్లో ఇప్పటివరకు ఎందుకు మాట్లాడట్లేదని ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ప్రశ్నించారు. గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... వైఎస్ మరణంపై వైసీపీ నేతలు చేసిన అర్థరహిత ఆరోపణలు సరికాదన్నారు. వైఎస్ మరణంపై తమకు కూడా అనేక అనుమానాలు ఉన్నాయని చెప్పారు. జగన్ ఇప్పటి వరకు బీజేపీకి మద్దతుగా ఉండి కూడా సీబీఐ దర్యాప్తు ఎందుకు కోరలేదని నిలదీశారు. వైఎస్ వివేకా మరణంపై కూడా ముఖ్యమంత్రిగా ఉండి జగన్ ఆ కేసును ఏం చేశారని నిలదీశారు. నిజమైన వైఎస్ వారసులుగా ఆయన మరణంపై దర్యాప్తు చేపట్టాలని కోరారు. వైఎస్ మరణంపై మొదట రిలయన్స్‌ని అనుమానించి ముఖేష్ అంబానీ చెప్పిన వ్యక్తిని రాజ్యసభ సభ్యుడిగా జగన్ చేశాడని మండిపడ్డారు. జగన్ మానసిక స్థితి చూసిన తర్వాత తమకు అనుమానాలు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరూ సంతృప్తిగా లేరని అన్నారు. త్వరలో కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న నేతలు తిరిగి హస్తం గుటికి చేరే అవకాశం ఉందని చెప్పారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే రాష్ట్రానికి కచ్చితంగా ప్రత్యేక హోదా ఇస్తారని గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు.

గొంతులో ఇరుక్కున్న చికెన్ ముక్క

ఊపిరాడక మరణించిన యువకుడు

రంగారెడ్డి,జనవరి11 : మృత్యువు ఎప్పుడు.. ఎవరికి.. ఏ రూపంలో వస్తుందో ఎవరూ ఊహించలేం. అలాంటి సంఘటనే రంగారెడ్డి జిల్లాలో బుధవారం రాత్రి జరిగింది. అప్పటివరకూ స్నేహితునితో సరదాగా పార్టీ చేసుకున్న ఆ వ్యక్తి ఒక్కసారిగా ఊపిరాడక మృతి చెందాడు. పార్టీలో తిన్న చికెన్ సదరు వ్యక్తి ప్రాణం తీసింది. ఝార్ఖండ్ రాష్ట్రానికి చెందిన జితేంద్ర కుమార్ వర్మ, ధర్మేందర్ తివారీ గత కొంతకాలంగా రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో ఇల్లు అద్దెకు తీసుకుని నివాసం ఉంటున్నారు. వీరిద్దరూ బుధవారం రాత్రి దావత్ చేసుకున్నారు. చికెన్, పూరీ వండుకున్నారు. మద్యం సేవించి భోజనం చేస్తుండగా.. జితేంద్రకుమార్ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిర్వహించగా.. చికెన్ ముక్క ఇరుక్కోవడంతో జితేందర్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనపై ధర్మేందర్ తివారీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గొంతులో నిమ్మకాయ ఇరుక్కుని చిన్నారి మృతి

అనంతపురం,జనవరి11 : అనంత జిల్లా పెద్దవడుగూరు మండలం మల్లేనిపల్లెలో బుధవారం తీవ్ర విషాదం జరిగింది. గ్రామానికి చెందిన వాలంటీర్ సకీదీప, గోవిందరాజుల దంపతుల కుమార్తె జశ్విత (9 నెలలు) ఆడుకుంటూ ఇంటి వరండాలో పడిన నిమ్మకాయను నోట్లో పెట్టుకుంది. దీన్ని గమనించిన తల్లి వెంటనే దాన్ని బయటకు తీసేందుకు యత్నించింది. అయితే, అది చిన్నారి గొంతులోకి వెళ్లిపోయింది. చిన్నారిని వెంటనే చికిత్స నిమిత్తం పెద్దవడుగూరు ఆస్పత్రికి తరలించారు. చిన్నారి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుండడంతో మెరుగైన వైద్య కోసం పామిడి తరలించారు. అయితే, చిన్నారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో ఆ దంపతులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనతో గ్రామంలోనూ తీవ్ర విషాదం నెలకొంది. ఏడేళ్ల తర్వాత ఆ దంపతులకు బిడ్డ పుట్టిందని.. అల్లారుముద్దుగా పెంచుకుంటున్న తరుణంలో ఆ చిన్నారికి ఇలా జరిగిందని స్థానికులు కన్నీరు మున్నీరయ్యారు.

పిసిబి సభ్య కార్యదర్శిగా డాక్టర్ జ్యోతి బుద్ధప్రసాద్

హైదరాబాద్,జనవరి11(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శిగా డాక్టర్ జ్యోతి బుద్ధప్రసాద్ గురువారం బాధ్యతలను స్వీకరించారు. పర్యావరణ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసి సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటి వరకు పని చేసి తెలంగాణ కార్మిక శాఖకు బదిలీ అయి వెళ్లిన సభ్య కార్యదర్శి ఎస్. కృష్ణ ఆదిత్యను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పిసిబి చీఫ్‌గా ఆయన పని చేసిన సమయంలో పిసిబి అధికారులు, సిబ్బంది తమ అనుభవాలను ఈ సందర్భంగా పంచుకున్నారు.

రామకృష్ణ పరిచయంతో మారిన జీవితం

వివేకానంద జ్ఞానోదయానికి బీజం

కోల్‌కతా,జనవరి11 : నరేంద్రుడి గొప్పతనాన్ని తెలుసుకోవడానికి రామకృష్ణులవారికి ఎంతో సమయం పట్టలేదు. కానీ నరేంద్రుడు మాత్రం ఆయనను పరీక్షించే వరకూ గురువుగా నిర్ణయించుకో కూడదని అకున్నాడు. భగవంతుని గురించి తెలుసుకోవాలంటే స్త్రీలని, ధనాన్ని, వ్యామోహాన్ని విడనాడాలని చెప్పేవాడు. నరేంద్రుడు నెమ్మదిగా ప్రాపంచిక సుఖాలపై వ్యామోహం తగ్గి సన్యాసం వైపు మొగ్గు చూపడం ప్రారంభించాడు. అది అతని తల్లిదండ్రులకు తెలియవచ్చింది. కలకత్తా కాళికాదేవి ఆలయంలో పూజారిగా ఉన్న రామకృష్ణ పరమహంసతో పరిచయం అతని జీవితానికి మలుపుగా మారింది. ఒకసారి నరేంద్రుడు తన మిత్రులతో కలిసి ఆయనను కలవడానికి దక్షిణేశ్వర్ వెళ్ళాడు. నరేంద్రుడు తనకు వచ్చిన సందేహాలన్నీ అనేక పండితుల ముందు వెలిబుచ్చేవాడు. వారంతా వాదనలలో ఆరితేరిన వారు. కానీ వారి వాదనలేవీ నరేంద్రుడిని సంతృప్తి పరచలేక పోయాయి. రామకృష్ణ పరమహంస తన శిష్యులతో పాటు కూర్చుని ఉన్నారు. భగవంతుని గురించిన సంభాషణలో మునిగిపోయి ఉన్నారు. నరేంద్రుడు తన స్నేహితులతో పాటు ఒక మూలన కూర్చుని వారి సంభాషణను ఆలకించసాగాడు. ఒక్కసారిగా రామకృష్ణ పరమహంస దృష్టి నరేంద్రుడి మీదకు మళ్ళింది. ఆయన మనసులో కొద్దిపాటి కల్లోలం మొదలైంది. ఆయన సంభ్రమానికి గురయ్యారు. ఏవేవో ఆలోచనలు ఆయనను చుట్టుముట్టాయి. పాతజ్ఞాపకాలేవో ఆయనను తట్టిలేపు తున్నట్లుగా ఉంది. కొద్ది సేపు అలాగే నిశ్చలంగా ఉన్నాడు. నరేంద్రుడు ఆకర్షణీయమైన రూపం, మెరుస్తున్న కళ్ళు ఆయనను ఆశ్చర్యానికి గురిచేశాయి. నువ్వు పాడగలవా? అని నరేంద్రుడిని ప్రశ్నించాడు. అప్పుడు నరేంద్రుడు తమ మృధు మధురమైన కంఠంతో రెండు బెంగాలీ పాటలు గానం చేశాడు. ఆయన ఆ పాటలు వినగానే అదోవిధమైన తాదాత్మ్యత లోకి వెళ్ళిపోయాడు. కొద్ది సేపటి తరువాత నరేంద్రుడిని తన గదికి తీసుకు వెళ్ళాడు. చిన్నగా నరేంద్రుడి భుజం మీద తట్టి, ఆయనతో ఇలా అన్నాడు. ఇంత ఆలస్యమైందేమి? ఇన్ని రోజులుగా నీ కోసం చూసిచూసి అలసి పోతున్నాను. నా అనుభావలన్నింటి నీ ఒక సరైన వ్యక్తితో పంచుకోవాలనుకున్నాను. నీవు సామాన్యుడవు కావు. సాక్షాత్తు భువికి దిగివచ్చిన దైవ స్వరూపుడవు. నీ గురించి నేనెంతగా తపించానో తెలుసా? అంటూ కళ్ళనీళ్ళ పర్యంతమయ్యాడు. ఆయన ప్రవర్తన నరేంద్రుడికి వింతగా తోచింది. ఆయనకు పిచ్చేమే అనుకున్నాడు. నీవు మళ్ళీ తిరిగి ఎప్పుడు తప్పించుకుందామా అని చూస్తున్న నరేంద్రుడు అందుకు సరే అన్నాడు. ఆయన బోధన పూర్తయ్యాక మీరు భగవంతుని చూశారా? అని ప్రశ్నించాడు. అవును చూశాను నేను నిన్ను చూసిన విధంగానే, ఆయనతో మాట్లాడాను కూడా, అవసరమైతే నీకు కూడా చూపించగలను. ఇప్పటి దాకా ఎవరూ తాము భగవంతుని చూశామని చెప్పలేదు, కానీ ఈయన మాత్రం నేను భగవంతుని చూశానని చెప్తున్నాడు. ఎలా నమ్మడం?, ఇతను మతి తప్పి మాట్లాడుతుండవచ్చు. కానీ సరైన అవగాహన లేనిదే ఏ అభిప్రాయం ఏర్పరుచుకోకూడదు అని మనసులో అనుకున్నాడు నరేంద్రుడు. ఒక నెల రోజులు గడిచాయి. నరేంద్రుడు ఒక్కడే దక్షిణెశ్వర్ కు వెళ్ళాడు. రామకృష్ణులవారు మంచం మీద విశ్రాంతి తీసుకుంటున్నారు. నరేంద్రుని చూడగానే ఆయన చాలా సంతోషించారు. మంచం మీద కూర్చోమన్నారు. అలాగే ధ్యానంలోకి వెళ్ళి ఆయన కాలును నరేంద్రుడి ఒడిలో ఉంచారు. మరుక్షణం నరేంద్రుడికి బాహ్య ప్రపంచంత

నినాదం
నిఖార్సైన జర్నలిజం

రాజా ది గ్రేట్

అశోక్‌ది సింపుల్ లివింగ్

ప్రశంసలు కురిపిస్తున్న నెటిజన్లు

హైదరాబాద్,జనవరి11 : మంత్రిగా, కేంద్రమంత్రిగా పనిచేసినా సాదాసీదాగా ఉండడం మాజీమంత్రి అశోకగజపతిరాజుకు అలవాటు. ఆయన ఏనాడూ తాను రాజకుటుంబానికి చెందిన వ్యక్తిననే అహంభావానికి పోలేదు. రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి, అయినా.. గతంలో ఏడు సార్లు ఎమ్మెల్యేగా, తర్వాత ఎంపీగా కూడా పనిచేశారు. కానీ ప్రస్తుతం మాత్రం అతను చాలా సాధారణంగా ప్రజలతో కలిసి జీవిస్తున్నారు. అతను గతంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా కూడా పనిచేయడం విశేషం. విజయనగరం రాజ కుటుంబం నుంచి వచ్చిన అశోక్ గజపతి రాజు సాధారణ వ్యక్తిగా జీవించడానికే ఇష్టపడతారు. తాజాగా ఆయన తన కుటుంబంతో కలిసి హైదరాబాద్ రైల్వే స్టేషన్‌లో రైలు కోసం ఎదురు చూస్తున్నారు. ఆ క్రమంలో అతనికి సంబంధించిన చిత్రాలను ఓ వ్యక్తి క్లిక్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడైన కేంద్ర మాజీమంత్రి అశోక్ గజపతిరాజు నిరాడంబర జీవితం గడపడం పట్ల నెటిజన్లు పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. రాజు సింప్లిసిటీకి ఇది నిదర్శమని ఓ వ్యక్తి ప్రశంసించారు. అతను ఎటువంటి భద్రత లేకుండా విజయనగరం వీధుల్లో తిరగడం నేను చుశానని మరోక వ్యక్తి కామెంట్ చేశారు. రాజ కుటుంబం నుంచి వచ్చినప్పటికీ అతను ప్రజా జీవితంలో నిజాయితీగా ఉంటారని ఇంకొక వ్యక్తి వ్యాఖ్యానించారు. ఈ చిత్రాన్ని టీడీపీ తన సోషల్ మీడియా విభాగమైన ట్విట్టర్‌లో పోస్ట్ చేయగా..ఈ పోస్ట్‌ను షేర్ చేసినప్పటి నుంచి లక్షా 35 వేల మందికి పైగా ప్రజలు దీన్ని వీక్షించారు. అంతేకాదు 4727 మందికిపైగా లైక్ చేసి అనేక మంది రీట్వీట్లు కూడా చేస్తున్నారు. అయితే గజపతి రాజు గతంలో 1978లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికై ఏడు సార్లు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. రాజు 1983లో తొలిసారిగా కేబినెట్ మంత్రి అయ్యారు. దీని తర్వాత 2004 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో వివిధ మంత్రిత్వ శాఖల పోర్ట్‌ఫోలియోను ఆయన నిర్వహించారు. 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కానీ 2018 మార్చిలో రాజీనామా చేశారు. ప్రస్తుతం గజపతిరాజు విజయనగరంలోని గజపతుల బంగ్లాలో నివసిస్తున్నారు. ఆయన మంత్రిగా ఉన్న సమయంలో తన నియోజవకర్గానికి చెందిన వారిని ఎవరినీ హైదరాబాద్‌కు రానిచ్చేవారు కాదు. సమస్యలను నేరుగా తాసిల్దార్, కలెక్టర్లకు అర్జీలు సమర్పించేలా చేసేవారు. సమస్యలను వారికి చెప్పినా పట్టించుకోకపోతేనే ఆయన రంగంలోకి దిగేవారు. తనవద్దకు రావడం వల్ల అనవసరంగా ప్రయాణ, లాడ్జీ ఖర్చులు అవుతాయని వాదించేవారు. అందుకే ఆయన పేషీలో ఎప్పుడూ పైరవీకారులు కూడా ఉండేవారు కాదు.

సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి

ఆదిలాబాద్,జనవరి11 : తెలంగాణలో 40 నుంచి 50లక్షల జనాభా కలిగి ఉన్న గోర్ బంజారాల ఆరాధ్య దైవం క్రాంతి కారి సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15వ తేదీన సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని గోర్ బంజారాలు కోరారు. ఈ మేరకు గురువారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ రోజును సాధారణ సెలవు దినంగా ప్రకటించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఆందోళనలు, రాస్తారోకోలు, ముట్టడి లాంటి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని గత ప్రభుత్వాలను డిమాండ్ చేసినా ఫలితం లేదని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం అయినా తమ విన్నపాన్ని ఆలకించి తగు చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే

ఉల్లంఘనులపై కఠిన చర్యలు: సిపి

హైదరాబాద్,జనవరి11 : ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం నాడు తన కార్యాలయంలో సీపీ శ్రీనివాస్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... నగరంలో ట్రాఫిక్ సెక్యురిటీ వీక్‌ని జరుపుకుంటున్నామన్నారు. ఎక్కువగా వాహనాలు సిటీలోకి రావడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. 30 శాతం పోలీసులకు రాయితీ ఇస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్ మూడు కేటాగిరీలు ఉన్నాయన్నారు. నగరంలో పోలీసులు నిరంతరం ట్రాఫిక్‌ని పర్యవేక్షించాలని చెప్పారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్‌పై పూర్తి సమాచారం అధికారులకు ఇస్తున్నామని సీపీ తెలిపారు. స్కూల్స్ వద్ద పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. ఊఅ÷ూఅ ద్వారా ట్రాఫిక్‌పై స్కూల్స్‌లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. క్విజ్ ద్వారా పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలకు ట్రాఫిక్ రూల్స్‌ని కూడా తెలియజేయాలని చెప్పారు. కార్ పుల్లింగ్ ద్వారా సమస్యలకు చెక్ పెట్టాలని ఆలోచిస్తున్నట్లు చెప్పారు. నగరంలో 31 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు అయినట్లు తెలిపారు. కొత్త ఆలోచనలతో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కార మార్గాలు తయారు చేసుకోవాలని సీపీ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు.

లైంగికదాడి నిందితుడికి పదేళ్ల కారాగారం

ఆసిఫాబాద్ కోర్టు తీర్పు

కుమ్రం భీంఆసిఫాబాద్,జనవరి11 : బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి పది సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ ఆసిఫాబాద్ జిల్లా సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం.వి రమేశ్ తీర్పు ఇచ్చారు. కౌటాల సీఐ సాదిక్ పాషా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని చింతల మానేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2018లో జరిగిన లైంగిక దాడి ఘటనలో రవీంద్ర నగర్‌కు చెందిన సత్యజిత్ మండల్ ఎ1 (25), సదన్ మండల్ ఎ2, జావా మండల్ ఎ3 అనే వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపారు. అప్పటి సీఐలు బి.శ్రీనివాస్, బుద్ధ స్వామి, డి.మోహన్ విచారణ చేశారు. పోలీసుల విచారణ అనంతరం సాక్ష్యాదారాలతో ఛార్జిషీట్ దాఖలు చేసి పోలీసులు సాక్ష్యులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసాద్ ప్రవేశపెట్టిన సాక్షుల విచారణ అనంతరం కేసు పూర్వపరాలను పరిశీలించి నిందితుడికి 420,376,417 ఐపీసీ, సెక్షన్ 04 ఫోక్సో చట్టం కింద పది సంవత్సరాలు జైలు శిక్ష, రూ.35 వేల జరిమానా విధించారు. కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషిచేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని ఎస్పీ కే సురేష్ కుమార్ అభినందించారు.

పనులు చేయకుండా ప్రచారం చేస్తే బాగుండేది

కాంగ్రెస్ దుష్ప్రచారం వల్లనే ఓడిపోయాం
అయిన మూడోవంతు సీట్లను గెల్చుకున్నాం
మహబూబాబాద్ సమీక్షలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్,జనవరి11 : పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే బీఆర్ఎస్ గెలిచేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజల సౌకర్యమే చూసాము కానీ రాజకీయ ప్రయోజనము, రాజకీయ ప్రచారమే గురించి ఏనాడు ఆలోచించలేదని అన్నారు. ప్రజలు కూడా బీఆర్ఎస్ ను పూర్తిగా తిరస్కరించలేదని అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మహబూబాద్ పార్లమెంట్ నియోజకర్గ సన్నాహక సమావేశం లో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అబద్దాల ముందు అభివృద్ధి ఓడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే బీఆర్ఎస్ గెలిచేదని అన్నారు. వందలాది సంక్షేమ కార్యక్రమాలు మన ప్రభుత్వ హయాంలో అమలు చేసినా,ఏనాడు కూడా ప్రజలను లైన్లలో నిలబెట్ట లేదని స్పష్టం చేశారు. .బీఆర్ఎస్‌కి మూడో వంతు సీట్లు 39 వచ్చాయి. 14 స్థానాల్లో ఓటమి కేవలం గరిష్టంగా 6 వేల ఓట్ల తోనే జరిగింది. మొత్తంగా కాంగ్రెస్ మనకు తేడా కేవలం 1.85 శాతం అన్నారు. పార్టీ సమావేశాలను వరుసగా పెట్టుకుంటామని అన్నారు. అనుబంధ సంఘాలను బలోపేతం చేస్తామని తెలిపారు. పార్టీకి అన్ని వర్గాలను దగ్గరయ్యేలా కార్యక్రమాలు చేపడ తామని అన్నారు. గిరిజనులకు స్థానిక సంస్థల రిజర్వేషన్ తో పాటు.. పోడు భూముల పట్టాల పంపిణీ, అనేక ఇతర సంక్షేమ పథకాలు అనేక కార్యక్రమాలను మన ప్రభుత్వం గతంలో అందించిందన్నారు. అయినా గిరిజనం ఎక్కువ ఉన్న చోట్లకూడా ప్రజలు పూర్తి మద్దతు మనకివ్వలేదు, ఇలాంటి వాటన్నింటి సమీక్ష చేసుకుని ముందుకుపోతామన్నారు. ప్రజలు మనకు పదేళ్లు అవకాశం ఇచ్చారు. అధికారంలోకి వస్తాం అని కాంగ్రెస్ పార్టీ వాళ్లు కూడా అనుకో లేదు. నోటికి ఏది వస్తే అది హామీలుగా ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించారని కేటీఆర్ అన్నారు. ఆరు గ్యారెంటీలు అన్నారు. కానీ 420 హమీలిచ్చారు.కాంగ్రెస్ వాళ్ల తప్పుడు ప్రచారం నమ్మి ప్రజలు గొప్పగా పని చేసిన నాయకులను కూడా తిరస్కరించారని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు ఇవ్వలేదు అని తప్పుడు ప్రచారం చేశారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఆరోపంచారు. తొమ్మిది న్నరేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం 6,47,479 రేషన్ కార్డులు ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. అంతేకాదు దేశంలో అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మేము ఏనాడు చెప్పుకోలేదు. ప్రభుత్వ ఉద్యోగులకు సైతం అత్యధిక వేతనాలు ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ మేము చెప్పుకోలేదు, ప్రచారం చేసుకోలేదన్నారు. దేశంలో అందరికన్నా ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగులకు 73శాతం జీతాలు పెంచిన ఏకైక నాయకుడు కేసీఆర్. 29 లక్షల ఫించన్లను 46 లక్షలకు పెంచినా ఏనాడు చెప్పుకోలేదని గుర్తు చేశారు. దేశంలో అందరికన్నా ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించింది తెలంగాణ ప్రభుత్వమే కానీ ఇలాంటి అనేక అంశాలను చెప్పుకోవడంలో విఫలమయ్యాం. అందుకే కాంగ్రెస్ పార్టీ అబద్దాల ముందు అభివృద్ధి ఓడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే మేమే గెలిచే వాళ్లం అన్నారు. స్థానిక సంస్థల నుంచి మెదలుకొని, అసెంబ్లీ దాకా బలమైన నాయకత్వం మనకున్నది. బలమైన ప్రతిపక్షం మనది. అన్నిటికి మించి కేసీఆర్ లాంటి గొప్ప నాయకుడు మనకున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికలే మన గెలుపునకు సోపానం కావాలన్నారు. ఎన్నికల ముందు రైతు రుణమాఫీ చేస్తామంటూ రేవంత్ రెడ్డి అనేక మాటలు మాట్లాడారు. రుణం ఉన్నవాళ్లే కాదు, వ్యవసాయ రుణం లేనివాళ్లు కూడా తీసుకోండని సూచించారు. అధికారంలోకి రాగానే వెంటనే రుణమాఫీ చేస్తామన్నారు. ఇచ్చిన అడ్డగోలు హామీలను నెరవేర్చే దారిలేకనే అప్పులంటూ, శ్వేతపత్రాలంటూ నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఎవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదు. ఇలాంటి పార్టీ సమావేశాలను వరుసగా పెట్టుకుందాం. అనుబంధ సంఘాలను బలోపేతం చేసుకుందామన్నారు. పార్టీకి అన్ని వర్గాలను దగ్గరయ్యేలా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. గిరి జనులకు స్థానిక సంస్థల రిజర్వేషన్ తో పాటు.. పోడు భూముల పట్టాల పంపిణీ, అనేక ఇతర సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో కొనసాగించింది. అయినా గిరిజనులు ఎక్కువ ఉన్న చోట్లకూడా ప్రజలు పూర్తి మద్దతు మనకివ్వలేదన్నారు. ఇలాంటి వాటన్నింటిపై ఆత్మవిమర్శ చేసుకుని ముందుకుపోదామని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

హిందూ వ్యతిరేకతను చాటుకున్న కాంగ్రెస్

కాంగ్రెస్ బహిష్కరణ పిలుపుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

హైదరాబాద్,జనవరి11 : అయోధ్య కార్యక్రమాన్ని బహిష్కరించడం ద్వారా కాంగ్రెస్ తన హిందూ వ్యతిరేకతను మరోమారు చాటుకుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ దివాళాకోరు రాజకీయాలకు ఇది పరాకాష్ట అన్నారు. అయోధ్యతో రాజకీయాలకు సంబంధం ఏముందన్నారు. ఇది దేశా ఔన్నత్యానికి, గౌరవానికి ప్రతీక అన్నారు. రామమందిరం ప్రారంభోత్సవాన్ని కాంగ్రెస్ బహిష్కరించడంపై కిషన్‌రెడ్డి ఫైర్ అయ్యారు. బహిష్కరించటం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. అయోధ్య ఆలయ ప్రారంభోత్సవానికి దూరంగా ఉండాలన్న కాంగ్రెస్ నిర్ణయం.. హిందువులను అవమానించటమే అని అన్నారు. హిందువుల జీవన విధానమంటే కాంగ్రెస్‌కు చులకన అని మండిపడ్డారు. పార్లమెంట్ సమావేశాలు, ఎన్నికల కమిషన్‌ను కాంగ్రెస్ బహిష్కరిస్తోందన్నారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న నాయకత్వం కాంగ్రెస్ ది అని విమర్శించారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలంటే కాంగ్రెస్‌కు గౌరవం లేదన్నారు. హిందుత్వ వ్యతిరేక ధోరణిని కాంగ్రెస్ మరోసారి బయటపెట్టుకుందన్నారు. అధికారమే పరమావధిగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించటం దుర్మార్గమని కేంద్రమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ దృక్పథంతో కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందని అన్నారు. ప్రణమ్ ముఖర్జీకి భారతరత్న ఇవ్వడాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని అన్నారు. హిందువులకు సంబంధించిన ప్రతీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని విమర్శించారు. అయోధ్య కేసు విషయంలో కాంగ్రెస్ పార్టీ వితండవాదం చేసిందన్నారు. క్యాన్సర్‌తో పోల్చి.. కాంగ్రెస్ పార్టీ దిగజారిపోయిందన్నారు. 1947లో సోమనాథ్ దేవాలయానికి వెళ్ళొద్దని .. అప్పటి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌కు నెహ్రూ లేఖ రాశారని గుర్తుచేశారు. అయోధ్య రామమందిరం జాతికి సంబంధించిన కార్యక్రమమని స్పష్టం చేశారు. రామాలయం ప్రారంభోత్సవానికి ఫాస్టర్లు, ముస్లిం మత పెద్దలు హాజరవుతున్నారని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

యూపిలో మరో ఐదు కొత్త విమానాశ్రయాలు

న్యూఢిల్లీ,జనవరి11 : నెలరోజుల్లో ఉత్తరప్రదేశ్‌లో మరో ఐదు కొత్త విమానాశ్రయాలు అందుబాటు లోకి వస్తాయని, దీంతో ఆ రాష్ట్రంలో మొత్తం విమానాశ్రయాల సంఖ్య 19కి చేరుకుంటుందని కేంద్ర పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సిందియా గురువారం వెల్లడించారు. అయోధ్య నుంచి అహ్మదాబాద్‌కు ఇండిగో విమాన సర్వీస్ ప్రారంభం సందర్భంగా వర్చువల్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అజంగఢ్, అలిగఢ్, మొరాదాబాద్, చిత్రకోట్, శ్రావస్తి నగరాల్లో ఈ కొత్త విమానాశ్రయాలు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. అయోధ్య విమానాశ్రయం, రన్‌వే విస్తరించడమౌతుందని, దీనివల్ల పెద్ద విమానాలు, అంతర్జాతీయ విమానాల ఆపరేషన్ సాధ్యమవుతుందని చెప్పారు. అయోధ్య లోని మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని డిసెంబర్ 30న ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. ఆరోజు ఇండిగో, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లు అయోధ్యలో ఆపరేట్ అయ్యాయి. అయోధ్య విమానాశ్రయం రెండోదశ విస్తరణ త్వరలో ప్రారంభమౌతుందని, అనేక విమానసర్వీస్‌లు అయోధ్యకు అనుసంధానం అవుతాయని మంత్రి సిందియా తెలిపారు.

ఆంధ్రా ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు

హైదరాబాద్,జనవరి11 : సంక్రాంతి పండుగొచ్చిందంటే దేశంలో ఏపీ వాళ్లు ఎక్కడ ఉన్నా.. సొంతూళ్లకు పయనం అవుతారు. రెండు మూడు నెలల ముందు నుంచే ఇందుకు సన్నద్ధం అవుతారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతి పెద్ద పండుగ సంక్రాంతి కావడంతో ఇప్పటి నుంచే అక్కడికి తరలి వెల్లేందుకు సిద్ధం అవుతున్నారు. ఆర్టీసీ కూడా ఇదే అదనుగా ప్రత్యేక బస్సులను సిద్ధం చేసింది. వివిధ ప్రాంతాలకు అనుగుణంగా లగ్జరీ బస్సులను తెలంగాణ ఆర్టీసీ అధికారులు అందుబాటులోకి తెచ్చారు. హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ కు చెందినవాళ్లు ఎక్కువగా సెటిల్ అయ్యి ఉండటంతో.. ఎక్కువగా జంట నగరాల నుంచి ఏపీకి పయనం అవుతుంటారు. ఈ పండగ సీజన్ దగ్గర పడటంతో ప్రయాణికుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.. ఈ సంక్రాంతి పండుగకు ఒక్క విశాఖ మీదుగా లక్షన్నర మంది ప్రయాణికులు.. తమ గ్రామాలకు వెళ్తారని ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి తగ్గట్లుగా బస్సులను సిద్ధం చేస్తున్నారు. ఉత్తరాంధ్ర వాళ్లు ఎక్కువగా హైదరాబాద్ లో సెటిల్ కావడంతో.. హైదరాబాద్ నుంచి విశాఖకు ప్రత్యేక బస్సులను నడిపేందుకు రంగం సిద్ధం చేశారు. హైదరాబాద్ తో పాటు బెంగళూరు, చెన్నై నుంచి కూడా ప్రయాణికులు వస్తారని భావిస్తున్నారు. అవసరమైతే అదనపు బస్సులు కూడా వేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఇప్పటికే ఆన్ లైన్ లో టిక్కెట్ల విక్రయం ప్రారంభమైంది. ఆర్టీసీ కాంప్లెక్సులోని ప్రత్యేక కౌంటర్లలో టిక్కెట్లు జారీ చేస్తున్నారు. విశాఖ నుంచి విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, శ్రీకాకుళం, టెక్కలి, ఇచ్ఛాపురం ప్రాంతాలకు అదనపు బస్సులు ఏర్పాటు చేశారు. అయితే సరైన సమయంలో బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందంటున్నారు ప్రయాణీకులు. సమయానికి ఆర్టీసీ బస్సులు రాక.. ప్రైవేట్ బస్సులు దోపిడీకి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న అదనపు బస్సులతో ఆదాయం కూడా పెరిగిందన్న భావనలో ఆర్టీసీ ఉంది. పండగమీద మమకారంతో పలువురు ఉద్యోగులు ఆంధ్రాప్రాంతానికి చేరుకుంటున్నారు. సొంత వాహనాలు ఉన్న వారితో దిగుతున్న వారితో ఆంధ్రా జిల్లాల్లో సందడి కనిపిస్తోంది. శని, ఆది వారాలు ఎలాగూ సెలవులు ఉంటాయి కాబట్టి మూడు రోజులు సొంతూరిలో గడపచ్చనుకున్న వారు చేరుకుంటున్నారు. పండుగ వేళల్లో జిల్లాలకు వచ్చే వారి సంఖ్య అధికంగా ఉంటుంది.

ఎపిలో ఫలించని బిజెపి ఎత్తులు

బీజేపీకి కష్టాలు ఎదురవుతున్నాయి. క్రమశిక్షణగల పార్టీగా పేరున్నప్పటికీ... ఏపీలో మాత్రం బీజేపీ ఎదగడం లేదు. ఢిల్లీలో ఏపీకి పెద్దదిక్కులాంటి వెంకయ్య ఉపరాష్ట్రపతి పదవినుంచి దిగిపోవడంతో పరిస్థితుల్లో బాగా మార్పు వచ్చింది. రాయలసీమ జిల్లాలకు చెందిన నేతలు సైతం పార్టీలో అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఎన్నికలు సమీపిస్తోన్న సమయంలో పార్టీ నుంచి కీలక నేతలు బయటకు వెళ్లిపోతుండటం పార్టీ శ్రేణులనూ కలవర పెడుతోంది.

వివేకానంద స్ఫూర్తితో రామకృష్ణ మఠం

విద్యారంగంలో ఎందరికో ఆదర్శం

స్వామి బోధమయానంద వెల్లడి

హైదరాబాద్,జనవరి11 : మానవుని నైతిక, ధార్మిక ప్రవర్తనే కీలకమని వివేకానందుడు చెప్పారు. యువతను జాగృతం చేసి, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి ముందుకు నడిపిన వారిలో స్వామి వివేకానంద అగ్రగణ్యుడు. యువత రాన్ని ప్రేరేపించిన మహాశక్తి, గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని హైదరాబాద్ రామకృష్ణమఠం స్వామి బోధమయానంద అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ రామకృష్ణ మఠం ఇప్పుడు విద్యార్థులకు ఆలంబనగా నిలిచింది. ఎన్నో రంగాల్లో శిక్షణ ఇస్తున్నారు. ఇంగ్లీష్‌తో పాటు ప్రపంచ భాషల్లో ఇక్కడ ఉచిత శిఓణ పొందే వీలుంది. అనేక రంగాల్లో కోర్సులను ప్రవేశ పెట్టి యువతను సన్మార్గంలో నడిచేలా చేస్తున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు ఇప్పుడు విదేశాల్లో స్థిరపడ్డారు. పతనం నుంచి ఈ ప్రపంచాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి వివేకానందుడు ప్రపంచాన్ని చైతన్యవంతం చేయటానికి ప్రయత్నించారు. విలువల దార్శనికతతో సమాజాన్ని ఉన్నతస్థితికి తీసుకానిపోలేకపోతే భౌతిక సంపద తెచ్చిపెట్టే ప్రగతి పతనం వైపు దారితీస్తుంది. అందుకే భౌతికవాదానికి కొనసాగింపుగా ఆధ్యాత్మికత అవసరమని వివేకానంద భావించారని వివరించారు. మన మత వ్యవస్థలను హేతుబద్ధమైన, చైతన్యశీలమైన వేదాంతపు తర్కంతో విప్లవీకరించారు.అందుకే వివేకానందుడు చోదక శక్తిగా నిరంతరం యువతకు మేలుకొలుపుగా ఉంటాడు. గొప్ప అవకాశాలే వస్తే ఏమి చేతకాని వారు కూడా ఏదో గోప్ప సాధించ వచ్చు. కానీ ఏ అవకాశాలూ లేనప్పుడు కూడా ఏదైనా సాధించాలనే పట్టుదల ఉన్నవారే గొప్పవారు కాగలుగుతారు. ఇలాంటి కోవలోకి స్వామి వివేకానంద వస్తారు. అనంత శక్తి, అపారమైన ఉత్సాహం, అమేయ సాహసం, అఖండ సహనం ఇదే మనకు కావలి. వీటితోనే ఘనతను సొంతం చేసుకోగలం. వెనక్కి చూడకండి ముందడుగే వేయండి. అన్న సూక్తిని పాటించేలా జనాన్ని జాగృతం చేసిన మహనీయుడాయన. అన్నింటికి మించి పట్టుదలే మనిషిని మనీషిగా మారుస్తుందని ఉద్బోధిస్తాడు. దైవ విశ్వాసం కంటే మానవ విశ్వాసం ముఖ్యమని బోధిస్తాడు. ముక్కోటి దేవతలలోనూ నమ్మకమున్నా నీలో నీకే విశ్వాసం లేకపోతే నీకు ముక్తి లేదంటాడు. ఆయన భావజాలంతో సాగుతున్న జాతిపునర్నిర్మాణ కార్యంలో పాల్గొని రామకృష్ణ మఠం లాంటి సంస్థలు, వ్యక్తులు ఇప్పటికీ నిరంతరంగా శ్రమిస్తున్నాయి. భారతదేశంలో వేల సంవత్సరాలనుండే ఒక మనిషి జీవితానికి లక్ష్యం చతుర్విధ పురుషార్థాలుగా ధర్మం, అర్థం, కామం, మోక్షం అని చెప్పారు. భౌతికసుఖాలు, సంపదలు వద్దనలేదు. అందులోనే మునగకుండా సత్యాన్వేషణలో మోక్ష సాధనకు కృషిచేయాలని చెప్పారు. వివేకానందుని వ్యక్తిత్వాన్ని, సందేశాన్ని సామ్యవాద దేశాలు కూడా ప్రస్తుతించాయి. రష్యా, చైనాలలో వివేకానందుని 120వ జయంతిని అధికారికంగా నిర్వహించారు. సామాజిక పరివర్తన అనే ఇంజనుకు తగిన ఇంధనం వేదాంతమేనని వివేకానందుని స్పష్టమైన అభిప్రాయం. ఆయన సామాజిక చింతనలో మరో స్పష్టత 'జాతీయ సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థానంలో ఉన్న వారిని పడగొట్టటం కాదు, దిగువన ఉన్న వారిని ఉన్నతస్థితికి తీసుకొనివెళ్ళటం అన్నదే స్వామి లక్ష్యం. హిందుత్వంపై వివేకానంద గర్వ్‌సే కహో హమ్ హిందూ హై అని చెప్పారు. అలా చెబితే వేల సంవత్సరాల మన మహాపురుషుల పరంపర, చరిత్ర, సంస్కృతులు మనకు గుర్తువస్తాయి. వివేకానందుడు హిందూ సమాజ పునరుజ్జీవనానికి, సాంస్కృతిక జాతీయవాదాన్ని శక్తిమంతం చేయటానికి కృషి చేశారు. ఆయన ఒక ఆధ్యాత్మిక వేత్త, దార్శనికుడు, సామాజిక పరివర్తకుడు. వివేకానందునికి సత్యసిద్ధాంతమైన వేదాంతం ముఖ్యం. 'ఈ దేశం బాగుపడాలంటే జనసామాన్యాన్ని జాగృతపరచాలి. మన జాతి చేసిన అతిపెద్ద పాపం జన సామాన్యాన్ని నిర్లక్ష్యం చేయడం. వారిని ఎదగనిస్తే సమాజం బాగుపడు తుంది. వారికి సకారాత్మకమైన విద్య నందిస్తూ జాగృతం చేయటం మనందరి కర్తవ్యమని' వివేకానందుడు చెప్పేవారు. అందుకే 'దరిద్రదేవోభవ' అన్నది ఆయన మంత్రమయ్యింది. వివేకానందుడు సాంస్కృతిక జాతీయవాదానికి పెద్దపీట వేసాడని బోధమయానంద వివరించారు. స్వామి బోధనల మేరకు హైదరాబాద్ మఠం విశేషంగా కృషి చేస్తోందని అన్నారు. అనేక రంగాల్లో విశేషంగా సేవలు అందిస్తోంది.

శ్రీ వివేకవర్ధినిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

- కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్

కేసముద్రం, జనవరి 11 (నినాదం న్యూస్)
మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో బుధవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన భోగిమంటలను ముందుగా వెలిగించి, నిత్య నూతన జీవితం ఆరంభించడానికి గుర్తుగా మంటల్లో పాత వస్తువులు వేశారు. అనంతరం సంక్రాంతి అనగానే గుర్తుకు వచ్చే హరిదాసు "హరిలోరంగ హరి" అంటూ చేతుల్లో చిరుతల కొడుతూ తలపై అక్షయపాత్ర ధరించి అలరించడం జరిగింది. విద్యార్థులు హరిదాసు కు రకరకాల కానుకలు సమర్పించారు. గంగిరెద్దులను చక్కగా అలంకరించి డోలు సన్నాయి రాగాలకు

అనుగుణంగా వాటిచేత చేయించిన ప్రదర్శన చాలా అద్భుతంగా జరిగింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ మాట్లాడుతూ " లేదా " అంటే మారడం అని అర్థం అని సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడం వల్ల జరుపుకునే పండుగను మకర సంక్రాంతి అంటారన్నారు. రైతులు పంట చేతికి వచ్చిన ఆనందంలో సంక్రాంతి పండుగను మూడు రోజులపాటు తెలుగు సంప్రదాయంతో నిర్వహిస్తారన్నారు. ఆంధ్ర, తెలంగాణలో పెద్ద పండుగ సంక్రాంతి అని, ఇది మూడు రోజుల పాటు జరుపుకుంటారన్నారు. మూడు రోజుల్లో మొదటి రోజు "భోగి" ఈ భోగి రోజు మంటలు వెలిగించి, రేగుపళ్ళతో పిల్లలకు భోగి పళ్ళు పోస్తారన్నారు. రెండో రోజు అయిన " రోజు కొత్త బట్టలు ధరించి, పిండి వంటలు చేసుకొని పూజలు చేస్తారన్నారు. మూడో రోజు అయిన 'కనుమ' రోజు పశువులను పూజించడం, గంగిరెద్దులతో ఆటలాడించడం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

కాటారం, జనవరి 11 (నినాదం న్యూస్)
మహాదేవపూర్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రోజున ఎంపీపీ రానిబాయి జడ్పీటీసీ గుడాల అరుణ ఆధ్వర్యంలో నాలుగు షాది ముబారక్ చెక్కులు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీరాజయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీవేద పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

పరకాల, జనవరి 11 (నినాదం న్యూస్)
శాయంపేట మండలం పెద్దకొడపాక గ్రామంలో శ్రీ వేద పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు రంగవల్లులతో పాఠశాలను అలంకరించి భోగి మంటలు వేసి భోగి మంటల చుట్టూ నృత్యాలు చేసి పిల్లలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ మాట్లాడుతూ పండుగలలో ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని దానిని రైతులు కొత్త ధాన్యం రావడంతో జరుపుకుంటారని విద్యార్థులకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేద, శ్రీవాణి, ప్రియాంక ,సల్మా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జాతర పరిసరాలను పరిశీలించిన డీసీపీ రవీందర్

పరకాల, జనవరి 11 (నినాదం న్యూస్)
ఆత్మకూరు మండలం అగ్రహంపాడు సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను డిసిపి రవీందర్ పరిశీలించారు. అనంతరం అమ్మవార్లను దర్శించుకుని పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. మేడారం తర్వాత అత్యంత వైభవంగా జరిగే రెండవ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు అప్రమత్తమై పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని వారు అన్నారు. ముఖ్యంగా అమ్మవార్లను దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు కావున క్యూలైన్స్ ఎక్కువగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కిషోర్ కుమార్.సీఐ రవిరాజు.తహసిల్దార్ జగన్ మోహన్ రెడ్డి.మరియు సంబంధిత అధికారులు పూజార్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవీరభద్ర స్వామి, భద్రకాళీ దేవి కల్యాణోత్సవం

- పట్టు వస్త్రాలు సమర్పించిన ఈఓ
- నేటితో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

భీమదేవరపల్లి, జనవరి 10 (నినాదం న్యూస్)
హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో బుధవారం రాత్రి స్వామివారి కల్యాణం వైభవంగా సాగింది. ఈ వేడుకలతో కల్యాణ ప్రాంగణం భక్తజనులతో కిక్కిరిసిపోయింది. ముందుగా ఆలయంలో వేద పండితులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి కిషన్ రావు తో పాటు పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు,అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ వీరభద్రస్వామి భద్రకాళి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను మేళతాళాల మధ్య కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కిషన్ రావు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం వేద పండితులు, యాగ్నికులు

స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవంతో ఆలయంలో బ్రహ్మోత్సవాల కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు వీరభద్ర స్వామి భక్తులు ప్రజలు దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తేజ విద్యాలయంలో సోలార్ బస్సు ప్రదర్శన

కోదాడ, జనవరి 11 (నినాదం న్యూస్)
ఎనర్జీ స్వరాజ్ ఫౌండేషన్ న్యూ ఢిల్లీఆధ్వర్యంలో సాంప్రదాయేతర ఇంధన వనరుల మీద అవగాహన కలిపించడం కోసం ఐ.ఐ.టి ఢిల్లీ లో పనిచేస్తున్న ఆచార్య చేతన్ సింగ్ సోలంకి గారు ఎనర్జీ స్వరాజ్ యాత్ర 2020-2030 చేపట్టారు. దేశ వ్యాపితంగా ఈ బస్సులో ప్రయాణిస్తు సాంప్రదాయేతర ఇంధనమైన సౌరశక్తి మీద అవగాహన కల్పిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం తేజ విద్యాలయలో సౌర శక్తితో నడిచే సౌరబస్సును విద్యార్థులకు చూపించడం జరిగింది. బస్సు ద్వారా అవగాహన కలిపిస్తున్న మేనేజర్ అభిషేక్ విద్యార్థులతో ముచ్చటించాడు. భవిష్యత్తు అంతా సాంప్రదాయ ఇంధన వనరులదేనని సౌరశక్తి చాలా చాలా ముఖ్యమైనదని పేర్కొన్నాడు. పాఠశాల పరిశోధన మరియు అభివృద్ధి నిర్వాహకుడు కిషోర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసాడు. భౌతిక శాస్త్ర అధ్యాపకులు షేక్ ఉస్మాన్ మరియు విజయ సాగర్ లు పిల్లలకు వివరించారు.

ఇటువంటి పరిశోధనలను విద్యార్థులకు చూపించడం ద్వారా వారికి పర్యావరణ అనుకూల శక్తివనరుల పట్ల అవగాహన కల్పించవచ్చని ప్రిన్సిపల్ రమాసోమిరెడ్డి పేర్కొన్నారు.

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

కాటారం, జనవరి 11 (నినాదం న్యూస్)
35 సంవత్సరాలుగా శాస్త్రీయ వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ను మహా ముత్తారం ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు గురువారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడానికి, పరిశీలన శక్తిని ,సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి ఇలాంటి సైన్స్ టాలెంట్ టెస్టులు దోహదపడుతున్నాయన్నారు ఎనిమిది తొమ్మిది పది తరగతుల విద్యార్థులకు పాఠశాల స్థాయిలో జనవరి 19న మండల స్థాయిలో జనవరి 27న జిల్లాస్థాయిలో ఫిబ్రవరి 3న జరిగే పరీక్ష జిల్లాల్లోని అన్ని ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొనేలా విద్యాశాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహాముత్తారం పెద్ది

ఆంజనేయులు, జడ్.పి.హెచ్.ఎస్ మహాముత్తారం ప్రధానోపాధ్యాయులు ఎండి మౌలానా మరియు సీనియర్ ఉపాధ్యాయులు అనిల్ గారు మండల్ జన విజ్ఞాన వేదిక కన్వీనర్ హెచ్ దేవి సింగ్ మరియు ఉపాధ్యాయ బృందం చే ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది

పేదలకు ఇచ్చిన పట్టాలు బుట్టదాఖలేనా..?

- ఇచ్చిన 75 గజాల స్థలం కు హద్దులు పెట్టని అధికార
- 45 మంది లబ్ధిదారుల ఎదురు చూపు, ఎమ్మార్వో ఆఫీసు యెదుట నిరసన

కేసముద్రం, జనవరి 11 (నినాదం న్యూస్)
తెలంగాణ ప్రభుత్వంలో పేద ప్రజలకు 75 గజాల ఇంటి స్థలాల పట్టాలు పంపిణీ చేయడం నాలుగు నెలల క్రితం జరిగింది. నాలుగు నెలలు గడుస్తున్న ల్యాండ్ చూపియట్లేదు అని దానిపై ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరగడం జరుగుతుంది ఎవరు పట్టించుకోక ఈరోజు ఎమ్మార్వో గారు సైట్ మీదికి గిర్దవారిని పంపించడం జరిగింది. వారు వచ్చి ప్లాట్లు చేస్తుండగా ఒక పార్టీ నాయకులు ఎమ్మార్వో గారికి ఫోన్ చేసి ప్లాట్లు చేయడాన్ని ఆపమని చెప్పడం జరిగింది. దాంతో ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన తెలుపడం జరిగింది ఈ కార్యక్రమం లో డొంకల రాజు కొమ్ము, నరేష్

కొలిపాక, ప్రహసిత్ నరేష్ ,శివ ,వెంకటేష్, నరసమ్మ, ప్రసాద్, తదితర బాధితులందరూ ఈ నిరసనలో పాల్గొనడం జరిగింది.

జడ్పిహెచ్ఎస్ మహాముత్తారం పాఠశాల నుండి కబడ్డీ పోటీలకు ఎంపిక

కాటారం, జనవరి 11 (నినాదం న్యూస్)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహా ముత్తారంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఏనుగు చేగువేరా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఈనెల 16 నుండి 18 వరకు జనగామలో జరగబోయే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనడం జరుగుతుందని వ్యాయామ ఉపాధ్యాయురాలు జి విజయలక్ష్మి తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి మౌలానా మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థికి అభినందించారు.

317 జీవోను పునః సమీక్షించాలి

- టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు గుండు సురేందర్

కేసముద్రం, జనవరి 11 (నినాదం న్యూస్)
ఇనుగుర్తి మండల కేంద్రంలో గల ప్రాథమిక పాఠశాలలో గురువారం టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు గుండు సురేందర్ అధ్యక్షతన సబ్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ.... స్థానికత ఆధారంగా కోరితెచ్చుకున్న తెలంగాణలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 317 వలన ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు స్థానికత కోల్పోయి సొంత జిల్లాను వదిలి పక్క జిల్లాల లో మారుమూల గ్రామాలలో విధులు నిర్వర్తించాల్సి న దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగస్తుల కుటుంబాలను చిన్నాభిన్నం చేసి ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఈ ప్రభుత్వం తక్షణమే ఈ 317 జీ వో ను పునః సమీక్షించి, సీనియార్టీ ఆధారంగా కాకుండా ఉద్యోగస్తుల సర్వీస్ పుస్తకంలో పొందుపరిచిన విధంగా వారికి జిల్లాను కేటాయించాలని కోరారు. కోర్టు కేసుల వలన నిలిచిపోయిన ప్రమోషన్ల ప్రక్రియను ప్రభుత్వం చొరవ చూపి ప్రమోషన్లు ఇవ్వడమే కాకుండా బదిలీలు కూడా చేపట్టాలన్నారు. ప్రధాన కార్యదర్శి కదిరె ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి పెండింగ్లో ఉంచిన మూడు డీఏలను తక్షణమే సంక్రాంతి కానుకగా ప్రకటించి, జనవరి నెల వేతనంతో పాటు అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కొమ్ము రాజేందర్ ,ఆడిట్ కమిటీ కన్వీనర్ సారంగపాణి , కార్యదర్శి కోటేశ్వర్ ,సభ్యులు శ్రీశైలం సతీష్ లు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేద దళితులకు తక్షణమే దళితబంధు నిధులు విడుదల చేయాలి

కేసముద్రం, జనవరి 11 (నినాదం న్యూస్)
గురువారం నాడు కేసముద్రం మండల తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ చెరుకు బాబుకు అర్హులైన దళిత బంధు లబ్ధిదారులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అర్హులైన దళిత బంధు లబ్ధిదారులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్ర వ్యాప్తంగా మరియు కేసముద్రం మండలంలో నిరుపేద దళితులను దళిత బంధు లబ్ధిదారులల్లో జిల్లా కలెక్టర్ అనుమతితో అధికారులు ఎంపిక చేయడం జరిగిందని, ఎన్నికల కోడ్ కారణంగా ఆయా నిధుల విడుదల నిలిపివేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే అర్హులైన లబ్ధిదారులందరికీ దళిత బంధు నిధులు విడుదల చేసి నిరుపేద దళితులకు చేయూతనందిచాలని వారు కోరారు. తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చిన వారిలో మిట్టగడుపుల మహేందర్, మందుల కృష్ణమూర్తి, వేల్పుకొండ ఏలియా, మంద మహేష్, మంద ప్రవీణ్, జల్లంపల్లి శ్రీకాంత్, సుధాకర్, పందుల వీరన్న, లింగాడపుల సురేష్, అలసరి శ్రీనివాస్, దేవరకొండ విద్యాసాగర్, నద్దునూరి సారంగం, పులిపాక ప్రవీణ్ కుమార్, గుండాల ఉపేందర్, కొమ్ము వెంకట నరసయ్య తదితరులు ఉన్నారు.

ఫ్యూచర్ లైన్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 11 (నినాదం న్యూస్)
నగరంలోని ఫ్యూచర్ లైన్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ స్వప్న మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు రంగులతో ముగ్గులు వేసి, ముగ్గుల కలహాలంలో విద్యార్థి విద్యార్థులు డాన్స్ చేసి టీచర్స్ తో ఆనందం పంచుకున్నారు. సంక్రాంతి పండుగ ద్వారా విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయం గుర్చి తెలుసుకునే అవశ్యకత ఉందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, సుమలత, మంజుల పాల్గొన్నారు.

వికసిత్ భారత సంకల్ప యాత్ర సన్నాహక సమావేశం

పరకాల, జనవరి 11 (నినాదం న్యూస్)
పరకాల పట్టణ కేంద్రంలో నిర్వహించిన వికసిత్ భారత సంకల్ప యాత్ర'కి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు విజయ రామారావు పాల్గొన్నారు. గురువారం పరకాల మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరకాల బ్రాంచ్ మేనేజర్ జి. రమేష్, పరకాల మున్సిపల్ కమిషనర్ టి శేష ఆంజనేయ స్వామి ఆధ్వర్యంలో వివిధ అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయ రామారావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలను సమాజంలో అట్టడుగు స్థాయికి తీసుకెళ్లందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలపై అవగాహన, వివిధ విభాగాల 18 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడికక్కడే కేంద్ర ప్రభుత్వ పథకాలను వెనవెంటనే లబ్ధి చేకూరే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రజల భాగస్వామ్యం పెంపొందించేందుకు కేంద్రప్రభుత్వం వికసిత భారత్ సంకల్ప్ యాత్ర అనే కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించబడుతుందని అన్నారు. దేశంలోని అన్ని జిల్లాలలోని అన్ని గ్రామ పంచాయితీలు, పట్టణ స్థానిక సంస్థల మీదుగా సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, కాచం గురుప్రసాద్ ,బిజెపి నాయకులు కందగట్ల సత్యనారాయణ, దేవునూరి మేఘనాథ్, ఆర్ పి జయంత్ లాల్, మార్త బిక్షపతి, బెజ్జంకి పూర్ణ చారి, పిట్ట వీరస్వామి, సిరంగి సతీష్, పాలకుర్తి తిరుపతి, ప్రతాప్, స్థానిక ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

శ్రీమహానంది కోలాట కల బృందం క్యాలెండర్ ఆవిష్కరణ

పరకాల, జనవరి 11 (నినాదం న్యూస్)
సడికుడ మండలం సర్వపురం గ్రామానికి చెందిన శ్రీ మహానంది కోలాటకళాకారుల బృందం చే ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ మహానంది కోలాట కళాకారుల బృందం సమాజంలో ఒక దిక్సూచిక ఏర్పడి నూతన సంవత్సర క్యాలెండర్ రూపొందించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. మహిళా శక్తి మహాశక్తి అని నిరూపించుటకు స్ఫూర్తిదాయకంగా నిలువరించుటకు క్యాలెండర్ ఆవిష్కరణ చేపట్టడం చాలా గర్వంగా ఉందన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలను అందించేందుకు మీకు తోడుంటానని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ మహానంది కోలాట కలాబృందం అధ్యక్షురాలు మోరే స్వరూపను అభినందిస్తూ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరిస్తూ ప్రతి ఒక్కరు ఏదో ఒక రంగంలో రాణించేలా ఈ కోలాట కళాబృందాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భోగి అంజలి, కోలాటం కళాబృందం నాయకులు కార్యదర్శి భోగి అంజలి, డ్యాన్స్ మాస్టర్ ధోని రంజిత్, కాంగ్రెస్ పార్టీ సర్వపురం గ్రామ కమిటీ అధ్యక్షులు భోగి మనోహర్ స్వామి, సీనియర్ నాయకులు దండు మొగిలి, పెరువాల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ యూనియన్ క్యాలెండర్ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం

భీమదేవరపల్లి, జనవరి 11 (నినాదం న్యూస్)
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్ రూపొందించారు. ఈ క్యాలెండర్ ను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా బుధవారం కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. మండలంలోని కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన పొన్నం ప్రభాకర్, జర్నలిస్ట్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. వీరభద్ర స్వామి కళ్యాణం సందర్భంగా జర్నలిస్ట్ యూనియన్ క్యాలెండర్ ను ఆవిష్కరించడం పట్ల జర్నలిస్టులు ఆనందం వ్యక్తం చేశారు. భీమదేవరపల్లి మండలంలోని స్థానిక ఆలయాల చిత్రాలతో కూడిన నూతన క్యాలెండర్ ను రూపొందించామని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, చిదురాల సురేష్, నారగోని నరేందర్ గౌడ్, గజ్జల సురేష్, మొగిలిపాలెం రాంబాబు, జర్నలిస్టు యూనియన్ నాయకులు మాట్ల హరికుమార్, మాదుగుల రామకృష్ణ, కనకం వెంకటేష్, మేకల శ్యామ్, అళ్లకొండ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వడ్డె ఓబన్న స్ఫూర్తితో వడ్డెర యువత సామాజిక న్యాయ సాధనకై ఉద్యమించాలి

- బహుజన లెఫ్ట్ ఫ్రంట్-బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 11 (నినాదం న్యూస్)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగాస్వాతంత్ర్య సమర యోధుడు వడ్డె ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా జరపడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి వర్గానికి బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్, తెలంగాణ వడ్డెర జెఎసి కన్వీనర్ దండి వెంకట్ ధన్యవాదాలు తెలిపారు. గురువారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వడ్డె ఓబన్న 217వ జయంతి ఉత్సవాలను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని టీఎస్జీవో కార్యాలయం జరిగిన సమావేశంలో దండి వెంకట్ మాట్లాడుతూ మహాత్మా జోతిబా పూలే చెప్పినట్లు విద్య లేకపోతే విజ్ఞానం రాదని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు అధికారంలోకి రాని జాతి అంతరించిపోతుందని చెప్పిన విధంగా నేడు భారతదేశంలో సామాజిక న్యాయం సమగ్రాభివృద్ధి దక్కని జాతుల్లో వడ్డెర జాతి ఒకటని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు డి. నాగేష్,జిల్లా కార్యదర్శి బత్తుల శంకర్ , జిల్లా ఉపాధ్యక్షులు ఎత్తరి రాములు,వడ్డెర జెఎసి జిల్లా నాయకులు వేముల రాందాస్, వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇ.సాయిలు , జిల్లా నాయకులు పి.వెంకటేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రైవేటు వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్

వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 11 (నినాదం న్యూస్)
వనపర్తి జిల్లా లోని ప్రైవేటు పీఎంపీ ఆర్ఎంపీ డాక్టర్లు గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని. అవసరమైనసమయంలోప్రజల ఆరోగ్యం కోసం పనిచేయాలి తప్ప లేనిపోని కేసులు తీసుకుని రిస్క్ చేయొద్దని జిల్లా వైద్యాధికారి జయచంద్ర మోహన్ అన్నారు గురువారం రోజు ఆయన వనపర్తి పట్టణంలోని ఎంబి గార్డెన్లో ఏర్పాటుచేసిన జిల్లాలోని పీఎంపీ ఆర్ఎంపీ డాక్టర్ల ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా పి.ఎం.పి ఆర్ఎంపీ డాక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు ప్రజల ఆరోగ్యం కోసం పని చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య చికిత్సలు మాత్రమే సేవలందించాలని హై స్థాయిలో సేవలు చేయడం సరైన విధానం కాదని అన్నారు ముఖ్యంగా డెలివరీలు కాన్పులు చేయరాదని కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని స్కానింగ్ కు పంపరాదని లెటర్ ప్యాడ్ మీద పేరుతో మెడిసిన్ రాయరాదని ఒకే సెంటర్లో మెడికల్ షాపు ప్రథమ చికిత్స కేంద్రం ఉండరాదు అన్నారు సీరియస్ కేసులు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయాలని కోరారు గ్రామీణ ప్రాంత వైద్యులు పరిధి నుంచి వైద్యం అందించడం విధానపరం కాదని తెలిపారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సేవలందించే మీరు నిత్యం ప్రజల దగ్గర ఉండడం పట్ల వారి ఆరోగ్య సూచనలు సలహాలు ఇచ్చి వారి జీవనశైలిలో మార్పు తీసుకురావాలని ఒకప్పటి జీవన విధానంలో రోగాలకు గురి కాకుండా ఎంతో ఆరోగ్యంగా జీవించిన కాలాలు ఉన్నాయని అప్పటి రోజులు లేకపోవడం పట్ల ప్రజల్లో మార్పు రావడం ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవడం తెలిసి కూడా విధాన పరమైన మార్పు రాకపోవడంతో దాదాపు 30 ఏళ్ల వయసు వారి నుంచి బీపీలు షుగర్ ను వస్తున్నాయని అందుకు రోగులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు ముఖ్యంగా మందులతో పండించిన పంటల మూలంగా సర్వరోగాలు వస్తున్నాయని రోగాలు పెరగడం మందులు వాడడం మూలంగా అనారోగ్యాలకు గురి కావడంతో చిన్న ఏజ్ లోనే ఎన్నో రోగాల పాలన పడుతున్నారని తెలిపారు అందుకుగాను ఇతర దేశాల్లో దాదాపు 180 దేశాల్లో వ్యాయామం చేయడం యోగా చేయడం పట్ల మన ఆరోగ్యాన్ని కాపాడుకుంటామని అలా కాని ఎడలసర్వరోగాలతో సతమతమవుతున్నారని అందుకు గ్రామీణ ప్రాంతాల్లోని వైద్యులుగా పనిచేస్తున్న మీరు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు ముఖ్యంగా జొన్నలు కొర్రలు సద్దలు రాగులు ఆరోగ్యానికి ఎంతో మంచిదని వాటిని అలవాటు చేసుకుంటే చాలా పరకు రోగాలు దూరం అవుతాయని అందుకు ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకునేలా ఉండాలని అందులో గ్రామీణ ప్రాంతంలో ఉండే మీరు సేవలు కల్పించాలని సూచించారు అనంతరం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న పీఎంపీఆర్ఎంపీ డాక్టర్లు తప్పనిసరిగా చిన్నచిన్న ఏడేడు చికిత్సలు ప్రజలకు అందించాలని లేనిపోని హైరిస్కు వైద్య సేవలు అందించడం పట్ల మీకు గాని మా డిపార్ట్మెంట్ గాని లేనిపోని సమస్యలు తీసుకురావద్దని అన్నారు ముఖ్యంగా మీ పరిధి వరకు వైద్య సేవలు అందించాలని కావాల్సిన సలహాలు సూచనలు తీసుకొని ముందుకు వెళ్లాలని అలా కానీవెడల చట్టపరమైన

చర్యలు తీసుకోవాల్సి వస్తుందని చెప్పారు మీరు ఆరోగ్యంగా ఉంటూ ప్రజల ఆరోగ్యం కోసం పనిచేయడం సంతోషమని అదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరం ముందుకు వెళుతూ పని చేద్దామని చెప్పారు ముఖ్యంగా జిల్లాలోని వివిధ మండలాల్లో ఆడ మగ వ్యత్యాసాలు లేకుండా కుటుంబ నియంత్రణను గ్రామీణ మహిళలకు వివరిస్తూ ఆడపిల్ల పుడితే కష్టాలని కాకుండా వారికి కావలసిన సలహాలు సూచనలు ఇచ్చి వైద్యపరమైన సూచనలు అందించాలని తెలిపారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే మీరు అబార్షన్లు కానీ ఐ యాంటీబ్యాటిక్ డోసులు ఇచ్చి రిస్కు పడకుండా చూసుకోవాలని అలా జరిగితే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సూచించారు క్రమంలో మాస్ మీడియా అధికారి చంద్రయ్య జై మధు హెల్త్ ఎడ్యుకేటర్ ఆర్ఎంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ కార్యదర్శి చిన్న డానియల్ టౌన్ అధ్యక్షులు ప్రసాద్ కోశాధికారి విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవీరభద్ర స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

- పట్టు వస్త్రాలు సమర్పించిన ఈఓ
- భారీగా తరలివచ్చిన భక్తజనం

భీమదేవరపల్లి, జనవరి 11 (నినాదం న్యూస్)
ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో బుధవారం రోజు వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవార్ల కళ్యాణంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయినాయి. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా అత్యంత వైభవంగా స్వామివారి కల్యాణ తంతు జరిగింది.హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో బుధవారం రాత్రి స్వామివారి కల్యాణం వైభవంగా సాగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ వేడుకలతో కల్యాణ ప్రాంగణం భక్త జనులతో కిక్కిరిసిపోయింది. ముందుగా ఆలయంలో వేద పండితులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి కిషన్ రావు తో పాటు పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు,అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ వీరభద్రస్వామి భద్రకాళి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను మేళతాళాల మధ్య కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా

ఆలయ ఈవో కిషన్ రావు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం వేద పండితులు, యాగ్నికులు స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవంతో ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయిన, అగ్ని గుండాలతో ఉత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల అనిత, వైఎస్ ఎంపిపి మాడుగుల ఎజ్రా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టంపల్లి ఐలయ్య, ఊసకోయిల ప్రకాష్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

దళిత బంధు లబ్ధిదారుల ఫ్రీజింగ్ ఎత్తివేయాలి

- కలెక్టరేట్ ఎదుట దళిత సంఘాల ఆందోళన

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 11 (నినాదం న్యూస్)
దళిత బంధు పథకం లబ్ధిదారుల ఎంపిక జరిగి ఖాతాలలో డబ్బులు పడినప్పటికీ, మరి కొంతమంది అర్హులుగా ఉన్నప్పటికీ, దళిత బంధు పథకాన్ని నిలిపివేయడాన్ని నిరసిస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు దండు చంద్రశేఖర్, మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ ఆర్థిక అభివృద్ధికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా దళితులను సమిధులుగా మార్చద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు భూమయ్య, మోహన్, తదితరులు మాట్లాడారు

పెండింగ్ వేతనాలు ఇప్పించాలని వినతి

జిల్లా అధ్యక్షుడు పి. అరుణ్ కుమార్

వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 11 (నినాదం న్యూస్)
తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం రోజు వనపర్తి జిల్లా మిషన్ భగీరథ కార్మికులకు గత ఐదు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే కాంట్రాక్టర్లతో ఇప్పించాలని ఎస్సీ జగన్మోహన్ కు జిల్లా కమిటీ తరపున వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా ఎస్సీ వారితో మాట్లాడుతూ కాంట్రాక్టర్ సబ్ కాంట్రాక్టర్లతో మాట్లాడి మీ 5 నెలల పెండింగ్ వేతనాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారని 2022 డిసెంబర్లో కాంట్రాక్టర్ యూనియన్ నాయకుల కార్మికుల మధ్య ఒక ఒప్పందం జరిగిందని దాని ప్రకారం మెగా కంపెనీ ఏవిధంగా జీతాలు పిఎఫ్ ఇస్తుందో అదే పద్ధతి అమలు చేసేందుకు చల్లా కంపెనీ యాజమాన్యం సబ్ కాంట్రాక్టర్ నేటికీ ఒప్పందాన్ని అమలు చేయడం లేదని 2024 సంవత్సరంలో కచ్చితంగా పాత ఒప్పందం ప్రకారం అన్ని అమలు చేసేలా యూనియన్ నాయకులకు కార్మికులకు హామీ ఇచ్చారు జిల్లా అధ్యక్షులు తెలిపారు అనంతరం జిల్లా అధ్యక్షుడు పి అరుణ్ కుమార్ మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులకు నెల నెల జీతాలు ఇవ్వడానికి ప్రభుత్వం బిల్లులు ఇవ్వట్లేదని కాంట్రాక్టర్లు చెప్పడంతో మా కార్మికులకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే సబ్ కాంట్రాక్టర్లకు బిల్లులను వారి యొక్క సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని ఎస్సీ ని కోరారు కాంట్రాక్టర్ అధికారుల మధ్య కార్మికులకు వివిధ సాంప్రదాయ పద్ధతిలో జరిగే పండుగలు కుటుంబంతో ఆనందంగా చేసుకునే పరిస్థితి లేదన్నారు కావున ప్రభుత్వ అధికారులు కాంట్రాక్టర్ మా కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్టియు ఈ సందర్భంగా కోరడమైనది కార్యక్రమంలో కార్మికులు విజయ్ వెంకటేష్ నిరంజన్ శేఖర్ వెంకటయ్య సాయి వెంకటేష్, రాములు మాజీ పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీఎస్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 11 (నినాదం న్యూస్)
నగరంలోని నవ్య భారతి గ్లోబల్ పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు పండగ సాంప్రదాయ దుస్తులను ధరించి ఉదయం పాఠశాలకు చేరుకున్నారు. విద్యార్థులందరికీ ముగ్గుల పోటీలు పతంగుల పోటీలు ఫాన్సీ డ్రెస్ కాంపిటీషన్ లు నిర్వహించారు అనంతరం విద్యార్థులను ఉద్దేశిస్తూ పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్ ప్రిన్సిపల్ శ్రీదేవి లు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అన్ని పండగలు మా పాఠశాలలో జరుపుకుంటామని దాని పురస్కరించుకొని ఈరోజు గురువారం మా పాఠశాలలో సంక్రాంతి సంబరాలు జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీలు పతంగుల పోటీలు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలలో విజయం సాధించిన వారికి మేమొంటోలు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ టి లత వైస్ ప్రిన్సిపాల్ సరిత అధ్యాపక బృందం పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడు కాశన్న యాదవ్కు సన్మానం

వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 11 (నినాదం న్యూస్)
తెలంగాణ ఉద్యమకారుడు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మాజీ యాదవ సంఘం అధ్యక్షుడు కాంగ్రెస్ నేత ఎమ్మెల్యే వంశీకృష్ణ గెలుపుకు కృషి చేసి ఆయన గెలుపు కోసం పని చేసిన కాశన్న యాదవును గురువారం రోజు వనపర్తి జిల్లా వచ్చిన సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్ వారి వాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నాగర్ కర్నూల్ జిల్లాలో ఐక్యవేదిక విస్తరించాలని దాని ఉద్యమాల వలన ప్రజలకు చాలా లాభాలు ఉన్నాయని ఐక్యవేదిక అధ్యక్షులకు కాశన్న యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక విస్తరించాలని ఉద్యమాల వలన ప్రజలకు చాలా లాభాలు ఉన్నాయని మేము చూస్తున్నంతవరకు వనపర్తి లో మీ ఉద్యమాల వలన ప్రజలు ప్రజా గొంతుకలను ఆశిస్తున్నారని అందుకే మీరు అఖిలపక్ష ఐక్యవేదిక వ్యవస్థకు అధ్యక్షులుగా ఉన్నారని అందులో

భాగంగానే నాగర్ కర్నూల్ అధ్యక్షున్ని నియమించాలని ఆయన ఈ సందర్భంగా కోరినట్లు తెలిపారు దానితో సతీష్ యాదవ్ సంతోషంగా స్వీకరించినట్లు తెలిపారు అతిథిగా వచ్చిన కాశన్న యాదవును సతీష్ యాదవ్ తో పాటు శివకుమార్ రేవల్లి రాములు హనుమంతు తదితరుల సన్మానించారు.

ఉపాధ్యాయులే సమాజ మార్పు తీసుకురావాలి

- జిల్లా కలెక్టర్ తేజస్సు నందలాల్ పవర్

వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 11 (నినాదం న్యూస్)
ఉపాధ్యాయులే సమాజ మార్పు తీసుకురావాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం పెద్దమందడి మండలంలోని పామిరెడ్డి పల్లి గ్రామంలోని ప్రాథమికొన్నత పాఠశాలతో పాటు బలిజపల్లి, జంగమాయపల్లి జంట గ్రామాల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలతో పాటు ఖిల్లాఘన్ పూర్ మండల కేంద్రము లోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల రికార్డులను పరిశీలించారు. జంట గ్రామాల ప్రధానోపాధ్యాయురాలు మంజులత తో మాట్లాడుతూ అనుమతి లేకుండా ఉపాధ్యాయులు గైర్హాజరు కాకుడదని తెలిపారు. రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన ను అందించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అన్ని రంగాలలో రాణించేలా తీర్చిదిద్దాలని చెప్పారు. మంచి అలోచనలు విద్యార్థులకు వచ్చేలా ఉపాధ్యాయులు అవగాహన కలిగించాలని చెప్పారు. అనంతరం సంక్రాంతి పర్వదినంను పురస్కరించుకుని రంగవళ్ళులు అల్లీ రంగులు వేసిన చిన్నారి బాలికలతో మాట్లాడారు. గాలిపటాలు ఎగురవేసిన బాయ్స్ తో కలెక్టర్ సరదాగా మాట్లాడారు. గాలిపటం ఎగురు వేసి బాయ్స్ కు అభినందనలు తెలిపారు. ముగ్గుల పోటిలో పాల్గొన్న బాలికలకు నోట్ పుస్తకాలను బహుమతులుగా అందజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు, స్వామి వివేకానంద జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఖిల్లాఘన్ పూర్ జడ్పీ బాలుర హైస్కూల్ ను కలెక్టర్ ఆకస్మికముగా తనిఖీ చేశారు. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల గైర్హాజరు దృష్టి సారించాలని చెప్పారు. పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల పట్ల మరింత శ్రద్ధ తీసుకోవాలని గణితం, ఆంగ్ల భాష పై పట్టు సాధింపజేయాలని తెలిపారు. విద్యార్థులకు స్ఫూర్తి దాయకమైన అలవాట్లు నేర్పించాలని తెలిపారు. ఖిల్లాఘన్ పూర్ మండల కేంద్రము లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రి కి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ రంజిత్ రెడ్డి కి ఆదేశాలు జారి చేశారు. ఆపరేషన్ థియేటర్, ప్రసూతి వార్డు, ల్యాబ్ లను పరిశీలించారు. సీజనల్

వ్యాధుల పై ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం ను కలెక్టర్ సందర్శించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ పాండుతో మాట్లాడుతూ ప్రభుత్వ భూములను పరిరక్షించాలని, వక్ఫ్ భూముల వివరాలను సమర్పించాలని తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేయించాలని, భూ సమస్య లు పరిష్కరించాలని, వివిధ సర్టిఫికేట్ లను సకాలంలో మంజూరు చేయాలని ఆదేశాలను జారి చేశారు. ఈ కార్యక్రమంలో యంపీడఓ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడంపై ఆమరణ నిరాహార దీక్ష

- కట్టడాన్ని కూల్చివేసిన మునిసిపల్ సిబ్బంది
- ఆమరణ దీక్షను విరమింపజేసిన పోలీసులు
- ఆమరణ నిరాహార దీక్ష చేస్తే తప్ప న్యాయం జరగదా..?

జమ్మికుంట, జనవరి 11 (నినాదం న్యూస్)
జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ సర్వే నెంబర్ 688 లోని ప్రభుత్వ భూమిలో అదే కాలానికి చెందిన కౌన్సిలర్ శ్రీపతి నరేష్ అక్రమ నిర్మాణం చేపట్టాడని వెంటనే దాన్ని కూల్చివేయాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసిన స్పందించకపోవడంతో అదే హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన మాజీ వార్డు సభ్యులు తూడి రవిచందర్ రెడ్డి గురువారం ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. అయితే ఇదే కాలనీకి చెందిన మాజీ వార్డు సభ్యుడు తూడి రవిచందర్ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం స్థానిక తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ లతో పాటు మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ (వరంగల్) కు అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు చేశాడు. అయినప్పటికీ ఎవరు పట్టించుకోకపోగా, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రవిచందర్ రెడ్డి గురువారం పట్టణ నడిబొడ్డున ఉన్న గాంధీ చౌరస్తా వద్ద కొంతమందితో కలిసి ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ వెంటనే తన సిబ్బందిని హౌసింగ్ బోర్డ్ కాలనీకి పంపించి జేసీబీ తో అక్రమ కట్టడాన్ని కూల్చివేశారు. అయినప్పటికీ మున్సిపల్ కమిషనర్ దీక్ష శిబిరానికి వచ్చి పూర్తి సమాచారం ఇవ్వాలంటూ రవిచందర్ రెడ్డి అలాగే ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నాడు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి దీక్షను విరమించాలని చెప్పారు. అందుకు దీక్షకు కూర్చున్న వారు ససేమిరా అనడంతో పోలీసులు జోక్యం చేసుకొని ఆమరణ నిరాహార దీక్షకు పర్మిషన్ లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గాంధీ చౌరస్తా వద్ద కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎట్టకేలకు పోలీసులు నచ్చజెప్పి దీక్షను విరమింపజేశారు. కాగా భారతీయ జనతా పార్టీ నాయకులు ఆమరణ నిరాహార దీక్షకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు జీడి మల్లేష్ మాట్లాడారు. ఏ పార్టీ నాయకులైన, ఏ స్థాయిలో ఉన్న వారైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

ఆమరణ నిరాహార దీక్ష చేస్తే తప్ప న్యాయం జరగదా.?

అక్రమ కట్టడాలపై అక్రమ నిర్మాణాలపై భూకబ్జాదారులపై స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కానీ రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదులు చేస్తే అధికారులు స్పందించడం లేదని స్థానికంగా చర్చ జరుగుతుంది. ఒక మనిషి సాక్షాదారాలతో భూ అక్రమణ జరిగిందని నిరూపించిన నెల రోజుల నుండి అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోని అధికారులు గురువారం ఆమరణ నిరాహార దీక్షకు దిగితే వెంటనే స్పందించి కూల్చివేయడంతో ప్రజలు ఆశ్చర్యపోయారు. మున్సిపల్ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని కొంతమందికి అనుకూలంగా వ్యవహరిస్తూ పట్టణంలో అక్రమంగా భూకబ్జాలు చేసిన వారికి అండగా ఉంటున్నట్లు స్థానిక బిజెపి నేతలు ఆరోపించారు. ఈ ఒక్క విషయంలోనే కాదు పట్టణంలో అక్రమాలకు గురైన స్థలాలను వెంటనే అధికారులు ఖాళీ చేయించాలని లేనిపక్షంలో బిజెపి పార్టీ పక్షాన పోరాటం కొనసాగిస్తామని బిజెపి పట్టణ అధ్యక్షుడు మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆమరణ నిరాహార దీక్ష చేస్తే తప్ప న్యాయం జరగదా అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

సివిల్ సప్లై ఎండీని మర్యాదపూర్వకంగా కలిసిన తుమ్మేటి

జమ్మికుంట, జనవరి 11 (నినాదం న్యూస్)
జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి గురువారం రోజున సివిల్ సప్లై మేనేజింగ్ డైరెక్టర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ ఐపీఎస్ ను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన హుజురాబాద్ నియోజకవర్గంలో రైస్ మిల్లు యజమానులు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి దాని రిసైకిలింగ్ చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని, అలాంటి మిల్లు యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని తుమ్మేటి సమ్మిరెడ్డి సివిల్ సప్లై మేనేజింగ్ డైరెక్టర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ ను కోరారు. అదేవిధంగా రానున్న రోజుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు సవ్యంగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన మీడియాతో తెలిపారు.

ప్రభుత్వ బాలికల పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

జమ్మికుంట, జనవరి 11 (నినాదం న్యూస్)
జీవితములో కొత్త వెలుగులు రావడానికి ప్రతీకనే సంక్రాంతి అని తెలుగువారు ఈ పండుగను మూడు రోజులు ఘనంగా జరుపుకుంటారని జమ్మికుంట బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. బాలికల పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆయన ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మొదటి రోజైన భోగి రోజున చిన్నపిల్లలకు భోగి పళ్ళు పోయడం వలన క్రూర దృష్టి నుండి పిల్లలను దూరం చేయవచ్చుననే నమ్మకం మనవారికి ఉన్నదని జమ్మికుంట బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సుధాకర్ తెలిపినారు. ఈ రోజు స్థానిక జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే జరిగిన ముందస్తు సంక్రాంతి సంబురాలలో వారు పాల్గొని సందేశమిచ్చారు. సంక్రాంతికి ఇండ్ల ముందు ముగ్గులు పెట్టుకోవడం ప్రత్యేకమైనదని దీనిలో ఖగోళ శాస్త్రవిషయాలు దాగి ఉన్నాయని తెలిపారు. ఇంటి ముందు చక్కగా కాలపి చల్లి శుభ్రపరిచిన ప్రాంగణం ఆకాశానికి సాంకేతమని అందులో పెట్టె చుక్కలు నక్షత్రాలని, చుక్కలను కలిపి గీతల ద్వారా ముగ్గులు వేయడం కాలంతో ఖగోళములో వచ్చే మార్పులకు సాంకేతమని వివరించారు. చివరి రోజైన కనుమనాడు రైతులు పశువుల పూజచేసుకొని వ్యవసాయం ద్వారా చక్కటి పంటలు పండాలని కోరుకుంటారని తెలిపినారు. విద్యార్థినీలు ప్రాంగణములో అందమైన మొగ్గలు పెట్టగా అబ్బాయిలు పతంగులతో సంబురాలు జరుపుకున్న ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సారయ్య, అవినాష్ వీరాచారి రామేషాచార్య,రమాకుమారి,రేణుక ఇందిరా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్‌లో నూతన నియామకాలు

కరీంనగర్, జనవరి 11 (నినాదం న్యూస్)
జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు శ్రావణ్ నాయక్ ఆధ్వర్యంలో నూతన నియామకాలు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి నగర అధ్యక్షులు కోమిటిరెడ్డి నరేందర్రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నియామక పత్రాలు ఇవ్వనైనది ఇక్కడితో మీయొక్క బాధ్యతలు మరింత పెరిగాయి అని అన్నారు నూతనంగా జిల్లా ఉపాధ్యక్షులుగా భూక్య ప్రేమ్ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి మూడవత్ వినోద్ నాయక్, కొత్తపల్లి మండల అధ్యక్షులుగా లావుడియా సుధాకర్ నాయక్,కొత్తపల్లి పట్టణ అధ్యక్షులుగా కూతటి శ్రీనివాస్ను నియమించడం జరిగింది. ఈ నియామక కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, అసెంబ్లీ యూత్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, కొత్తపల్లి మండల అధ్యక్షులు పంజలా స్వామి గౌడ్, అమీర్, నాగప్రసాద్, లావుడియా రంగా నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణ లక్ష్యంగా పనిచేయాలి

- అడిషనల్ డీజీపీ గోయల్

జగిత్యాల, జనవరి 11 (నినాదం న్యూస్)
పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలతో సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన చర్యల గురించి పై హైదరబాద్ నుండి అడిషనల్ డీజీపీ షిక గోయల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీజీపీ మాట్లాడుతూ పెరిగిపోతున్న సాంకేతికతకు తగ్గట్టుగానే దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ శాఖ ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించి ప్రతి పోలీస్ స్టేషన్ లో ఒకరిని సైబర్ వారియర్ గా నియమించడం జరిగిందని వెల్లడించారు. జిల్లా స్థాయిలో కూడా ఒక డిఎస్పి స్థాయి అధికారి ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న సైబర్ నేరాల దర్యాప్తును పరిశీలించటం పెరుగుతుందని అన్నారు. సైబర్ నేరాలను అదుపు చేయడంతో పాటు ప్రజలు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా అవగాహన కల్పించడం, అన్ని స్థాయిల పోలీస్ అధికారులకు సైతం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సైబర్ క్రైమ్స్ పట్ల మరింత అవగాహన కలిగిఉండాలని అన్నారు . చాలామంది ప్రజలు అవగాహన లోపం వల్ల సైబర్ క్రైమ్ బారిని పడుతున్నారని ముఖ్యంగా ఓటిపి ఫ్రాడ్స్ ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా ప్రజలను చైతన్యపరిచి 1930కు కాల్స్ చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వివిధ జిల్లాల్లో, వివిధ రాష్ట్రాల్లో సైబర్ నేరగాళ్లు ను అరెస్ట్ చేసిన సందర్భంలో వారిని పిటి వారెంట్ పై తీసుకొచ్చి అరెస్ట్ చేయాలని సూచించారు. సైకాప్స్ వంటి నూతన సాంకేతికను ఉపయోగించి సైబర్ నేరస్తులను పట్టుకోవాలని అన్నారు. అనతరం పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు ఇతర సీనియర్ పోలీసు అధికారుల నుండి సైబర్ నేరాల నియంత్రణ పై తీసుకోవలసిన చర్యల పై పలు సూచనలు చేయడం జరిగింది. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్,అదనపు ఎస్పీ ప్రభాకర రావు, సైబర్ క్రైమ్ డీఎస్పీ సురేష్ , ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్నకొండ తాపీమేస్త్రి సంఘం అధ్యక్షులుగా అంజయ్య

చొప్పదండి, జనవరి 11 (నినాదం న్యూస్)
ఆర్నకొండలో గురువారం జరిగినటువంటి శ్రీ రాజరాజేశ్వర తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షుని ఎన్నికలో భాగంగా అధ్యక్షునిగా మోదుంపల్లి అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికకావడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా గద్దపాక నర్సయ్య, క్యాషియర్ గా కడారి అశోక్, సంఘ సభ్యులుగా గొల్ల గట్టయ్య, సీపెల్లి నర్సయ్య, అంజయ్య, రాయమల్లు, పలువురిని నియమించడం జరిగింది.

ఎఫ్‌సీఐ గోదాములు,రైస్ మిల్లును తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

- గడువు లోపల సిఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించాలి
- అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్

జమ్మికుంట, జనవరి 11 (నినాదం న్యూస్)
జమ్మికుంట పట్టణంలోని ఎఫ్ సి ఐ గోదాములలో అలాగే సప్తగిరి రైస్ మిల్లులో ఉన్నటువంటి సీఎంఆర్ ధాన్యాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్. గురువారం కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ సిఎంఆర్ రైస్ కు సంబంధించిన స్టాక్ వివరాలను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గోదాంలలో పరిశీలించి అక్కడి నుండి స్థానిక సప్తగిరి రైస్ మిల్లులో సిఎంఆర్ ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం ప్రభుత్వం ఇచ్చిన గడువు లోపల ఎఫ్సీఐకి బియ్యాన్ని అందించాలని ఆమె మిల్లు యజమానిలకు సూచించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ ఆర్డిఓ రాజు జమ్మికుంట హుజురాబాద్ తహసిల్దార్లు రజనీర్ రెడ్డి విజయ్ కుమార్ డిప్యూటీ తాసిల్దార్ వసంత్ కుమార్ సివిల్ సప్లై ఫుడ్ ఇన్స్పెక్టర్ వినోద్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సంతోష్ కుమార్ తిరుపతి శేఖర్ పాల్గొన్నారు.

జ్యోతి హైస్కూల్‌లో ఘనంగా ముందుస్తు సంక్రాంతి వేడుకలు

జగిత్యాల, జనవరి 11 (నినాదం న్యూస్)
సంక్రాంతి పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంన్ని పాఠశాల డైరెక్టర్ శ్రీ బీయ్యాల హరి చరణ్ రావు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంక్రాంతి అనగా నూతన క్రాంతి . సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణం అంటారని తెలిపారు. అయితే ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారని, సంక్రాంతిని మూడు రోజుల పాటు ఎంతో ఆనందంగా చేసుకుంటారని పేర్కొన్నారు. విద్యార్థినీ లు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. విద్యార్థులూ వేసిన హరిదాసు వేషాలు, వేంకటేశ్వరా స్వామి, గొదా దేవి వేషాలు ఆకట్టుకున్నాయి. గంగిరెద్దు , బసవన్న వేష దారులు వేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థినీ , విద్యార్థులూ భోగి మంటల చుట్టూ చేసిన నృత్యాలు వీక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీ బియ్యాలా హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, రజిత మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఘనంగా పొంగల్ ప్లే

కరీంనగర్, జనవరి 11 (నినాదం న్యూస్)
క్రీడలతో విద్యార్థులకు చాలా లాభాలు జరుగుతాయని ప్రత్యేకంగా ధృడ సంకల్పంతో పాటు పోటీ తత్వాన్ని పెంపొందించ వచ్చునని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ముందస్తూ సంక్రాంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన పోంగల్ ప్లే కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు పలువురు భారతీయ క్రీడాకారుల గుర్చి గుర్తుచేస్తూ కొనియాడారు. వారు భారతదేశంలో నూతన శకానికి నాంది పలకరాని చెప్పారు. ప్రతి ఒక్కరు వారి ఆటశైలి నుండి స్ఫూర్తి తీసుకొని ఘనవిజయాలవైపు పయనించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు తప్పనిసరిగా వివిధ క్రీడాంశాల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనలా ప్రోత్సాహకం అందించి నాణ్యతమైన శిక్షణ అందించాలని తద్వారా పాల్గొనే ప్రతి పోటీలలో విజయాన్ని చాలా సునాయాసంగా సాధించవచ్చునని చెప్పారు. విద్యార్థులు కూడా క్రీడల్లో ఆసక్తిని ప్రదర్శించి వారికి నచ్చిన క్రీడను ఎంపిక చేసుకొని నైపుణ్యాన్ని సాధించి ఘనవిజయం సాధించాలని సూచించారు. ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ప్రతి క్రీడలో పాల్గొని విజయం వైపు అడుగులు వేయాలని వారు చెప్పారు. అతి చిన్న వయస్సులోనే అద్భుతాలు సృష్టిస్తున్న పలు క్రీడాకారుల నుండి ఉత్సాహాన్ని పొంది వివిధ దశల్లో పాల్గొనాలని తెలుపుతూ విద్యార్థులకు ఒత్తిడినుండి ఉపశమనం కల్గించడానికై ఉత్సహాన్ని నింపడానికై నేడు పాఠశాలలో వివిధ క్రీడ పోటీలను నిర్వహించడం జరిగినదని చెప్పారు. విద్యార్థులకు ఫుట్బాల్, టేబుల్ టెన్నిస్, ఖో-ఖో, చెస్, క్యారమ్స్, షటిల్, వాలీబాల్, త్రోబాల్ టెన్నికాయిట్ పోటీలను నిర్వహించడం జరిగినదని చెప్పారు. అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు త్వరలో నిర్వహించబోయే ప్రత్యేక కార్యక్రమంలో బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లితండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే సహించేది లేదు

- ప్రకృతి వనం ధ్వంసం చేసిన నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు
- జేసీబీ,కారు, ద్విచక్ర వాహనం స్వాధీనం
- చాకచక్యంగా కేసు ఛేదించిన ఎస్సై సీఐలను అభినందించిన ఏసీపి జీవన్ రెడ్డి

జమ్మికుంట, జనవరి 11 (నినాదం న్యూస్)
ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన, ప్రభుత్వ ఆస్తులను కబ్జాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి తెలిపారు. గురువారం ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన పల్లె ప్రకృతి వనం భోగంపాడు గ్రామానికి చెందిన పల్లె ప్రకృతి వనం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని జనవరి9న,గత రెండు రోజుల క్రితం సిరిసేడు గ్రామపంచాయతీ కార్యదర్శి అంకుస్, భోగంపాడు కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును దర్యాప్తు చేశామని తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్సై రాజకుమార్ ఆధ్వర్యంలో కేసును దర్యాప్తు చేయగా ఈ పల్లె ప్రకృతి వనంలో సిరిసేడు గ్రామానికి చెందిన 1400 చెట్లు, భోగంపాడు గ్రామానికి చెందిన 1050 చెట్లు మొత్తం 2450 చెట్లు ఎకరం విస్తీర్ణంలో 2020-21 సంవత్సరంలో 6,44,436 రూపాయల వ్యయంతో చెట్లను నాటి గత మూడు సంవత్సరాలుగా వాటిని పెంచుతున్నారు అని తెలిపారు. ఈ క్రమంలో సిరిసేడు గ్రామానికి చెందిన రేణికుంట్ల చిన్నారాయుడు, ప్రస్తుత ఎంపీటీసీ ప్రజాప్రతినిది, రేణికుంట్ల రామస్వామి పథకం ప్రకారం పల్లె ప్రకృతి వనంలో ఉన్న చెట్లను తొలగించి,కబ్జా చేసి రామస్వామికి భూమిని ఇచ్చి, ఈ కబ్జా కార్యక్రమం చేసినందుకుగాను కొంత మొత్తం డబ్బులు చిన్నారాయుడుకి ఇచ్చుటకు ఇరువురు ఒప్పందం చేసుకొని సిరిసేడు గ్రామానికి చెందిన సల్పాల రమేష్ అనే జెసిబి యజమానికి పదివేల రూపాయలు అడ్వాన్స్ ఇచ్చి, చెట్లు తొలగించాలని నిర్ణయించాలని తెలిపారు. గత ఆదివారం 10 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు జెసిబి వాహనం నెంబర్ టీఎస్ 02ఈ ఆర్ 5373 నంబర్ గల జేసీబీ వాహనంతో డ్రైవర్ శశి కుమార్ చెట్లను నిర్దాక్షిణ్యంగా ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తున్నామని ఆలోచన లేకుండా తొలగించి చదును చేశారని,వీరిని గురువారం సిరిసేడు లో గ్రామంలో అరెస్టు చేసి ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన చట్టం ప్రకారం క్రైమ్ నెంబర్ 11/24 అండర్ సెక్షన్ 447,427 ఐపిసి సెక్షన్ 3 అప్ ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ పబ్లిక్ ప్రాపర్టీ ప్రకారం వీరుపై కేసు నమోదు చేసి, చెట్లను తొలగించడానికి ఉపయోగించిన జెసిబి వాహనాన్ని సంఘటన స్థలానికి తీసుకెళ్లిన కారు,ఎక్స్ఎల్ ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజలకి అహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి గ్రామ గ్రామాన ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు ఉద్దేశపూర్వకంగా తొలగించినందుకుగాను కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కేసుని చాకచక్యంగా సమర్థవంతగా తక్కువ సమయంలో నిందితులను అరెస్టు కేసు విచారణ చేసి చేదించిన జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్సై రాజకుమార్, ఇల్లంతకుంట పోలీసు సిబ్బందిని అభినందించారు.

హితవని

ఖాళీ కడుపుతో నాలుగు కరివేపాకు రెమ్మలను నమిలితే ప్రయోజనాలెన్నో



కరివేపాకు..భారతీయ వంటకాల్లో సాధారణంగా వాడే పదార్థాలలో ఒకటి. ఇది ఆహారానికి రుచిని జోడించడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజ నాలను కూడా కలిగి ఉంది. భాస్వరం, కాల్షి యం, ఇనుము, రాగి, విటమిన్లు మరియు మెగ్నీషియం వంటి పోషకాలు కరివేపాకులో ఉంటాయి.ఇది శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. కాబట్టి ప్రతిరోజూ ఉదయం 3 నుండి 4 పచ్చి కరివేపాకులను నమలడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయంటు న్నారు ఆరోగ్య నిపుణులు. కరివేపాకు తినడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..

1. కళ్లకు మంచిది: ఉదయాన్నే ఖాళీ కడుపుతో కరివేపాకు ఆకులను తీసుకోవడం వల్ల కంటిశుక్లం లేదా అనేక ఇతర కంటి వ్యాధులు వచ్చే ప్రమాదాన్ని నివారించవచ్చు. ఎందుకంటే ఇందులో విటమిన్ ఎ, అవసరమైన పోషకం ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది.
2. మధుమేహానికి మంచిది: డయాబెటిక్ రోగులకు కరివేపాకులను నమలడం మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే హైపోగ్లైసీమిక్ లక్షణాలను కలిగి ఉంటుంది.
3. మెరుగైన జీర్ణ వ్యవస్థ: కరివేపాకును ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో నమిలి తినటం వల్ల జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, ఆమ్లత్వం, అపానవాయువుతో సహా కడుపు సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.
4. ఇన్ఫెక్షన్ నుండి రక్షణ: కరివేపాకులో యాంటీ ఫంగల్, యాంటీబయాటిక్ లక్షణాలు ఉన్నాయి. ఇది వివిధ రకాల ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. వ్యాధుల ప్రమాదాన్ని నివారిస్తుంది.
5. బరువు తగ్గడం: కరివేపాకును నమలడం వల్ల బరువు తగ్గడంతోపాటు పొట్ట తగ్గుతుంది. ఎందుకంటే ఇందులో ఇథైల్ అసిటేట్, మహనింబిన్ మరియు డైక్లోరోమీథేన్ వంటి పోషకాలు ఉంటాయి.
6. అతిసారంతో భాధపడుతున్న వారు 4 నుండి 5 కరివేపాకులు నేరుగా తినడం మంచిది. అలాగే, అజీర్ణ సమస్యలతో భాధపడుతున్న వారు కూడా భోజనం తర్వాత 2 నుండి 3 కరివేపాకులను తింటే ఆహారం సులువుగా జీర్ణం అవుతుంది.
7. మధుమేహంతో పోరాడడానికి సహకరిస్తుంది. మీరు ఉదయాన్నే ఖాళీ కడుపుతో 5 నుండి 6 కరివేపాకులు తీసుకోవడం ద్వారా మీ శరీరంలో సరైన మోతాదులో ఇన్సులిన్ ఉత్పత్తికి సహాయపడడం ద్వారా, మధుమేహంతో పోరాడడానికి సహకరిస్తుంది. ముఖ్యంగా టైప్ 2 మధుమేహ భాధితులకు ఎంతగానో మేలు చేస్తుంది.

నోటి ఆరోగ్యాన్ని పెంచే మౌత్‌వాష్‌లు ఇంట్లోనే తయారు చేయండి

నోటి శుభ్రత చాలా అవసరం. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా అది వెంటనే ప్రభావం చూపిస్తుంది. కాబట్టి నోటి శుభ్రతలో ఏ మాత్రం అలసత్వం వహించకండి. నోటిని శుభ్రంగా ఉంచుకుంటే..

బ్యాక్టీరియా, క్రిములు శరీరం లోపలికి వెళ్లకుండా ఉంటాయి. దీంతో అనారోగ్య సమస్యలు దరి చేరకుండా.. ఆరోగ్యంగా ఉండొచ్చు. అలాగే ఒక్కోసారి నోటి నుంచి దుర్వాసన వస్తూ ఉంటుంది. ఈ దుర్వాసనను దూరం చేసుకోవడానికి మౌత్ వాష్‌లను కొంటూ ఉంటారు. రసాయనాలు కలిపిన మౌత్ వాష్‌ల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ అనేవి ఖచ్చితంగా ఉంటాయి. అలాగే ఖర్చు కూడా ఎక్కువగా ఉంటుంది. అలాంటి వారు ఇంట్లోనే చక్కగా.. నేచురల్‌గా మౌత్ వాష్‌లు తయారు చేసుకోవచ్చు. మీ డబ్బు ఆదా అవడంతో పాటు.. మీ దంతాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. మరి ఇంట్లోనే మౌత్ వాష్‌లు ఎలా తయారు చేస్తారో చూద్దాం.

పసుపుతో..

పసుపులో యాంటీ బ్యాక్టీరియా అధికంగా ఉంటుంది. అందుకే ప్రతి వంటలో కూడా పసుపును యూజ్ చేస్తూ ఉంటారు. దీనితో మౌత్ వాష్‌కూడా తయారు చేయవచ్చు. నోటి పూత, అల్సర్ వంటి సమస్యలు ఉన్నవారు పసుపు మౌత్ వాష్ ఉపయోగిస్తే ఆ సమస్యలు దూరం అవుతాయి. నాలుగు లవంగాను కప్పు నీటిలో నానబెట్టాలి. ఇందులో కొద్దిగా పసుపు, అర టేబుల్ స్పూన్ బేకింగ్ సోడా వేసి బాగా మిక్స్ చేయాలి. మౌత్ వాష్ సిద్ధం. దీన్ని బాగా పుక్కిలించి.. ఉమ్మేయాలి. ఇలా రెగ్యులర్‌గా చేస్తే సమస్య దూరం అవుతుంది.

సాల్ట్ వాటర్‌తో..

ఒక్కోసారి పంటి నొప్పి చాలా బాధిస్తుంది. ఏం చేయాలో తెలీదు. అలాంటి సమయంలో సాల్ట్ వాటర్‌ను బాగా పుక్కిలిస్తే.. ఈ సమస్య దూరం అవుతుంది. అదే విధంగా చిగుళ్ల వాపును కూడా తగ్గుతుంది. పంటి నొప్పి ఉన్నా లేకున్నా.. అప్పుడప్పుడు సాల్ట్ వాటర్‌తో ఇలా చేస్తే మంచి ప్రయోజనం ఉంటుంది.

యాపిల్ సైడర్ వెనిగర్‌తో..

యాపిల్ సైడర్ వెనిగర్‌తో కూడా నోటి ఆరోగ్యాన్ని పెంచడంలో సహాయ పడుతుంది. యాపిల్ సైడర్ వెనిగర్‌లో సోడియం, మెగ్నీషియం, క్యాల్షియం వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి నోటి ఆరోగ్యాన్ని పెంచుతాయి. అదే విధంగా నోటి దుర్వాసనను కూడా దూరం చేస్తుంది. నీటిలో కొద్దిగా యాపిల్ సైడర్ వెనిగర్‌ను కలిపి పుక్కిలిస్తే సరిపోతుంది.

పెదాలు పగులుతున్నాయా?

చక్కెరలో కాసిన్ని కొబ్బరి నూనె చుక్కలు కలిపి వారానికి రెండు సార్లు...



చలికాలం వచ్చిందంటే పగిలిన పెదవులు ఇబ్బంది పెడతాయి. కొందరికి పెదవులు పగిలిపోయి రక్తస్రావం కూడా అవుతుంది. దీనితోపాటు ఇతర సమస్యలు కూడా తలెత్తుతాయి.నిజానికి ఈ సమస్య చలికాలంలో చర్మం పొడిబారడం వల్ల వస్తుంది. కాబట్టి ఈ సమయంలో శరీరాన్ని వీలైనంత ఎక్కువగా హైడ్రేట్‌గా ఉంచుకోవాలి. పెదాలను కూడా తేమగా ఉంచుకోవాలి.చలికాలంలో పెదాలు మృదువుగా ఉండాలంటే పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలి. ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. అప్పుడు పెదవులు పగలకుండా తడిగా ఉంటాయి.అలాగే కొబ్బరి నూనెలో పంచదార కలిపి పెదవులపై స్క్రబ్ చేసుకోవాలి. ఇది పెదవుల పగుళ్లను తొలగిపోతుంది. ముందుగా చేతిలో కొంచెం చక్కెర తీసుకుని, అందులో రెండు చుక్కల కొబ్బరి నూనెను వేసి, పెదవులపై స్క్రబ్ చేసుకోవాలి. ఆ తర్వాత కాసేపు అలాగే ఉంచి శుభ్రమైన నీటితో కడిగేయాలి.చలికాలంలో పెదాలను రక్షించుకోవడానికి పాల ఉత్పత్తులను తినాలి. అలాగే పచ్చి పాలతో పెదవులపై మసాజ్ చేసుకుంటే మంచి ఫలితాలు పొందుతారు. నిమ్మరసం కూడా బాగా పని చేస్తుంది. ఒక స్పూన్ బాదం నూనెలో కొన్ని చుక్కల నిమ్మరసం మిక్స్ చేసి పెదవులపై అప్లై చేసి, 10 నిమిషాలు అలాగే ఉంచి కడిగేయాలి.చలికాలంలో మీ పెదాలను రక్షించుకోవడానికి ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు బాదం నూనెను పెదవులపై మసాజ్ చేసుకోవాలి. ఇందులో విటమిన్ సి ఉంటుంది. ఇది పెదాలను మృదువుగా, అందంగా మారుస్తుంది. పెదాలను మృదువుగా చేయడానికి బీట్‌రూట్ రసంలో తేనె కలిపి పెదాలకు రాసుకోవాలి. వారానికి ఒకటి రెండు రోజులు ఇలా చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

గర్భధారణ సమయంలో కొలెస్ట్రాల్ పెరిగితే పుట్టబోయే బిడ్డకు ప్రమాదమా?

గర్భధారణ సమయంలో మహిళలు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ కాలంలో ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. గర్భధారణ సమయంలో స్త్రీలలో రక్తహీనత, మధుమేహం, అధిక బీపీ సమస్య చాలా సాధారణం.అయితే గర్భధారణ సమయంలో స్త్రీలలో కొలెస్ట్రాల్ కూడా పెరుగుతుందని మీకు తెలుసా. సకాలంలో నియంత్రించకపోతే అనేక రకా ల సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం కూడా ఉందం టున్నారు. అటువంటి పరిస్థితిలో గర్భధారణ సమయంలో కొలెస్ట్రాల్‌ను నియంత్రించడం చాలా ముఖ్యం అని

వైద్యులు సలహా ఇస్తారు.ప్రెగ్నెన్సీ సమయంలో మహిళల్లో కొలెస్ట్రాల్ పెరిగితే ఎలాంటి లక్షణాలు ఉంటాయో ముందుగా తెలుసుకుందాం. ప్రెగ్నెన్సీ సమయంలో కొలెస్ట్రాల్ పెరగడం వల్ల మహిళలు అలసట నుంచి ఛాతీ నొప్పి వరకు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఢిల్లీలోని సీనియర్ వైద్యుడు డాక్టర్ అజయ్ కుమార్ చెబుతున్నారు. కొంతమంది స్త్రీలు గర్భధారణ సమయంలో విపరీతంగా వాంతులు చేసుకుంటారు. అయితే ఇది అధిక కొలెస్ట్రాల్ లక్షణం అని భావించాల్సిన అవసరం లేదు. కానీ ఈ సమస్య అలాగే కొనసాగితే అది చెడు కొలెస్ట్రాల్ లక్షణం కావచ్చు. ఒక మహిళకు ఈ లక్షణాలు కనిపిస్తే, వాటిని నిర్లక్ష్యం చేయకూడదు.

పిల్లలకి కూడా ప్రమాదకరం: ప్రెగ్నెన్సీ సమయంలో పెరిగిన కొలెస్ట్రాల్‌ను నియంత్రించకపోతే అది బిడ్డకు హాని కలిగిస్తుందని ఎయిమ్స్‌లోని శిశువైద్యుడు డాక్టర్ రాకేష్ కుమార్ బగ్రీ అంటున్నారు. దీని వల్ల ఈ రెండు సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

తక్కువ బరువు: గర్భధారణ సమయంలో కొలెస్ట్రాల్ పెరిగే సమస్య ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే అప్పుడు పుట్టిన బిడ్డ తక్కువ బరువుతో ఉండవచ్చు.

గుండె వ్యాధి: గర్భధారణ సమయంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి నిరంతరం 100 కంటే ఎక్కువ ఉంటే అది పిల్లల గుండె ఆరోగ్యానికి ప్రాణాంతకం అని డాక్టర్ రాకేష్ చెప్పారు. దీని వల్ల పిల్లలకు గుండె సంబంధిత సమస్యలు రావచ్చు. అందుకే గర్భిణీ స్త్రీలు గర్భధారణ సమయంలో వారి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. దీని కోసం మీ ఆహారాన్ని సరిగ్గా తీసుకోవడం చాలా ముఖ్యం. అధిక కొవ్వు పదార్థాలను తినవద్దు. మీ ఆహారంలో ప్రోటీన్, విటమిన్లు చేర్చడం చాలా ముఖ్యమంటున్నారు.

ఏటీఎం నుంచి నకిలీ నోట్లు వచ్చాయా..? ఇలా చేస్తే బ్యాంకు ఒరిజినల్ నోట్లు ఇస్తుంది!

దేశంలో డిజిటల్ లావాదేవీలు ప్రారంభమైనప్పటి నుండి ప్రజలు తమ నగదు లావాదేవీలను తగ్గించారు. ప్రతి ఒక్కరు కూడా ఆన్‌లైన్ లావాదేవీలే జరుపుతున్నారు. కొందరుద టీఎంల నుంచి విత్‌డ్రా చేసుకుంటారు.ఒక వేళ ఏటీఎం నుంచి నకిలీ నోటు వస్తే ఏం చేయాలి? ప్రస్తుతం దేశంలో రూ.30 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు నగదు లేదా కరెన్సీలో జరుగుతున్నాయి. అటువంటి పరిస్థితిలో నుండి నకిలీ నోట్లు జారీ అయిన సందర్భాలు కూడా విన్నాము. ఇలా జరిగితే మీరు వెంటనే కొన్ని పనులు చేయడం ద్వారా మీ డబ్బును తిరిగి పొందవచ్చు.

మీకు నకిలీ నోట్లు వస్తే ఇలా చేయండి

మీరు ATM నుండి డబ్బు విత్‌డ్రా చేస్తుంటే, ఈ నోటు అసలైనది కాదని మీకు కొంచెం కూడా అనిపిస్తే, ముందుగా దాని ఫోటో తీయండి.ఆ తర్వాత ఏటీఎంలో అమర్చిన సీసీటీవీ కెమెరా ముందు ఆ నోటును తలకిందులుగా చూపించాలి. తద్వారా ఏటీఎం నుండే ఈ నోటు బయటకు వచ్చినట్లు కెమెరా రికార్డు చేస్తుంది.ఇప్పుడు ఈ లావాదేవీకి సంబంధించిన రసీదు తీసుకుని, దాని ఫోటో తీసి దాన్ని సేవ్ చేయండి.ఇప్పుడు ఏటీఎం నుండి నోటు, రసీదుతో బ్యాంకుకు వెళ్లండి. ఈ మొత్తం విషయం గురించి బ్యాంకు ఉద్యోగికి చెప్పండి. అప్పుడు మీకు ఒక ఫారమ్ అందిస్తారు. దాన్ని నింపిన తర్వాత రసీదు, నకిలీ నోటుతో పాటు బ్యాంకుకు ఇవ్వాల్సి ఉంటుంది.బ్యాంకు ఈ నకిలీ నోటును తనిఖీ చేసి, ఆపై మీకు అసలు నోటును ఇస్తుంది.మీరు పెద్ద మొత్తంలో డబ్బును విత్‌డ్రా చేసి, ఆపై మీకు నకిలీ నోటు దొరికితే, మీరు ఈ నోటుతో RBIకి వెళ్లాలి. రసీదు, నోటు ఆర్‌బిఐకి ఇవ్వాలి. ఆ తర్వాత ఆర్‌బీఐ విచారణ జరుపుతుంది. ఆ తర్వాత మాత్రమే మీరు మీ డబ్బు తిరిగి పొందుతారు.

అసలు, నకిలీ నోట్లను గుర్తించడం ఇలా

నకిలీ నోట్లను గుర్తించేందుకు ఆర్బీఐ కొన్ని సూచనలు చేసింది. మీరు అసలు 100 రూపాయల నోటును గుర్తించాలనుకుంటున్నారని అనుకుందాం, దాని ముందు వైపులా దేవనాగరి లిపిలో 100 అని రాసి ఉంటుంది. దానిని తనిఖీ చేయండి. మధ్యలో మహాత్మా గాంధీ ఫోటో ఉంటుంది. అదేవిధంగా, ఇతర నోట్ల ముందు భాగంలో సెక్యూరిటీ థ్రెడ్ ఉంటుంది. టార్చ్ లేదా యూవీ లైట్‌లో చూస్తే పసుపు రంగులో కనిపిస్తుంది. ఈ విధంగా మీరు నకిలీ, అసలైన నోట్లను గుర్తించవచ్చు.

సూపర్ స్టైలిష్ లుక్‌తో హ్యూండాయ్ క్రెటా

ఫేస్‌లిఫ్ట్ వెర్షన్ ప్రీ బుకింగ్స్ ఓపెన్

సొంతకారు అనేది ప్రతి మధ్యతరగతి కుటుంబం కల. ఈ కలను నెరవేర్చుకోవడానికి కొంత సొమ్మును పొదుపు చేసి వాటితో పాటు వాహన ఈఎంఐతో కారును కొనుగోలు చేస్తూ ఉంటారు.అయితే భవిష్యత్‌లో పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో గతంలో చిన్న కార్లు చాలు అనుకునే వారు ఇప్పుడు అత్యాధునిక ఫీచర్స్‌తో వచ్చే కొంచెం పెద్ద కార్లను ఇష్టపడుతున్నారు. ఇలాంటి కార్స్‌లో హ్యూండాయ్ క్రెటా ఎక్కువ ప్రజాదరణ పొందింది. అయితే ఇటీవల అన్ని కంపెనీలు సక్సెస్ అయిన కార్లల్లో ఫేస్‌లిఫ్ట్ వెర్షన్లను రిలీజ్ చేస్తున్నాయి. తాజాగా ఈ లిస్ట్‌లో హ్యూండాయ్ క్రెటా కూడా వచ్చి చేరింది. ఇప్పుడు హ్యూండాయ్ క్రెటా ఫేస్ లిఫ్ట్ వెర్షన్‌కు సంబంధించిన తాజా వార్త అందరినీ ఆకర్షిస్తుంది. ఈ వెర్షన్‌కు సంబంధించిన ప్రీ బుకింగ్స్‌ను లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. అలాగే ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌కు సంబంధించిన నయా కలర్ ప్యాట్రన్‌తో ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేసింది. ఈ మేరకు హ్యూండాయ్ క్రెటా ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌కు సంబంధించిన వివరాలను తెలుసుకుందాం.

భారతదేశంలోని కాంపాక్ట్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో బెస్ట్ సెల్లర్ అయిన హ్యూండాయ్ క్రెటా ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌లో చాలా ఫీచర్సను అందిస్తుంది. హ్యూండాయ్ క్రెటా బ్లాక్ కలర్‌తో వస్తుంది. హ్యూండాయ్ తన అధికారిక అరంగేట్రానికి ముందు కొత్త క్రెటా 2024 మోడల్‌కు సంబంధించిన మొదటి అధికారిక చిత్రాలను విడుదల చేసింది. హ్యూండాయ్ బ్రాండ్ అంబాసిడర్ అయిన షారూఖ్ ఖాన్ డ్రైవ్ చేస్తున్నట్లు కంపెనీ వీడియో రిలీజ్ చేసింది. 2024 హ్యూండాయ్ క్రెటా ఈ, ఈఎక్స్, ఎస్, ఎస్(ఓ), ఎస్ఎక్స్, ఎస్ఎక్స్ టెక్, ఎస్ఎక్స్ (ఓ) అని ఏడు వేరియంట్‌లలో వస్తుంది. ఈ కారు 1 డ్యూయల్-టోన్ మరియు 6 మోనో-టోన్ కలర్ ఆప్షన్‌లను పొందుతుంది. వీటిలో అట్లాస్ వైట్ బ్లాక్ రూఫ్‌తో పాటు బలమైన ఎమరాల్డ్ పెర్ల్ (కొత్త), ఫైరీ రెడ్, రేంజర్ ఖాకీ, అబిస్ బ్లాక్, అట్లాస్ వైట్ మరియు టైటాన్ గ్రే ఉన్నాయి. డ్యూయల్-టోన్ కలర్ ఆప్షన్ రెండు టాప్ స్పెక్ వేరియంట్‌లకు మాత్రమే పరిమితం చేశారు.ఈ కొత్త క్రెటా ఫేస్‌లిఫ్ట్ అవుట్ సైడ్ మార్పులు గణనీయంగా ఉన్నాయి. బ్లాక్ క్రోమ్ యాక్సెంట్‌లు, రివైజ్డ్ ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్‌లు, డీఆర్ఎల్‌తో కూడిన కొత్త ఫ్రంట్ గ్రిల్ డిజైన్‌ను కలిగి ఉంటుంది. ఈ కారులో కొత్త ఫాక్స్ స్కిడ్ ప్లేట్లు, సెట్ డ్యూయల్ టోన్ అల్లాయ్ వీల్స్ ప్రత్యేకతగా ఉంటాయి. కొత్త క్రెటా పొడవునా కనెక్ట్ చేసేలా ఎల్ఈడీ టెయిల్ బార్ , హై మౌంటెడ్ స్టాప్ ల్యాంప్‌తో కొత్త స్పాయిలర్, 3డీ హ్యూండాయ్ లోగోతో వస్తుంది. అలాగే ఇంటీరియర్ విషయానికి వస్తే 10.2 అంగుళాల డిస్ప్లే యూనిట్‌లతో సవరించిన డాష్‌బోర్డ్ డిజైన్‌తో వస్తుంది. అలాగే 8 స్పీకర్ బోస్ ప్రీమియం సౌండ్ సిస్టమ్‌తో ఉంటుంది. ఈ కారులో ఉచిత స్ట్రీమింగ్‌తో జియో సావన్‌కు 1 సంవత్సరం సభ్యత్వంతో వస్తుంది. టచ్ బేస్డ్ ఏసీ కంట్రోల్స్, యాంబియంట్ లైటింగ్, కొత్త గేర్ లివర్, బ్లైండ్-వ్యూ మానిటర్, 8 వే పవర్ డ్రైవ్ సీట్, వెంటిలేటెడ్ సీట్లు వంటి ఇతర ఫీచర్లు ఉన్నాయి. 1.5 లీటర్ పెట్రోల్, డీజిల్ ఇంజిన్‌ల ద్వారరా శక్తిని పొందుతుంది. కొత్త టర్బో పెట్రోల్ యూనిట్ 7 స్పీడ్ డీసీటీతో జత చేసింది. ఈ కారు ధర రూ. 11 లక్షల నుండి (ఎక్స్-షోరూమ్) ధరతో ప్రారంభం అవుతుందని అంచనా వేస్తున్నారు.

మార్కెట్

మీకు గ్యాస్ కనెక్షన్ ఉందా? అయితే మీకు రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఉన్నట్లే..!

దేశంలోని దాదాపు ప్రతి కుటుంబానికి ఎల్‌పీజీ కనెక్షన్ ఉంటుంది. ఆసక్తికరంగా ఎల్‌పీజీ సిలిండర్‌ను బుక్ చేసుకున్న తర్వాత కస్టమర్‌లు వారి కుటుంబానికి రూ. 50 లక్షల కాంప్లిమెంటరీ ప్రమాద బీమాను స్వయం చాలకంగా అందుకుంటారు. ఈ ప్రమాదబీమా కోసం వినియోగదారులు ఎలాంటి ఎక్స్‌ట్రా చార్జీలను చెల్లించాల్సిన అవసరం లేదు. ఎల్‌పీజీ సిలిండర్‌లోని గ్యాస్ వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుంది. అయితే అనుకోని సందర్భంలో సిలిండర్ వల్ల ప్రమాదం జరిగితే వినియోగదారులు ప్రమాద బీమాను అప్లయ్ చేసుకోవడానికి అర్హులవుతారు. తమ కుటుంబాలకు పెట్రోలియం కంపెనీల నుండి రూ. 50 లక్షల క్లెయిమ్‌చేసుకోవచ్చు. ప్రభుత్వ వెబ్‌సైట్ మై ఎల్‌పీజీ సైట్‌లోని సమాచారం ప్రకారం పెట్రోలియం కంపెనీలు ఎల్‌పీజీ కనెక్షన్ తీసుకున్న తర్వాత కస్టమర్‌లకు, వారి కుటుంబాలకు ప్రమాద రక్షణను అందిస్తాయి.గ్యాస్ లీకేజీలు లేదా పేలుళ్ల వంటి ప్రమాదాలు జరిగినప్పుడు ఈ రూ.50 లక్షల బీమా కవరేజీ ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. పెట్రోలియం, ఇన్సూరెన్స్ కంపెనీల మధ్య భాగస్వామ్యం క్లెయిమ్ చేసిన మొత్తాన్ని పంపిణీ చేయడానికి వీలు కల్పిస్తుంది.మొత్తం కుటుంబానికి ఒక్కో సభ్యునికి రూ. 10 లక్షలు, గరిష్ట పరిమితి రూ. 50 లక్షలు. ఆస్తి నష్టం కోసం రూ. 2 లక్షల వరకు క్లెయిమ్ వర్తిస్తుంది.ఒకవేళ ప్రమాదంలో మరణిస్తే రూ. 6 లక్షల వ్యక్తిగత ప్రమాద కవరేజీ అందిస్తుంది. వైద్య చికిత్స కోసం గరిష్టంగా రూ. 30 లక్షల వరకు అందుబాటులో ఉంటుంది. ఒక్కో సభ్యునికి రూ. 2 లక్షలకు చేయబడింది.

క్లెయిమ్ చేయడం ఇలా...

ప్రమాదం జరిగితే ఆ వివరాలతో సమీపంలోని పోలీస్ స్టేషన్‌తో పాటు మీ గ్యాస్ కంపెనీకు సమాచారం అందించాలి. ఆ ప్రాంతానికి అనుబంధంగా ఉన్న బీమా కంపెనీ సమగ్ర విచారణ జరుపుతుంది. సిలిండర్ కారణంగానే ప్రమాదం జరిగిందని నిర్ధారించిన తర్వాత బీమా కంపెనీకి నోటిఫికేషన్ వస్తుంది. విచారణ నివేదిక తర్వాత క్లెయిమ్ ప్రక్రియను ప్రారంభిస్తారు. క్లెయిమ్‌కు మద్దతు ఇవ్వడానికి, పోలీసు ఫిర్యాదు, చికిత్స ఖర్చులు, బిల్లులు, దురదృష్టవశాత్తు మరణం సంభవించినప్పుడు, పోస్ట్‌మార్టం లేదా మరణ ధ్రువీకరణ పత్రం వివరాలను భద్రం చేసుకోవాలి.

మోడీ సర్కార్ శుభవార్త.. మహిళా రైతులకు రూ.12000?

కేంద్రంలోని మోడీ సర్కార్ రైతుల కోసం ఎన్నో పథకాలను రూపొంది స్తున్నారు. ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా వివిధ రకాల పథకాలను అందుబాటులోకి తీసుకువస్తోంది.మహిళా రైతులకురూ. 12,000 లకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిన్నట్లు ఓ నివేదిక ద్వారా సమా చారం.అయితే ఈ ఆలోచన పార్లమెంట్ ఎన్నికలకు ముందు మహిళా ఓట ర్లను ఆకర్షించే విధంగా ఉందని తెలిసినట్లు రాయిటర్స్ కథనంలో పేర్కొంది. ఈ ప్రణాళికను ఫిబ్రవరి 1న బడ్జెట్‌లో ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇది ప్రకటించినట్లయితే ప్రభుత్వానికి అదనంగా రూ.12,000 కోట్ల ఖర్చు పెరగనుందని బడ్జెట్ ప్రతిపాదనలో చర్చించినట్లు తెలుస్తోంది.

మహిళలకు బెస్ట్ స్కీమ్స్ ఇవే.. భద్రత.. భరోసా.. అధిక రాబడి

పోస్ట్ ఆఫీసులో పథకం అనగానే ప్రజలకు సెక్యూర్ గా ఫీల్ అవుతారు. దానిలో పెట్టుబడులు పెట్టమంటే మరో ఆలోచన లేకుండా పెట్టుబడి పెడతారు. ఎందుకంటే ఈ పోస్ట్ ఆఫీసులు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తాయి.అందుకే వీటిల్లో పెట్టుబడికి భద్రత, భరోసా ఉంటుందని అందరూ భావిస్తారు. ఇటీవల కాలంలో పోస్ట్ ఆఫీసులు కూడా డిజిటల్ బాట పట్టాయి. ఆన్ లైన్ లేదా యాప్ సాయంతో అవసరమైన సేవలు అందిస్తున్నాయి. అలాగే పోస్ట్ ఆఫీసులు ప్రజల అవసరాలకు అనుగుణంగా అనేక పథకాలు తీసుకొస్తూ వారి మన్ననలు అందుకుంటున్నాయి. వాటిల్లో మహిళలకు ఉపయోగపడే స్కీమ్లు కూడా ఉన్నాయి. అలాంటి స్కీమ్లలో మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ ఒకటైతే.. మరొకటి బాలికల కోసం ప్రత్యేకించిన సుకన్య సమృద్ధి యోజన. ఈ రెండు పథకాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. అలాగే వాటిల్లో ఏది అధిక ప్రయోజనాలు ఇస్తోందో చూద్దాం..

మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్(ఎంఎస్ఎస్సీ)..

ఈ పథకాన్ని 2023లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మహిళల కోసం ప్రత్యేకించి ప్రవేశపెట్టారు. ఏ వయసు మహిళైనా ఈ పథకంలో పెట్టుబడి పెట్టొచ్చు. రెండేళ్లలో దీని నుంచి అధిక రాబడిని పొందొచ్చు. దీనిలో గరిష్ట పెట్టుబడి రూ. 2లక్షలుగా ఉంటుంది. రెండేళ్ల పాటు దీనిలో పెట్టే పెట్టుబడిపై 7.50శాతం స్థిరమైన వడ్డీ రేటు పొందొచ్చు. అలాగే దీనిలో

పెట్టుబడిపై పన్ను మినహాయింపు కూడా ఉంటుంది. ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కింద మీరు రూ. 1.50లక్షల వరకూ రాయితీ లభిస్తుంది. మీరు ఒకవేళ రూ. 2లక్షలు ఒకేసారి పెట్టుబడి పెడితే మెచ్యూరిటీ సమయానికి మీకు రూ. 2,32,044లక్షలు పొందే అవకాశం ఉంది.

సుకన్య సమృద్ధి యోజన(ఎస్ఎస్వై)..

బాలికల కోసం, వారి భవిష్యత్తుకు భరోసా ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టింది. 2014లో దీనిని ప్రారంభించింది. బాలికల తల్లిదండ్రులు ఈ ఖాతా ప్రారంభించొచ్చు. అమ్మాయి పుట్టిన రోజు నుంచి 10 ఏళ్ల లోపు దీనిని ప్రారంభించాల్సి ఉంటుంది. ఏడాదికి రూ. 250 నుంచి ప్రారంభించి గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకూ దీనిలో పెట్టుబడి పెట్టొచ్చు. అమ్మాయికి 21 ఏళ్లు వచ్చిన తర్వాత ఈ పథకం మెచ్యూరిటీ సాధిస్తుంది. 18 ఏళ్లు దాటటిన తర్వాత అప్పటి వరకూ డిపాజిట్ చేసిన మొత్తంలో 50శాతం విత్ డ్రా చేసుకోవచ్చు. ఇది ఆడ బిడ్డల ఉన్నత చదువులు, వారి పెళ్లిళ్లకు బాగా ఉపకరిస్తుంది. దీనిపై వచ్చే వడ్డీ ఇటీవల కేంద్ర ప్రభుత్వం పెంచింది. ప్రస్తుతం దీనిపై 8.2శాతం వడ్డీ వస్తోంది.

ఎంఎస్ఎస్సీ వర్సెస్ ఎస్ఎస్వై ఏది బెటర్?

మహిళా అవసరాలను దృష్టిలో పెట్టుకొని తీసుకొచ్చిన ఈ రెండు పథకాలు దేని కదే ప్రయోజనాలు కలిగి ఉన్నాయి. అయితే దీనిలో ప్రధానంగా గమనించాల్సిన అంశం ఒకటి ఉంది. అది ఏంటంటే మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ అనేది స్వల్ప కాలిక పొదుపు పథకం. తాత్కాలిక అవసరాలను పరిగణలోకి తీసుకుని దీనిలో పెట్టుబడి పెట్టొచ్చు. అయితే సుకన్య సమృద్ధి యోజన అనేది దీర్ఘకాలిక పెట్టుబడి పథకం. ఇది ఆడ బిడ్డల ఉన్నత చదువులు, పెళ్లి వంటి ఖర్చుకు బాగా ఉపయోగపడుతుంది.

లాలపల్లిలో మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు

-ఆలయ కమిటీ ఛైర్మన్ గుర్రం మల్లారెడ్డి

సుల్తానాబాద్, జనవరి 11 (నినాదం న్యూస్): లాలపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తామని ఆల య చైర్మన్ గుర్రం మల్లారెడ్డి తెలియజేశారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం లాల పల్లిగ్రామంలోని శ్రీమల్లికార్జున స్వామి ఆలయం లో ఆదివారం నుంచి శ్రీ మల్లికార్జున స్వామి బ్ర హ్మోత్సవాలు ప్రారంభమై,ఆదివారం సాయంత్రం దిష్టికుంభం, సోమవారంలగ్న పట్నం, బుధవారం నాగేల్ల పట్నం నిర్వహించబడును.అలాగే బ్రహ్మోత్సవాలకు సకల సౌకర్యాలను ఏర్పాటు చేశామ ని తెలిపారు.ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకొని మొక్కులు చెల్లించుకోవాలని ఆలయ చైర్మన్ గు ర్రం మల్లారెడ్డి కోరారు.

గర్రెపల్లి ప్రభుత్వ మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రిన్సిపాల్ అరువ రఘునాథ్

సుల్తానాబాద్, జనవరి 11 (నినాదం న్యూస్): గర్రెపల్లితెలంగాణ మోడల్ స్కూల్ 2024,25 సంవత్స రానికి గాను 6వ10 తరగతి ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ అరువ రఘునాథ్ తెలిపారు.ఈమేరకుతెలంగా ణ మోడల్ స్కూల్ లో 6వ10 తరగతి ప్రవేశ ప రీక్ష ఈ నెల 12 నుంచి ఫిబ్రవరి 22 వరకు ఆన్లై న్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవేశ పరీక్ష ఏప్రి ల్ 7న 6వ తరగతి వారికి ఉదయం 10 నుంచి 12 గంటలవరకు 7నుంచి 10వ తరగతి వి ద్యా ర్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఉంటుందని పేర్కొన్నారు.6వ తరగతి ప్ర వేశానికి ప్రస్తుతం 5వ తరగతి చదువుతూ ఉం డాలని,7 నుంచి 10 తరగతి వరకు ఖాళీగా ఉ న్న వాటిని భర్తీ చేస్తామన్నారు.

మా ప్రత్యేకతలు..

ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ బోర్డుల సహాయంతో విద్యాబోధన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృం దం,అధ్యాపక బృందం, కంప్యూటర్ ల్యాబ్,సైన్స్ ల్యాబ్ మాథ్స్ ల్యాబ్,గ్రంథాలయం,విశాలమైన క్రీడా స్థలం,ఉచిత నోట్ బుక్స్ అండ్ టెక్స్ట్ బు క్స్ అండ్ యూనిఫామ్,పూర్తి ఆంగ్ల మధ్యమం లో ఉత్తమ భోదనఉత్తమ ఫలితాలు,ఆటపాట లు సాంస్కృతిక కార్యక్రమలలో విద్యార్థులను తీర్చిదిద్దుట,వృత్తివిద్యకోర్సులు బ్యూటీ అండ్ వెల్నెస్ మరియు ఐ టి,ఐ.టీ.ఇ.ఎన్ తోపాటు ఆ ర్టీసీ బస్సుసౌకర్యం కలదు.అడ్మిషన్ల కొరకై ఓపెన్ కేటగిరి విద్యార్థులకు 2వంద రూపాయలు,బి సి, ఎస్సీ,ఎస్టి,పిహెచ్సి,ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థుల కు 125 రూపాయలను చెల్లించి telangana ms.cgg.gov. in అనే వెబ్ సైట్ ద్వారా ఆన్లై న్లో దరఖాస్తు చేసుకోగలరు.

సబ్బితం సర్పంచ్ ఉప సర్పంచ్‌ల సస్పెండ్

-ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, జనవరి 11: (నినాదం న్యూస్): పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సబ్బితం గ్రామనికి చెందిన కందుల అశోక్ చేసిన ఫిర్యాదుపై మండల పంచాయతీ అధికారి విచారణ జరిపారు.అవినీతి జరిగిందని గుర్తించిన అధికారులు జిల్లా కలెక్టర్ కి నివేదిక సమర్పించారు. గ్రామ సర్పంచ్ సి.హెచ్. సదయ్య, ఉప సర్పంచ్ మాదాసి శ్రీనివాస్ లు గ్రామ పంచాయతీ నిధులు 2 లక్షల 2 వేల 210 రూపాయలు దుర్వినియోగం చేసినట్లు గుర్తించి తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 సెక్షన్ 37 (5) ప్రకారం సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని, అలాగే అప్పటి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బి. సతీష్, కె.శ్రీనివాస్ లకు ఛార్జ్ మెమోలు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి ఓ ప్రకటనలో తెలిపారు

మాజీ వైస్ ఎంపీపీని పరామర్శించిన గడ్డం వంశీకృష్ణ

ధర్మారం జనవరి 11 (నినాదం న్యూస్): మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి మనువడు, చెన్నూరు ఎమ్మెల్యే వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ ధర్మారం మండల కేంద్రంలో నేడు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలిసారి ధర్మారం మండల కేంద్రానికి వచ్చిన వంశీకృష్ణ కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. తొలుత స్థానిక అయ్యప్పస్వామి దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అనారోగ్యంతో ఉన్న సంజీవని ఆసుపత్రి నిర్వాహకులు ఎండీ హఫీజ్ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. తర్వాత సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ నార ప్రభాకర్ కాలుకు ఫ్రాక్చర్ అయినందుకు వారిని యోగక్షేమాలు తెలుసుకున్నారు వారితో సీనియర్ నాయకులు కాడే సూర్యనారాయణ బద్దం అజయ్ పాల్ రెడ్డి ఎంపీటీసీ పత్తిపాక సర్పింగాపూర్ డిసిసి ప్రధాన కార్యదర్శి , బాలు నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంధం మహిపాల్, జడ్పీటీసీ నారా బ్రహ్మయ్య దేవి జెనర్దన్, స్వామి తదితరులు ఉన్నారు.

పాఠశాలలో విద్యార్థులకు రంగోలి కార్యక్రమం

మంచిర్యాల ప్రతినిధి జనవరి 11(నినాదం న్యూస్):

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని యువ సంఘటన పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులకు గురువారం రంగోలి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినిలు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియచేసే విధంగా రకాల రంగులతో ముగ్గులు వేసి అందరిని అలరించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ఫర్వీన్,ఉపాధ్యయురాలు లత లు మాట్లాడుతు విద్యార్థులలో ఉత్సాహం,పోటీతత్వం సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేసే ప్రయత్నంలో భాగంగానే ఈ రంగోలి కార్యక్రమం నిర్వహించామన్నారు.ప్రతి ఒక్కరికి భోగి,సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఇక్కడ కాదు అక్కడ... అక్కడ కాదు మరి ఎక్కడ?

మూడు ఆధార్ కేంద్రాలున్న తిప్పలు తప్పడం లేదు

- సిగ్నల్ రాక పక్షం రోజులుగా మూత పడిన ఆధార్ కేంద్రాలతో ప్రజల అవస్థలు
- వ్యయప్రయాసలతో నష్టపోతున్న నిరుపేద ప్రజలు
- చోద్యం చూస్తున్న అధికారులు

బోథ్ జనవరి 11(నినాదం న్యూస్): గత ప్రభుత్వం పదేళ్ళ పాలనలో కొత్త రేషన్ కార్డులు ప్రజలకు ఇవ్వకుండా పోవడం తో కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేయాలంటే తప్పనిసరిగా వ్యక్తుల ఆధార్ కార్డు తో పాటు కుటుంబ సభ్యుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి. కొత్త కార్డుల్లో నమోదు కోసం ఆశతో ప్రజలు ఆధార్ కేంద్రాలలో ప్రజలు బారులు తీరుతున్నారు. బోథ్ నియోజకవర్గం లో ని ప్రజలు ఆధార్ అప్డేట్ కోసం అవస్థలుపడుతున్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభయహస్తం లోని సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందాలంటే తప్పనిసరిగా ఆధార్ కార్డులు అవసరం అవుతుంది. ఇప్పటికి మహిళలకు మహాలక్ష్మి పతకం పేరిట బస్సు ల్లో ఉచితంగా ప్రయాణం కోసం తప్పనిసరిగా ఆధార్, ఓటరు గుర్తింపు కార్డు లేదా రేషన్ కార్డు ఉండాలి. దింతో ప్రజలు చిన్నప్పుడు దిగిన ఆధార్ కార్డులు మార్పులు చేర్పులు కోసం తల్లిదండ్రులు చిన్నారుల తో కలిసి వస్తున్నారు. కొన్ని బస్సు ల్లో చిన్నపటి ఫోటో లు మ్యాచ్ కాకపోవడం తో మహిళ లబ్ధిదారులకు తిప్పలు తప్పడం లేదు దింతో తప్పనిసరిగా టిక్కెట్ తీసుకోక తప్పడం లేదు అని మహిళా లు ఆరోపించారు. దింతో చిన్నపుడు దిగిన ఆధార్ కార్డు నమోదు కోసం ఆధార్ కేంద్రల్లో బారులు తీరుతున్నారు. ఇచ్చోదా మండలం లో మూడు ఆధార్ కేంద్రాలు ఉన్నా ప్రజలకు పాట్లు తప్పడం లేదు.తెలంగాణ గ్రామీణ బ్యాంక్, తపాలా శాఖ మండల కార్యాలయం ల్లోని ఆధార్ సిబ్బంది ఎపుడు వస్తున్నారో ఎపుడు మూసి వేసి ఉంటారో ప్రజలకు తెలియకుండా పోతుంది అని ప్రజలు వాపోతున్నారు. మరో ఆధార్ కేంద్రం తహసీల్దార్ కార్యలయం అనుకోని ఉన్నా సమయ పాలన లేకుండా సిబ్బంది ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు పోతుంటారో ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొందని మారుముల గిరిజన ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆధార్ అప్డేట్ కోసం మూడురోజులు నుంచి వస్తున్నా సిబ్బంది ఒక్కరు ఉండకుండా పోవడం తో నినాదం న్యూస్ సమాచారం రాగ గ్రామీణ ప్రజలు తమ గోడు వినిపించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో పల ఏర్పాటు చేసిన ఆధార్ సిబ్బంది ని చిన్న పిల్లల పేరు అప్డేట్ గురించి అర తీయగా ఇక్కడ కాదు తహసీల్దార్ కార్యాలయం ఆధార్ సెంటర్ కి వెళ్ళాలి అని సూచనలు చేసారు. ఇక్కడ కాదు అక్కడ అని ఇక్కడ కాదు అక్కడ అంటూ ప్రజలను ఇబ్బందులు గురిచేయ్యటం సరికాదని గ్రామీణ ప్రజలు కోరుతున్నారు. తహసీల్దార్ కార్యలయం లో గురువారం పత్వారీ గూడా చిక్రమ్ సోనేరావ్ వారం రోజులుగా వచ్చి పోతున్నము ఆధార్ కేంద్రం మూసే ఉంటుంది అని పేర్కొన్నారు. పెండూర్ మంజుల కుమార్తె ఆధార్ అనుసంధానం చేయడానికి ఉదయం వచ్చినా ము ఇప్పటివరకు ఎవ్వరు కూడా అందుబాటులో లేకుండా పోవడం తో కార్యలయం ముందు కూర్చొని ఉన్నామన్నారు.ఆధార్ కేంద్రాల సిబ్బంది సమయపాలన పాటించి ప్రజల కు ఇబ్బంది తల్లేత్తకుండా అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఇబ్బందులు తల్లేత్తకుండా చూడాలి అని ప్రజలు కోరుకుంటున్నారు.

సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

- వివేకనంద పాఠశాలలో అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు
- వివేకానంద స్కూళ్ల అభినేత బాలకిషన్ ప్రసాద్

సుల్తానాబాద్, జనవరి 11(నినాదం న్యూస్): సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక సంక్రాంతి పండుగ అని వివేకనందఅధినేత భూసారపు బా లకిషన్ ప్రసాద్ తెలిపారు.ఈ మేరకు గురువా రం మందల కేంద్రంలోని వివేకానంద పాఠశాల లో ముందస్తు సంక్రాంతి పండగ వేడుకలను అం గరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేందుకు ప్ర త్యక్షంగా నిర్వహించడంజరుగుతుందని అన్నా రు.సంక్రాంతి పండుగ వచ్చిందంటే పట్టణ, గ్రా మీణ ప్రాంతంలో ఇంటింటా పిండి వంటల త యారీ కార్యక్రమాలు అబ్బుర పరుస్తాయి అని, సంస్కృతి సాంప్రదాయాలు తెలిపేందుకే వేడు కలను నిర్వహిస్తున్నామని దీంతో విద్యార్థి దశ లోనే పండగ ప్రాముఖ్యతను తెలుస్తుందన్నారు .ఈ కార్యక్రమంలో వివేకా నంద డైరెక్టర్ రవీంద ర్,కరస్పాండెంట్ సుజాత,ప్రిన్సిపాల్ మధుసూ దన్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ చందు,డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ వేములకిరణ్ గౌడ్,అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మిల్లర్లు రైస్ డెలివరీ గడువులోగా పూర్తి చేయండి

- జనవరి 31లోగా ఇవ్వకుంటే కఠిన చర్యలు
- అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

పెద్దపల్లి, జనవరి 11: (నినాదం న్యూస్): ఖరిఫ్ 2022-23 కి మిల్లర్లు ప్రభుత్వానికి బాకీ ఉన్న సీఎంఆర్ రైస్ డెలివరీని జనవరి 31లోగా తప్పని సరిగా పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో ఖరిఫ్ 2022-23 సిఎంఆర్ రైస్ డెలివరీపై సమీక్ష నిర్వహించారు. సిఎంఆర్ రైస్ డెలివరీ జనవరి 31 లోగా పూర్తి చేయాలనీ, గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సీఎంఆర్ రైస్ డెలివరీలో జాప్యం చేస్తున్న రైస్ మిల్లర్లపై అదనపు కలెక్టర్ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, మిలర్లు సమయంలోగా బియ్యాన్ని అప్పగించకపోతే వారి వద్ద ఉన్న ధాన్యాన్ని సక్రమంగా మిల్లింగ్ చేసిన రైస్ మిల్లులకు బదిలీ చేసి, జాప్యం చేసిన మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, డి.టి. సి.ఎస్ శంకర్ గౌడ్, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

సుల్తానాబాద్, జనవరి 11 (నినాదం న్యూస్): 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు గానమోదు చేయించాలని పెద్దపల్లిఆర్డీవో మధు మోహన్ తాహసిల్దార్లకుఆదేశించారు.ఈ మేర కు పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయంలో నియోజక వ ర్గ రాజకీయ పార్టీ ప్రతినిధులు,రెవెన్యూ డివిజన్ పరిధిలోని తాహసిల్దార్లలతో ఎస్ఎస్ఆర్ 202 4 షెడ్యూల్ పై సమీక్షసమావేశంనిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1.1 .20 24 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క రిని ఓటరు జాబితాలో నమోదు చేయాలన్నా రు.అర్హులైన ప్రతి ఒక్కరిని తుది జాబితాలో ఉం డాలని స్పష్టమైన తప్పులులేని ఓటరు జాబితా ను రూపొందించాలని సూచించారు. అలాగే చ నిపోయిన ఓటర్లను తొలగింపు పై రుజువు లు ఉండాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో రెవె న్యూ డివిజన్ తాహసిల్దార్లు పాల్గొన్నారు.

పండుగకి ఉరికెళ్తున్నారా పోలీసుల సూచనలు పాటించండి

- పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి

మంచిర్యాల ప్రతినిధి జనవరి 11(నినాదం న్యూస్): సంక్రాంతి పండుగ సందర్భంగా ఊరికి వెళ్తున్న ప్రజలు స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చి వెళ్లాలని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సోషల్ మీడియాలో మీ లొకేషన్,ట్రావెల్స్ ప్లాన్స్,ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే వివరాలు గోప్యంగా ఉంచుకోవాలని,స్వీయ రక్షణకు ఇంట్లో సిసి కెమెరాలు అమర్చుకోవాలని అమె సూచించారు.ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకి,డయల్ 100కి సమాచారం అందించాలని కోరారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు.ఈ సమయంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ ప్రజలు పోలీస్ శాఖ సూచనలు పాటిస్తు సహకరించాలని తెలిపారు.ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు,వెండి, ఆభరణాలు, డబ్బులు,బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని,లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలని,బీరువాల తాళాలను ఇంట్లో ఉంచకుండా తమతో పాటే తీసుకెళ్లాలని సూచించారు.ఇంట్లో స్వీయ రక్షణ కోసం సిసి కెమెరాలను అమర్చుకోవాలని,ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని,పరిసరాలను ప్రత్యేక్షంగా చూసుకొవచ్చని,సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సిసి కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.అదేవిధంగా గ్రామాల్లో,పట్టణాల్లో,కాలనీలలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని తెలిపారు.ప్రజలు పోలీస్ శాఖ సూచనలు పాటిస్తు సహకరిస్తె చోరీలు నియంత్రించడం సులభం అవుతుంది పోలీస్ కమీషనర్ తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం హిట్ అండ్ రన్ చట్టాన్ని ఎత్తివేయాలి

మంచిర్యాల ప్రతినిధి జనవరి 11 (నినాదం న్యూస్): కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన హిట్ అండ్ రన్ చట్టాన్ని వెంటనే ఎత్తివేయాలని బెల్లంపల్లి లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.గురువారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం కన్నాల ఫ్లై ఓవర్ వద్ద లారీలను నిలిపివేసి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు డ్రైవర్ లు వహీద్,షంషుద్దీన్,అజయ్,భద్రు,ముజ్జు లు మాట్లాడుతు హిట్ అండ్ రన్ చట్టం ద్వారా పోరుపాటున జరిగే ప్రమాదంతో 7లక్షలు జరిమానా,10సంవత్సరాల జైలుతో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ భయందోళనలకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు ప్రమాదాలు అనేవి పొరపాటుననే జరుగుతాయని వాటివల్ల తమ బతుకులను చిదిమేస్తే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.నేటి సమాజంలో నిత్యావసర ఖర్చులు ఆకాశాన్ని అంటుకున్నాయని,ఒక పూట పని చేస్తే మరొక పూట పని దొరకని సందర్భంలో కేంద్ర ప్రభుత్వం తమపై ఇలాంటి చట్టాలను అమలోకి తెచ్చి తమకు తీవ్రమైన నష్టాన్ని చేస్తుందన్నారు.డ్రైవర్స్ వాహనాలు నిలిపివేస్తే డ్రైవర్స్ కి ప్రత్యక్షంగా,ప్రభుత్వానికి,ప్రజలకు పరోక్షంగా నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని వెంటనే రద్దుచేసి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో పలువురు బెల్లంపల్లి లారీ డ్రైవర్ లు,ఓనర్ లు పాల్గొన్నారు..

మంచిర్యాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది

-ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు

మంచిర్యాల నినాదం న్యూస్ : రహదారులు,భవనాలు శాఖ అతిథి గృహం స్థలంలో మాతా శిశు ఆసుపత్రి నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు వెల్లడించారు.గురువారం ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతు మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు.ఐబి స్థలంలో అనాలోచితంగా నిర్మాణం జరుపుతున్న మార్కెట్ కాంప్లెక్స్ నిలిపి వేసి అందరికి అందుబాటులో ఉండేవిధంగా ఆసుపత్రిని నిర్మిస్తామని ఆయన తెలిపారు.అదేవిధంగా అదనంగా మరో 300పడకల ఆసుపత్రిని నిర్మిస్తామని ఆయన అన్నారు.మంచిర్యాలలో తిలక్ నగర్,ఎసిసి గోదావరి రోడ్,సాయి కుంటలలో స్మశానవాటికలు నిర్మించాలని సంకల్పించినట్లు ఆయన తెలిపారు.ఎసిసి లో ఆధునాతన సౌకర్యాలతో స్మశానవాటిక నిర్మిస్తున్నామని వివరించారు.గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా రెండవ పైపులైన్ తో సాగునీరు సరఫరా చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.మంచిర్యాలలో డంప్ యార్డు సమస్యను రూపుమాపుతామని భరోసా ఇచ్చారు.సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని మున్సిపాలిటీలలో స్వచ్ఛమైన తాగునీరు రోజు సరఫరా చేసేవిధంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.ఓవర్ బ్రిడ్జిపై15లక్షలతో రోడ్ వేయడంతో పాటు రోడ్ ఇరువైపుల పూల మొక్కలు,టైల్స్ వేస్తున్నట్లు తెలిపారు.ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను దశల వారిగా అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.మంచిర్యాల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు తీసుకురావాలనే కృతనిశ్చయంతో ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.లక్షెటి పేటలో తాను విద్యాబుద్ధులు నేర్చుకున్న ప్రభుత్వ పాఠశాల భవనం మరమ్మతులకు నిధులు మంజూరు చేయించానని తెలిపారు.అదేవిధంగా నస్పూర్ లో ఆక్రమనకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని నిరుపేదలకు పంపిణి చేస్తామని ఆయన తెలిపారు.రేషన్ కార్డుల పంపిణీ,500 రూపాయలకు పంట గ్యాస్ సిలిండర్ పథకం ఖచ్చితంగా అమలు జరుగుతాయని ఆయన తెలిపారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

విజువల్ వండర్‌గా హనుమాన్

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హను'మాన్'. తేజ సజ్జా హీరోగా నటించిన ఈ మాగ్నమ్ ఓపస్ చిత్రం.. టీజర్, పాటలు, ట్రైలర్‌కి వచ్చిన ట్రెమండస్ రెస్పాన్స్‌తో గ్లోబల్ లెవల్‌లో క్రేజ్ సంపాదించుకుంది. హను'మాన్ సంక్రాంతి కానుకగా 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. సినిమా విడుదలకు ఒక రోజు ముందే ప్రీమియర్ షోలు ప్రకటించగా.. టికెట్లు అన్నీ హాట్ కేక్‌లా అమ్ముడైపోయాయి. దీంతో సినిమా కోసం ప్రేక్షకులు ఎంతగా వేచి చూస్తున్నారనేది అర్థమవుతోంది. తాజాగా ఈ సినిమాను

చూసిన బాలీవుడ్ క్రిటిక్ తన రివ్యూని ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. సినిమాలో ఏమేం బాగున్నాయో వివరంగా చెబుతూ.. 'హను'మాన్'కు 3.5 రేటింగ్ కూడా ఇచ్చారు. ప్రశాంత్ వర్మ ఒక సాలిడ్ ఎంటర్‌టైనర్‌ని ప్రేక్షకులకి అందించాడు. హనుమాన్ సినిమా చాలా బాగుంది. ఇందులో డ్రామా, ఎమోషన్స్, విఎఫ్ఎక్స్, పురాణాలకు సంబంధించిన విషయాలతో ప్రశాంత్ వర్మ ఈ సినిమాని మలిచాడు. గూజ్‌బంప్స్ తెప్పించే సీన్లు, అదిరిపోయే క్లైమాక్స్.. ఈ సినిమాకు ప్రధాన బలం. నేను ఈ సినిమాను ప్రేక్షకులకు రికమెండ్ చేస్తున్నాను. ఆర్టిస్ట్‌ల విషయానికి వస్తే.. ఇందులో నటించిన నటీనటులందరూ అసాధారణమైన నటనను కనబరిచారు. తేజ సజ్జా తన పాత్రకు న్యాయం చేశాడు. వరలక్ష్మీ శరత్ కుమార్ తన మార్క్‌ని ప్రదర్శించింది. వినయ్ రాయ్ చాలా భయంకరంగా కనిపించాడు. సముద్రఖని తన సూపర్ ఫామ్‌ని కొనసాగించాడు. వెన్నెల కిశోర్ చాలా బాగా చేశాడు.

అదే నా కోరిక

- దేవయాని

తెలుగు, హిందీ భాషా చిత్రాల్లో నటించిన ఢిల్లీ భామ దేవియాని శర్మ కోలీవుడ్‌లో అడుగుపెట్టేందుకు తహతహలాడుతున్నారు. ముఖ్యంగా కోలీవుడ్ మోస్ట్ బ్యాచిలర్ శింబు సరసన నటించాలని తెగ ఆరాటపడుతున్నారు. తన జీవితాశయం కూడా శింబు సరసన నటించడమేనని అంటున్నారు. 2021లో 'రొమాంటిక్' అనే చిత్రం ద్వారా వెండితెరకు పరిచయమైన దేవియాని శర్మ... పలు రకాల నృత్యాల్లో శిక్షణ పూర్తి చేశారు. తన తమిళ సినీ రంగ ఎంట్రీపై ఆమె స్పందిస్తూ.. 'తెలుగు, హిందీ భాషా చిత్రాల్లో నటించినప్పటికీ.. తమిళంలో నటించాలన్న కోరిక బలంగా ఉంది. ముఖ్యంగా శింబు సరసన నటించాలన్నదే నా జీవితాశయం. కేవలం హీరోయిన్‌గానే కాకుండా, ప్రేక్షకులను మెప్పించే అన్ని రకాల పాత్రలు చేసే నటిగా గుర్తింపు పొందాలి. కీర్తి సురేష్, సాయి పల్లవి నాకు ఎంతో ఇష్టమైన హీరోయిన్లు. వీరే నాకు ఆదర్శం. శింబు సరసన నటించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నా. ఇందుకోసం ముమ్మరంగా నా వంతు కృషి చేస్తున్నా' అని దేవియాని శర్మ పేర్కొన్నారు. దేవియాని శర్మ ఇటీవల నటించిన వెబ్ సిరీస్‌లన్నీ మంచి ఆదరణను పొందిన విషయం తెలిసిందే. ముఖ్యంగా 'సేవ్ ద టైగర్స్', 'సైతాన్' వెబ్ సిరీస్‌లలో దేవియాని శర్మ నటనకు మంచి గుర్తింపు వచ్చింది. బోల్డ్ సీన్స్‌ని కూడా ఆమె ధైర్యంగా చేయడంతో. ప్రస్తుతం ఆమెకు ఆఫర్స్ వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ఆమెకు కోలీవుడ్ నుండి పిలుపు వచ్చినట్లుగా తెలుస్తోంది. త్వరలోనే ఆమె కోలీవుడ్‌లోనూ బిజీ నటిగా మారతాననే ధీమాని వ్యక్తం చేస్తోంది.

షూటింగ్‌లో నితిన్‌కు గాయాలు

టాలీవుడ్ యంగ్ హీరో నితిన్‌కు ప్రమాదం జరిగినట్లు వార్తలు వచ్చాయి. నితిన్ ప్రస్తుతం వేణు శ్రీరామ్ డైరెక్షన్‌లో తమ్ముడు అనే సినిమా చేస్తుండగా.. దిల్ రాజు ఈ మూవీని నిర్మిస్తున్నాడు. ఇటీవలే ఈ మూవీ ప్రారంభంకాగా.. షూటింగ్ కోసం మారేడుమిల్లి అడవులకు వెళ్లారు. షూటింగ్‌లో భాగంగా భారీ యాక్షన్ సన్నివేశాలు జరుగుతున్న సమయంలో నితిన్‌కు గాయాలు అయినట్లు వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఈ వార్తలపై.. నితిన్ టీమ్ తాజాగా స్పందించింది. నితిన్ గాయపడినట్లు వస్తున్న వార్తలు అబద్ధమని వాటిలో నిజం లేదని తెలిపాయి. నితిన్ ప్రస్తుతం భుజం నొప్పితో బాధపడుతున్నాడని ఈ కారణంగానే కొన్ని రోజులు షూటింగ్‌కు బ్రేక్ ఇచ్చాడని తెలిపింది. భుజం నొప్పి కారణంగా ప్రస్తుతం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నాడని వెల్లడిరచింది. తమ్ముడు సినిమాలో నటిస్తున్న నితిన్ ప్రస్తుతం ఒక మంచి కమ్‌బ్యాక్ కోసం ఎదురుచూస్తున్నాడు. ఆయన చివరిగా నటించిన 'ఎక్స్‌ట్రా.. ఆర్డినరీ మ్యాన్', మాచర్ల నియోజక వర్గం సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్‌లు అందుకున్న విషయం తెలసిందే. దీంతో తన ఆశలన్నీ 'తమ్ముడి' పైనే పెట్టుకున్నాడు.

థియేటర్లలో గుంటూరు కారం సందడి



మేకింగ్ వీడియోను వదిలిన చిత్రబృందం

ప్రపంచవ్యాప్తంగా సందడి చేయబోతున్న సూపర్ స్టార్ మహేష్ బాబు 'గుంటూరు కారం' సినిమా నుండి మేకర్స్ మేకింగ్ వీడియోని వదిలారు. శుక్రవారం వదుదల కానున్న చిత్రం కోసం అభిమానులు సందడి చేస్తున్నారు. వీడియో చూస్తుంటే హిట్టు కళ కొట్టిచ్చినట్లు కనబడుతోంది. ఇందులో ఆర్టిస్ట్‌లందరినీ చూపించారు. దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మేకింగ్ స్టైల్‌ని తెలిపేలా ఉన్న ఈ మేకింగ్ వీడియోలో.. సూపర్ స్టార్ మహేష్ బాబు స్వాగ్ చూసి.. సలామ్ చేయాల్సిందే అనేలా ఫ్యాన్స్‌కి ట్రీట్ ఇచ్చారు. ఫైట్స్, కామెడీ సీన్లు.. ఇలా అది, ఇది అని కాకుండా.. అన్నిరకాలుగా ప్రేక్షకులను అలరించే కంటెంట్ ఇందులో ఉన్నట్లుగా ఈ మేకింగ్ వీడియో చూస్తుంటే తెలుస్తోంది.అరుదైన స్టార్లలో సూపర్ స్టార్ మహేష్ బాబు ఒకరు. అలాగే మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ క్లీన్ ఫ్యామిలీ ఎంట్టంల్గనర్లను అందిస్తూ, మాస్ ప్రేక్షకుల నుండి కూడా అదేస్థాయిలో ప్రశంసలు పొంది ఎంతో ఖ్యాతిని సంపాదించారు. వీరిద్దరూ కలిసి ఇప్పటి వరకు చేసిన 'అతడు, ఖలేజా' కల్ట్ క్లాసిక్‌లుగా నిలిచాయి. ఇప్పుడు 14 సంవత్సరాల విరామం తర్వాత మళ్లీ ఈ కాంబినేషన్‌లో సినిమా అనగానే అంచనాలు మామూలుగా లేవు. గుంటూరుకు చెందిన రమణగా మహేష్ బాబు తన కోసం రాసిన మాస్ పాత్రలో తనదైన శైలిలో ఒదిగిపోయారు.

కంగువ షూటింగ్ పూర్తి

సూర్య కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'కంగువ'. శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో దిశాపటానీ కథానాయిక. బాబీడియోల్ విలన్ పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం అప్డేట్‌ను సూర్య అభిమానులతో పంచుకున్నారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయినట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. 'కంగువ'లో నా చివరి షాట్ పూర్తయింది. ఒక ముగింపు, మరెన్నో గొప్ప ప్రారంభాలకు పునాది వేస్తుంది. వెండితెరపై 'కంగువ'ను చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నరు.

ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమాలు

కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 11 (నినాదం న్యూస్):

ఓటరు నమోదు పై అవగాహన కల్పించడంలో భాగంగా ఈ నెల 19 వరకు రోజువారీ స్వీప్ కార్యక్రమాల షెడ్యూల్ ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.(ఈ నెల 11) నుండి జనవరి 19 వరకు జిల్లాలోని పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్, గేటెడ్ కమ్యూనిటీలను ఈ ఆర్వోలు, ఏఈఆర్వోలు ,సి ఎస్ ఆర్ నోడల్ అధికారి, పరిశ్రమలు,కార్మిక శాఖ అధికారులతో కలిసి సందర్శించి, పరిశ్రమలలో పరిశ్రమ ల వర్కర్లతో ఓటర్ అవేర్నెస్ ఫోరమ్స్ ఏర్పాటు చేసి, ఓటర్ నమోదు పై అవగాహన కల్పిస్తారని, అదేవిధంగా ఈ ఆర్ ఓ లు, ఏఈఆర్ ఓ లు, బి ఎల్ వో లు మున్సిపల్ కమిషనర్లు గేటెడ్ కమ్యూనిటీ లు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ల తో సమావేశాలు నిర్వహించి పట్టణ ప్రాంత ఓటర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

జనవరి 12 న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీలలో గ్రామసభలు నిర్వహించి, ఓ ట రు జాబితాను చదివి వినిపించి, జాబితాలో అర్హులు ఎవరైనా లేనట్లయితే ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలో 12న ఉదయం 9 గంటలకు పట్టణంలోని ఐబి నుండి పాత బస్టాండ్ వరకు యువ ఓటర్లు, కళాశాలల విద్యార్థులు, యువత, అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం 4:00 గంటలకు అంబేద్కర్ స్టేడియంలో రంగోలి పోటీలు, కైట్ ఫెస్టివల్ (పతంగుల పండుగను)నిర్వహిస్తారని తెలిపారు. ఈనెల 12 నుండి 17 వరకు నియోజకవర్గ కేంద్రాలలో బైక్, సైకిల్ ర్యాలీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.17న ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లకు ఓటర్ నమోదుపై అవగాహన కల్పిస్తారని, 18 న జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తారని తెలిపారు. ఈనెల 19 వరకు స్వయం సహాయక సంఘాలు, దివ్యాంగులు, వృద్ధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఓటరు నమోదు పై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. తేదీ 1-1-2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా ఈనెల 22 వరకు ఓటరు నమోదు,మార్పులు,చేర్పులకు అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఇట్టి అవకాశాన్ని అర్హులైన వారందరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు.

యూపీలో మరో ఐదు కొత్త విమానాశ్రయాలు

పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సిందియా

న్యూఢిల్లీ,జనవరి11(నినాదం న్యూస్): నెలరోజుల్లో ఉత్తరప్రదేశ్‌లో మరో ఐదు కొత్త విమానాశ్రయాలు అందుబాటు లోకి వస్తాయని, దీంతో ఆ రాష్ట్రంలో మొత్తం విమానాశ్రయాల సంఖ్య 19కి చేరుకుంటుందని కేంద్ర పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సిందియా గురువారం వెల్లడిరచారు. అయోధ్య నుంచి అహ్మదాబాద్‌కు ఇండిగో విమాన సర్వీస్ ప్రారంభం సందర్భంగా వర్చువల్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అజంగఢ్, అలిగఢ్, మొరాదాబాద్, చిత్రకోట్, శ్రావస్తి నగరాల్లో ఈ కొత్త విమానాశ్రయాలు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. అయోధ్య విమానాశ్రయం, రన్‌వే విస్తరించడమౌతుందని, దీనివల్ల పెద్ద విమానాలు, అంతర్జాతీయ విమానాల ఆపరేషన్ సాధ్యమవుతుందని చెప్పారు. అయోధ్య లోని మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని డిసెంబర్ 30న ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. ఆరోజు ఇండిగో, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లు అయోధ్యలో ఆపరేట్ అయ్యాయి. అయోధ్య విమానాశ్రయం రెండోదశ విస్తరణ త్వరలో ప్రారంభమౌతుందని, అనేక విమానసర్వీస్‌లు అయోధ్యకు అనుసంధానం అవుతాయని మంత్రి సిందియా తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ఉల్లంఘనులపై కఠిన చర్యలు: సిపి

హైదరాబాద్ : ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం నాడు తన కార్యాలయంలో సీపీ శ్రీనివాస్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... నగరంలో ట్రాఫిక్ సెక్యురిటీ వీక్‌ని జరుపుకుంటున్నామన్నారు. ఎక్కువగా వాహనాలు సిటీలోకి రావడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. 30 శాతం పోలీసులకు రాయితీ ఇస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్ మూడు కేటాగిరీలు ఉన్నాయన్నారు. నగరంలో పోలీసులు నిరంతరం ట్రాఫిక్‌ని పర్యవేక్షించాలని చెప్పారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్‌పై పూర్తి సమాచారం అధికారులకు ఇస్తున్నామని సీపీ తెలిపారు. స్కూల్స్ వద్ద పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. క్విజ్ ద్వారా పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలకు ట్రాఫిక్ రూల్స్‌ని కూడా తెలియజేయాలని చెప్పారు. కార్ పుల్లింగ్ ద్వారా సమస్యలకు చెక్ పెట్టాలని ఆలోచిస్తున్నట్లు చెప్పారు. నగరంలో 31 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు అయినట్లు తెలిపారు. కొత్త ఆలోచనలతో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కార మార్గాలు తయారు చేసుకోవాలని సీపీ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741